




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 325 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 30 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :325 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 30 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామిగా ఉంటుందన్న మంత్రి టాన్సీ లెంగ్.. ధన్యవాదాలు తెలిపిన సీఎం చంద్రబాబు

- ఏపీ, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామిగా ఉంటుందన్న మంత్రి టాన్సీ లెంగ్
- 2019 తర్వాత ఏపీలో వచ్చిన ప్రభుత్వం నుంచి సహకారం ఆగిపోయిందన్న మంత్రి
- సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన ఫలప్రదం కావాలని ఆకాంక్షించిన టాన్సీ లెంగ్
- ధన్యవాదాలు తెలుపుతూ.. సింగపూర్ భాగస్వామ్యం విలువైందన్న చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్:సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనలో ఉండగానే ఆ దేశ మానవనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటన చేశారు. వివిధ రంగాల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి వివరాలు 2లో..

# త్వరలోనే యాప్... తప్పు చేసిన వారికి సినిమా చూపించడం ఖాయం

పెన్ పవర్ డెస్క్:తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (పీఏసీ) సమావేశంలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ ఆసక్తికర ప్రకటన చేశారు. త్వరలో పార్టీ తరఫున ఒక మొబైల్ యాప్‌ను తీసుకువస్తున్నామని, ప్రభుత్వ వేధింపులు లేదా అన్యాయాలకు గురైన వారు ఈ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని ఆయన వెల్లడించారు.జగన్ మాట్లాడుతూ, "త్వరలోనే పార్టీ తరఫున యాప్ విడుదలచేస్తాం. ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా వెంటనే ఆ యాప్‌లో వివరాలు నమోదు చేయవచ్చు. ఎవరి కారణంగా అయినా అన్యాయంగా ఇబ్బంది పడ్డా, వారిపై ఆ యాప్ లో ఫిర్యాదు చేయొచ్చు... ఆధారాలు కూడా ఆ యాప్‌లో అందించవచ్చు... ఆ ఫిర్యాదు వెంటనే మన డిజిటల్ సర్వర్‌లోకి వచ్చేస్తుంది" అని తెలిపారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు 'రెడ్‌బుక్ రాజ్యాంగం' నడుస్తోందని ఆరోపిస్తున్న నేపథ్యంలో జగన్ ఈ డిజిటల్ ఉద్యమానికి తెర లేపడం గమనార్హం. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేశ్ 'రెడ్‌బుక్' తీసుకొచ్చారని, తప్పుచేసినవారిని వదిలేది లేదని హెచ్చరించారని జగన్ గుర్తుచేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ



ఫిర్యాదులపై కచ్చితంగా పరిశీలన చేస్తామని జగన్ స్పష్టం చేశారు. అన్యాయానికి గురైన వారంతా ఈ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని, ఆధారాలుగా ఉన్న వీడియోలు, పత్రాలను అప్‌లోడ్ చేయవచ్చని సూచించారు. "ఈ ఫిర్యాదులపై పరిశీలన జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయం" అని జగన్ మరోసారి హెచ్చరించారు.

## గతంలో పెట్టుబడుల పేరుతో వైసీపీ నేతలు విదేశాల్లో విహార యాత్రలు చేశారు

- సింగపూర్ లో సీఎం చంద్రబాబు బృందం పర్యటన
- రాష్ట్రం కోసం చంద్రబాబు, లోకేశ్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్న మంత్రి స్వామి
- చంద్రబాబు అపోలో టైర్స్ కంపెనీ తీసుకువచ్చారని వెల్లడి
- జగన్ ఐదేళ్లలో సైకిల్ ట్యూబ్ కంపెనీ కూడా తీసుకురాలేకపోయారని ఎద్దేవా



పెన్ పవర్ డెస్క్:ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాం జనేయ స్వామి ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం సింగపూర్ పర్యటనపై స్పందించారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వ వివరాలు 2లో..

### ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమావేశం..

# డీకే శివకుమార్ దూరం!

- అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ. 50 కోట్ల గ్రాంట్ ఇవ్వనున్నట్లు సీఎం వెల్లడి
- నిధుల కేటాయింపుకు సంబంధించి విధానసౌధలో సమావేశం కానున్న ఎమ్మెల్యేలు
- డీకే శివకుమార్ దూరంగా ఉండటంపై కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆందోళన

పెన్ పవర్ డెస్క్:కర్ణాటకలో 'ముఖ్యమంత్రి మార్పు' అంశం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు. ఈ భేటీకి ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ. 50 కోట్ల గ్రాంట్ ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల ప్రకటించారు. ఆ నిధుల కేటాయింపునకు సంబంధించి సిద్ధరామయ్య విధానసౌధలో సమావేశం కానున్నారు. కీలక సమావేశానికి డీకే శివకుమార్ దూరంగా ఉండటం ఆందోళన కలిగిస్తోందని కొంతమంది కాంగ్రెస్ నాయకులు వివరాలు 2లో..



### నాగార్జున సాగర్ కు భారీగా వరద ప్రవాహం..

# నిండు కుండలా జలాశయం

- శ్రీశైలం నుంచి సాగర్ ప్రాజెక్టుకు 2,01,743 క్యూసెక్కుల వరద నీరు
- ప్రస్తుత సాగర్ కు ఔట్ ఫ్లో 41,882 క్యూసెక్కులు
- ప్రస్తుత సాగర్ నీటి మట్టం 586.60 అడుగులు

పెన్ పవర్ డెస్క్:ఈ ఏడాది కృష్ణానదీ పరివాహక ప్రాంతాలైన మహారాష్ట్ర, కర్ణాటకలలో కురిసిన భారీ వర్షాలకు ముందస్తుగానే జలాశయాలు జలకళను సంతరించుకున్నాయి. ఆల్మట్టి నుంచి శ్రీశైలం వరకు జలాశయాలు గత వారంలోనే గరిష్ఠ స్థాయి మట్టాలకు చేరాయి. దీంతో శ్రీశైలం జలాశయానికి అదనంగా వచ్చే వరదనంతా నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.శ్రీశైలం జలాశయానికి 1,98,920 క్యూసెక్కుల వివరాలు 2లో..



## చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల కలకలంపై పవన్ కల్యాణ్ సమీక్ష



- చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల దాడులు
- ఇటీవలే ఏనుగుల దాడిలో ఓ రైతు మృతి
- తిరుపతి శ్రీవారి మెట్టు మార్గం వద్ద ఏనుగుల సంచారం

పెన్ పవర్ డెస్క్:గత కొన్నేళ్లుగా ఏనుగులు అటవీ ప్రాంతాలను వదిలి జనావాసాల్లోకి ప్రవేశిస్తూ, పొలాల్లో పనిచేసుకుంటున్న వారిపై దాడులు చేసి చంపేస్తుండడం తెలిసిందే. ఏపీలోనూ ఇలాంటి ఘటనలు చాలా జరిగాయి. ఇటీవలే చిత్తూరు జిల్లాలో రామకృష్ణంరాజు అనే రైతు ఏనుగుల దాడిలో బలయ్యాడు. నిన్న సోమవారం కూడా తిరుపతి శ్రీవారి మెట్టు మార్గంలో పంప్ హౌస్ వద్ద వివరాలు 2లో..

### ఉగ్రవాదుల మతం చూసి బాధపడొద్దు..

## అఖిలేశ్ యాదవ్ కు అమిత్ షా కౌంటర్

- ఆపరేషన్ సిందూర్ పై చర్చ సందర్భంగా లోక్ సభలో హెూంమంత్రి ప్రసంగం
- తనకు అడ్డుపడుతున్న ప్రతిపక్ష సభ్యులకు కౌంటర్ ఇచ్చిన షా
- పాకిస్థాన్ తో మీరు చర్చలు జరుపుతారా అంటూ ప్రశ్న
- ఆపరేషన్ మహదేవ్ వివరాలను పార్లమెంట్ లో వెల్లడించిన హెూంమంత్రి



పెన్ పవర్ డెస్క్:జమ్మూకశ్మీర్ లోని పహల్గామ్ లో పర్యాట కులను ఉగ్రవాదులు మతం అడిగి మరీ కాల్చి చంపారని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా లోక్ సభలో వెల్లడించారు. ఇది అత్యంత దారుణమని ఆయన వ్యాఖ్యానించారు. ఉగ్రదా డి జరిగిన వెంటనే భద్రతాబలగాలు అప్రమ త్తమయ్యాయని, ఉగ్రవాదుల కోసం వేట ప్రారంభించడంతో పాటు వారు దేశం దాటకుండా ఎక్కడికక్కడ చర్యలు చేపట్టాయని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పై లోక్ సభలో చేపట్టిన వివరాలు 2లో..

# పిన్నెల్లి ప్రధాన అనుచరుడు తురకా కిశోర్ కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ



- తనపై ఎఫ్ఐఆర్ లు నమోదు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలన్న కిశోర్
- సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు
- పిటిషన్ ను విచారణకు స్వీకరించలేమన్న అత్యున్నత న్యాయస్థానం

పెన్ పవర్ డెస్క్:వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముఖ్య అనుచరుడు తురకా కిశోర్ కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తురకా కిశోర్ దాఖలు చేసిన రిట్ పిటిషన్ ను విచారణకు స్వీకరించేందుకు సుప్రీం ధర్మాసనం వివరాలు 2లో..

# మోదీ సర్కార్ భద్రతా వైఫల్యమే పహల్గాం ఉగ్రదాడి

పెన్ పవర్ డెస్క్:పహల్గాం ఉగ్రదాడి పూర్తి మోదీ సర్కార్ భద్రతా వైఫల్యమే అన్నారు కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ. పహల్గాం దాడికి బాధ్యత వహించకుండా.. ఆపరేషన్ సింధూర్ క్రెడిట్ తీసుకుంటోందని విమర్శించారు. పాకిస్తాన్ లో కూర్చొని మనదేశంపై దాడి చేస్తే ఐబీ ఏం చేస్తోందని ప్రియాంకగాంధీ ప్రశ్నించారు. ఇంటెలిజెన్స్ వైఫల్యానికి IB చీఫ్ రాజీనామా చేశాడా?..కేంద్ర హెూంమంత్రి రిజైన్ చేశాడా?..ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి కాదా? కనీస బాధ్యత కూడా హెూంమంత్రి తీసుకోలేకపోయాడు అని విమర్శించారు ప్రియాంకగాంధీ. పహల్గాం దాడికి ఎవరూ బాధ్యత వహిస్తారో చెప్పాలని



కేంద్రాన్ని నిలదీశారు ప్రియాంక గాంధీ. కాశ్మీర్ లో పరిస్థితులు మారిపోయాయని కేంద్ర గొప్పలు చెప్పుకుంటోంది.. నిజంగా మారిపోతే పహల్గాంలో వివరాలు 2లో..

## పాడి కౌశిక్ రెడ్డికి 14 మంది ప్రైవేటు గన్‌మన్‌లతో భద్రత పెంపు!

- ప్రభుత్వం తరఫున ఇప్పటికే నలుగురు గన్‌మన్‌లు
- తాజాగా 14 మంది ప్రైవేటు గన్‌మన్‌లతో మరింత భద్రత
- ఇటీవల ముఖ్యమంత్రిపై విమర్శల నేపథ్యంలో పార్టీ తరఫున భద్రత పెంచిన బీఆర్ఎస్



పెన్ పవర్ డెస్క్:బీఆర్ఎస్ నాయకుడు, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ ప్రైవేటు సెక్యూరిటీని ఏర్పాటు చేసింది. ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికైనందున ప్రభుత్వం పరంగా ఆయనకు నలుగురు గన్‌మన్‌లు ఉన్నారు. తాజాగా బీఆర్ఎస్ ఆయనకు అదనంగా మరో 14 మంది ప్రైవేటు గన్‌మన్‌లను నియమించింది.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ఆయన విమర్శలకు కాంగ్రెస్ నాయకులు సైతం ప్రతి విమర్శలు చేశారు. ముఖ్యమంత్రిపై ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు, ప్రజలు ఉరికించి కొడతారని కూడా కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో పాడి కౌశిక్ రెడ్డి పార్టీ తరఫున పెద్ద ఎత్తున సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

### మూసీ నది ఆక్రమించి పార్కింగ్ షెడ్లు ...

## తొలగించిన హైడ్రా



పెన్ పవర్ డెస్క్:మూసీ నది ఆక్రమించి నిర్మించిన పార్కింగ్ షెడ్లను తొలగించింది హైడ్రా. మంగళవారం ( జులై 29 ) చాదర్ ఘాట్ బ్రిడ్జి ప్రాంతంలో కూల్చివేతలు చేపట్టారు హైడ్రా అధికారులు. చాదర్ ఘాట్ బ్రిడ్జి నుంచి ఉస్మానియా మార్చురీ వరకు ఉన్న ఆక్రమణలపై స్థానికులు ఫిర్యాదు చేయడంతో కూల్చివేతలు చేపట్టారు హైడ్రా అధికారులు. మూసి నదిని ఆక్రమించి వాహనాల పార్కింగ్ కోసం వినియోగిస్తున్నారు ఆక్రమణదా రులు.మూసీ నదిలో మట్టి పోసి మరీ షెడ్డులు నిర్మనించి కిరాయికి ఇస్తున్నారు ఆక్రమ ణదా రులు. దీంతో హైడ్రాను ఆశ్రయించి ఫిర్యాదు వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# నల్లారిలో నిరాశ.. ఇక ఇన్నింగ్స్ ముగిసినట్లేనా?

మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ఎలాంటి పదవులు లేకుండా సాగిపోతున్నారు. ఆయన బీజేపీలో చేరి తన అదృష్టాన్ని పరీక్షించుకున్నప్పటికీ దాదాపు పదేళ్ల నుంచి పదవులకు దూరంగా ఉంటున్నారు. చిన్న వయసులోనే రాజకీయాల్లో పదవులకు దూరంగా ఉండటం కష్టమే. రాష్ట్ర విభజనతో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి రాజకీయాలు గ్యాప్ ఇచ్చిగ్యాప్ ఇచ్చి మరీ పార్టీలు మారినా ఫలితం లేకుండా పోతుంది. దీంతో నల్లారి అనుచరులు ఆందోళన చెందుతున్నారు. సొంతపార్టీ పెట్టుకున్నప్పటికీ ప్రజలు ఆదరించలేదు. కాంగ్రెస్ లోకి వెళ్లినా అక్కడా ఎలాంటి పదవులు దక్కలేదు. చివరకు బీజేపీలో చేరి ఎంపీ అవ్వాలన్న కల కూడా నెరవేరలేదు.

**పదేళ్ల నుంచి పదవి లేకుండా...**

2014 నుంచి ఐదేళ్ల పాటు విరామం తీసుకున్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ కాంగ్రెస్ కు ఏపీలోనూ, దేశంలోనూ బలోపేతం కాదని భావించిన నల్లారి వెనువెంటనే తన డెసిషన్ ను మార్చుకున్నారు. ఇక తర్వాత బీజేపీలో చేరారు. బీజేపీలో చేరడంతో మాజీ ముఖ్యమంత్రిగా గౌరవించిఆయన కోరుకున్న రాజంపేట లోక్ సభ నియోజకవర్గం సీటు ఇచ్చింది. కానీ కూటమి పార్టీలకు అన్ని చోట్ల విజయం దక్కినా, రాజంపేటలో మాత్రం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఓటమి పాలయ్యారు. రాజంపేటలో ఓటమిని నల్లారి తట్టుకోలేకపోయారు. దీంతో ఆ నియోజకవర్గానికి కూడా దూరంగా ఉంటూ వస్తున్నారు. ఇక ఇదే సమయంలో రాజ్యసభ పదవి అయినా దక్కుతుందని నల్లారి భావించారు.

**బీజేపీలో కనుచూపు మేరలో...**

కానీ బీజేపీ కేంద్ర నాయకత్వం మాత్రం కొత్తగా చేరిన వారికి పదవులు ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. అందులోనూ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి గత ఎన్నికల్లో టిక్కెట్ ఇచ్చినందున ఇక మరో పదవికి ఆయన పేరును పరిశీలనలోకి తీసుకునే ఛాన్స్ కూడా లేదని తెలిసింది. దీంతో ఆయన బీజేపీలో ఉన్నప్పటికీ సైలెంట్ గానే ఉన్నారు. ఎలాంటి పదవి లేకపోవడంతో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఎప్పటిలాగానే హైదరాబాద్ కే పరిమితమయ్యారు. అప్పుడప్పుడు బీజేపీ కార్యక్రమాలకు వస్తున్నప్పటికీ పూర్తి స్థాయిలో రాజకీయాలకు ఆయన సిద్ధంగా లేరని తెలుస్తోంది. దీంతో నల్లారిలో నిరాశ ఆవరించింది. వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియవు. దీంతో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఇక రాజకీయాలకు దూరంగా ఉంటే మేలన్న సూచనలు సన్నిహితుల నుంచి వినిపిస్తున్నాయి. అందుకే ఆయన ఏపీ రాజకీయాల గురించి కూడా మాట్లాడకుండా మౌనంగా ఉంటున్నారట. ఎదురు చూపులు చూడటం తప్ప ఆయన చేయగలిగిందేమీ లేదు.

# గతంలో పెట్టుబడుల పేరుతో వైసీపీ నేతలు విదేశాల్లో విహార యాత్రలు చేశారు

- మొదటి పేజీ తరువాయి

హయాంలో పెట్టుబడుల పేరుతో వైసీపీ నేతలు విదేశాల్లో విహార యాత్రలు చేశారని స్వామి విమర్శించారు. ఫారెన్ ట్రిప్పుల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేశారని అన్నారు. రాష్ట్రంలో విధ్వంస పాలన చేసి, సింగపూర్ తో ఏపీకి ఉన్న సత్సంబంధాలను దెబ్బతీశారని మండిపడ్డారు. ఇవాళ చంద్రబాబుపై ఉన్న నమ్మకంతో ఏపీకి పరిశ్రమలు క్యూ కడుతున్నాయని తెలిపారు. చంద్రబాబు రాష్ట్రానికి అపోలో టైర్స్ కంపెనీ తీసుకువచ్చారు... జగన్ తన ఐదేళ్లలో కనీసం సైకిల్ ట్యూబ్ కంపెనీ అయినా తెచ్చారా? అంటూ మంత్రి స్వామి దెప్పిపొడిచారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం... పరిశ్రమలు, పెట్టుబడులతో రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు.

# చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల కలకలంపై పవన్ కల్యాణ్ సమీక్ష

- మొదటి పేజీ తరువాయి

ఏనుగులు కనిపించాయి. సమీపంలోని పొలాలను ధ్వంసం చేశాయి.

ఈ నేపథ్యంలో, ఏపీ డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. తన శాఖ అధికారులు ఆయన ఇవాళ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏనుగుల గుంపులు పొలాలపైకి రాకుండా, వాటిని అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు. ఏనుగుల సంచారం ఉండే ప్రాంతాల్లో ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తుండాలని, గ్రామస్తులతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ఏనుగుల తాకిడిపై వారికి ముందుగా సమాచారం అందిస్తుండాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఏనుగుల ప్రభావిత గ్రామాల్లో అటవీశాఖ సిబ్బంది పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

### నాగార్జున సాగర్ కు భారీగా వరద ప్రవాహం..

# నిండు కుండలా జలాశయం

- మొదటి పేజీ తరువాయి

మేర వరద పెరగడంతో నిన్న నాలుగు గేట్లు పది అడుగుల మేర ఎత్తి 1,08,260 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు వదులుతున్నారు. కుడి, ఎడమల విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 66,896 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

నాగార్జునసాగర్‌కు 2,01,743 క్యూసెక్కుల వరద వస్తోంది. ప్రస్తుతం సాగర్ ఔట్ ఫ్లో 41,882 క్యూసెక్కులుగా నమోదైంది. ఈరోజు ఉదయం గేట్లు ఎత్తి నీరు విడుదల చేస్తుండటంతో ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రకటన విడుదల చేశారు. ప్రజలు నదిలోకి వెళ్లవద్దని సూచించారు.సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 586.60 అడుగుల నీటి మట్టం ఉంది. సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.4 టీఎంసీలకు చేరుకోవడంతో ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నుంచి సాగర్‌కు భారీ వరద కొనసాగుతోంది.

### మూసీ నది ఆక్రమించి పార్కింగ్ షెడ్లు ...

# తొలగించిన హైడ్రా

- మొదటి పేజీ తరువాయి

చేశారు స్థానికులు. స్థానికుల ఫిర్యాదుతో రంగం లోకి దిగిన హైడ్రా సుమారు పది ఎకరాల స్థలంలో ఆక్రమణలు తొలగించింది. కబ్జా చేసినవారంతా అక్కడ షెడ్లు వేసి, వాటికని బస్సులు, లారీల పార్కింగ్ కోసం అద్దెకు ఇచ్చి వ్యాపారం చేస్తున్నట్లు గుర్తించారు అధికారులు.కమిషనర్ రంగనాథ్ ఆదేశాలతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు భారీ పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు. తికారం అనే వ్యక్తి మూడు ఎకరాలు, పూనమ్ చాంద్ యాదవ్ అనే వ్యక్తి ఎకరం 30 గుంటలు, జయకృష్ణ అనే వ్యక్తి 5 ఎకరాల 22 గుంటలు కబ్జా చేసినట్లు తెలిపారు హైడ్రా అధికారులు. ఆక్రమణలు తొలగించిన అధికారులు మళ్ళీ కబ్జాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమావేశం.. డీకే శివకుమార్ దూరం!

- మొదటి పేజీ తరువాయి

చెబుతుండగా, ఇదేం కొత్త కాదని అధికార వర్గాలు తెలిపాయి. గతంలోను తన పదవీ కాలంలో పలు సమావేశాలకు ఆయన దూరంగా ఉన్నారని చెబుతున్నారు. డీకే శివకుమార్ ప్రస్తుతం అనారోగ్యంతో ఉన్నారని, అందుకే ఆయన సమావేశానికి హాజరుకాలేకపోతున్నారని మరికొందరు అంటున్నారు.

సాధారణంగా ఇలాంటి సమావేశాలు కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయాల్లో జరుగుతాయి. ఈసారి విధానసౌధలో ముఖ్యమంత్రి ఛాంబర్‌లో నిర్వహిస్తున్నారు. డీకే శివకుమార్‌ను దూరం పెట్టడానికే విధానసౌధలో ఈ సమావేశం జరుగుతోందనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి.

# మోదీ సర్కార్ భద్రతా వైఫల్యమే పహల్గాం ఉగ్రదాడి

- మొదటి పేజీ తరువాయి

ఉగ్రదాడి ఎందుకు జరిగిందని ప్రశ్నించారు. భార్య చూస్తుండగానే భర్తను దారుణంగా చంపేశారు. ఉగ్రదాడిని ముందే గుర్తించేంత ఇంటెలిజెన్స్ వ్యవస్థ లేదా?..పహల్గాం ఉగ్రదాడి ఇంటెలిజెన్స్ వైఫల్యం అవునా కాదా? అని మోదీ సర్కార్ ను నిలదీశారు. గెలుపైనా ఓటమైనా బాధ్యత తీసుకోవడం గొప్పతనం.. కేంద్రం బాధ్యతతీసుకోకుండా TRF పై తోసేసిందన్నారు ప్రియాంకగాంధీ.

అధికార పార్టీకి జనంపై ధ్యాస లేదు. అన్ని రాజకీయాలే చేస్తోందన్నారు ప్రియాంకగాంధీ. దేశంలో చెలరేగిన హింసాకాండను,అల్లర్లను కట్టడి చేయడంతో హోంమంత్రి అమిత్ షా పూర్తిగా విఫలమయ్యారన్నారు.మణిపూర్, ఢిల్లీతో సహా దేశంలో అల్లర్లను కట్టడి చేయడంతో హోంమంత్రి విఫలమయ్యారని విమర్శించారు. యుద్ధాన్ని ఆపాలని అమెరికా అధ్యక్షుడు ఎలా చెప్తారు..పాక్ ఆర్మీ జనరల్ వైట్ హౌస్ లో ట్రంప్ తో లంచ్ మర్మమేంటనని కేంద్రాన్ని నిలదీశారు ప్రియాంకగాంధీ. పహల్గాం ఉగ్రదాడి బాధితుల తరపున నేను మాట్లాడుతున్నా..అధికార పార్టీకి ప్రజలపై ధ్యాస లేదు..అన్ని రాజకీయాలే చేస్తోంది. ఎన్డీయే పాలనలో పబ్లిసిటీ తప్పా .. పాలన లేదని.. మోదీ సర్కార్ ఎన్ని ఆపరేషన్లు చేసినా.. నిజాన్ని దాచలేదని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ తీవ్రంగా విమర్శించారు.

### ఉగ్రవాదుల మతం చూసి బాధపడొద్దు..

# అఖిలేశ్ యాదవ్ కు అమిత్ షా కౌంటర్

- మొదటి పేజీ తరువాయి

చర్చలో హోంమంత్రి అమిత్ షా ఈ రోజు మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రవాదులను తుదముట్టించేందుకు 'ఆపరేషన్ మహదేవ్' చేపట్టినట్లు వివరించారు.

ఈ నెల 22న ఉగ్రవాదుల ఆచూకీ తెలిసిందని, దాచిగామ్ సమీపంలోని మహదేవ్ కొండల్లో ఉగ్రవాదులు దాక్కున్నట్లు గుర్తించామని చెప్పారు. దీంతో మహదేవ్ కొండల్లో గాలింపు చర్యలు చేపట్టి పహల్గామ్ ఉగ్రదాడి సూత్రధారి సులేమాన్ షా తో పాటు ముగ్గురు ఉగ్రవాదులను మన బలగాలు హతమార్చాయని వివరించారు. ఈ క్రమంలోనే తన ప్రసంగానికి పదే పదే అడ్డువస్తున్న ప్రతిపక్ష ఎంపీలకు అమిత్ షా చురకలంటించారు. సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ను ఉద్దేశించి.. 'ఉగ్రవాదుల మతం చూసి బాధపడొద్దు' అంటూ కౌంటర్ ఇచ్చారు. పాకిస్థాన్ ను వెనకేసుకు వస్తే మీకు ఏమొస్తుందంటూ ప్రతిపక్ష ఎంపీలను నిలదీశారు. పాకిస్థాన్ తో మీరు చర్చలు జరుపుతారా అని నిలదీశారు. కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం ఇటీవలి వ్యాఖ్యలను గుర్తుచేస్తూ.. పాక్ ను రక్షిస్తే మీకు ఏమొస్తుందని ప్రశ్నించారు. ఉగ్రవాదులు పాకిస్థాన్ కు చెందిన వారేనని తాము వెల్లడిస్తే ఆధారమేంటని చిదంబరం ప్రశ్నిస్తున్నారని షా గుర్తుచేశారు. ఉగ్రవాదుల దగ్గర పాకిస్థాన్ లో తయారైన చాక్లెట్లు దొరికాయని షా తెలిపారు. ప్రతిపక్ష ఎంపీలు పాకిస్థాన్ ను ఎందుకు వెనకేసుకు వస్తున్నారని హోంమంత్రి నిలదీశారు.

పహల్గామ్ ఉగ్రవాదులను మట్టుబెడితే దేశ ప్రజలతో పాటు ప్రతిపక్ష నేతలూ హర్షం వ్యక్తం చేస్తారని తాము భావించినట్లు అమిత్ షా పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం ప్రతిపక్ష ఎంపీల ప్రశ్నలు, చర్చలో వారి ప్రవర్తన చూస్తుంటే ఉగ్రవాదులను తుదముట్టించడం వారికి ఎలాంటి సంతోషాన్ని కలిగించలేకపోయినట్లు తెలుస్తోందని అమిత్ షా ఆరోపించారు.

# ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామిగా ఉంటుందన్న మంత్రి టాన్సీ లెంగ్.. ధన్యవాదాలు తెలిపిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

సంసిద్ధతను వ్యక్తం చేయడమే కాకుండా.. గత ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ ఎక్స్ వేదికగా సింగపూర్ మంత్రి చేసిన ప్రకటన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఏపీ, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యంగా ఉండేందుకు సిద్ధంగా ఉందని ఆ దేశ ట్రేడ్ ఇండస్ట్రీ శాఖలోని మానవ వనరులు, శాస్త్రసాంకేతిక మంత్రి టాన్సీ లెంగ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబుతో జరిగిన సమావేశంపై 'ఎక్స్' (ట్విట్టర్) హ్యాండిల్ లో పోస్టు చేసిన ఆయన ఏపీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనం లాంటి రంగాలు పెట్టుబడులకు అనుకూలమని టాన్సీ లెంగ్ పేర్కొన్నారు. భారత్ లో అత్యంత వేగంగా ఎదుగుతున్న రాష్ట్రాల్లో ఒకటైన ఏపీలో ఫుడ్ ఎంపైర్, ఎవర్ వోల్ట్ లాంటి సింగపూర్ కంపెనీలు ఇప్పటికే పెట్టుబడులు, కార్యకలాపాల విస్తరణకు ఎదురుచూస్తున్నాయని తెలిపారు. అలాగే పోర్టులు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పెట్టుబడులతో పాటు భాగస్వామ్యాలకు ఉన్న అవకాశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించినట్టు మంత్రి టాన్సీ లెంగ్ స్పష్టం చేశారు. మరోవైపు 2014-2019లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి నాటి ప్రభుత్వంతో కలిసి పనిచేశామని గుర్తు చేశారు. మాస్టర్ ప్లాన్ రూపకల్పన, నిర్మాణ సహకారాన్ని అందించినట్టు తన ట్వీట్ లో పేర్కొన్నారు. అమరావతిలో స్టార్టప్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సింగపూర్ కంపెనీలు స్విస్ ఛాలెంజ్ విధానంలో టెండర్ కూడా దక్కించుకున్నాయని గుర్తు చేశారు.

అయితే, 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ సహకారం ఆగిపోయిందని అన్నారు. సింగపూర్ కన్సార్టియం కూడా అమరావతి ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చేసిందని టాన్సీ లెంగ్ తన పోస్టులో పేర్కొన్నారు. మళ్లీ ఇప్పుడు చంద్రబాబుతో సమావేశమై ఏపీ అభివృద్ధిపై చర్చించినట్టు ఆయన వెల్లడించారు. సీడ్ క్యాపిటల్ విషయంలో సింగపూర్ కన్సార్టియం పనిచేయకున్నా.. ఏపీలో పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో సాంకేతిక సహకారం అందించటంతో పాటు ప్రపంచబ్యాంకు లాంటి భాగస్వాములతో కలిసి ఏపీ అభివృద్ధి ప్రణాళికల్లో కలిసి పనిచేస్తామని టాన్సీ లెంగ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం సింగపూర్ పర్యటన ఫలప్రదం కావాలని కోరుకుంటున్నట్టు సింగపూర్ మంత్రి తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం విలువైంది: సీఎం చంద్రబాబువివిధ అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధమన్న సింగపూర్ మంత్రి టాన్సీ లెంగ్ ప్రకటనకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలియచేశారు. ఏపీ ప్రజల తరపున సింగపూర్ ప్రభుత్వానికి, ఆ దేశ మంత్రి టాన్సీ లెంగ్ కు 'ఎక్స్' వేదికగా సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ సుస్థిరాభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వంతో భాగస్వామిగా ఉండడానికి సింగపూర్ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషదాయకమన్నారు. వివిధ రంగాల్లో ఏపీ-సింగపూర్ కలిసి పనిచేయడానికి టాన్సీ లెంగ్ తో జరిపిన చర్చలు బాటలు వేశాయని సీఎం పేర్కొన్నారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పాదక రంగం, రెన్యూవబుల్ ఎనర్జీ, పోర్టులు, డిజిటల్, ఇన్నోవేషన్, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కలిసి పనిచేసేందుకు ఈ చర్చలు దోహద పడతాయన్నారు. 90వ దశకం నుంచి సింగపూర్ ప్రభుత్వంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం చాలా విలువైందని సీఎం చంద్రబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు.

ఏపీ అభివృద్ధి ప్రయాణంలో.. ఆధునిక మౌలిక వసతుల కల్పనలో సింగపూర్ ప్రభుత్వం నుంచి సహకారం ఆశిస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీలో అద్భుతమైన ప్రజా తీర్పుతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సంకల్పం తీసుకున్నామన్నారు. స్వర్ణాంధ్ర-2047 సాధన దిశగా అడుగులు వేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో సింగపూర్ దేశ విధానాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని అన్నారు. పట్టణ, గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వేసుకున్న ప్రణాళికలకు సింగపూర్ తోడైతే ప్రజల ఆశలను నెరవేర్చగలమని సీఎం చంద్రబాబు తన ట్వీట్ లో ఆకాంక్షించారు.

# పిన్నెల్లి ప్రధాన అనుచరుడు తురకా కిశోర్ కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

- మొదటి పేజీ తరువాయి

నిరాకరించింది. తనపై ఇక మీదట ఎలాంటి ఎఫ్ఐఆర్ లు నమోదు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని కిశోర్ రిట్ పిటిషన్ దాఖలు చేశాడు. ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చాక తనపై 9 కేసులు నమోదు చేశారని, ఇంకా మరికొన్ని ఎఫ్ఐఆర్ లు నమోదు చేయనున్నారని కిశోర్ తన పిటిషన్ లో పేర్కొన్నాడు. అయితే, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం అతడి పిటిషన్ ను డిస్మిస్ చేసింది. మాచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిశోర్ గత ప్రభుత్వ హయాంలో టీడీపీ నేతలపై దాడికి పాల్పడిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో కనిపించాయి. అతడిపై అనేక ఆరోపణలతో కేసులు నమోదయ్యాయి. వాటిలో మూడు హత్యాయత్నం కేసులు కూడా ఉన్నాయి. ఎన్నికల ఘటనల నేపథ్యంలో, పిన్నెల్లి బ్రదర్స్ అజ్ఞాతంలోకి వెళ్లగా, వారి అనుచరులు కూడా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఈ క్రమంలో, మల్కాజిగిరి జైపురి కాలనీలో తురకా కిశోర్ ను పోలీసులు ఈ ఏడాది జనవరిలో అరెస్ట్ చేశారు.

# శ్రీ స్వామివారి చందం సమర్పణకు లక్ష రూపాయలు విరాళం



**సింహాచలం, పెన్ పవర్, జూలై :** ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల ఆరాధ్య దైవం, భక్త కోటి ఇలవేల్పు అయిన శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామివారికి అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని చందన సమర్పణ చేస్తారు ఇందుకుగాను విశాఖపట్నం, ఎండాడకు చెందిన ఆళ్ల వెంకటరామకృష్ణ, రంగమణి దంపతులు చందం సమర్పణకు ఆలయ సహాయక కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావుకు లక్ష రూపాయలు నగదు రూపంలో విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారులు భక్తుడికి ధన్యవాదాలు తెలియజేస్తూ రసీదు అందజేశారు. అనంతరం ఆలయ మర్యాదల ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి, శేష వస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# దంచి కొడుతున్న వర్షాలు - నిండుకుండలా జలాశయాలు



**నిండుకుండలా జోలపుట్టు జలాశయం.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 29.** ఏజెన్సీలో దంచి కొడుతున్న భారీ వర్షాలకు ఆంధ్ర ఒడిస్సా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మచ్ ఖండ్ జల విద్యుత్ కేంద్రానికి నీరు అందించే జోలపుట్టు ప్రధాన రిజర్వాయర్ నిండుకుండలా మారాయి. గత రెండు వారాలుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు అధికంగా వచ్చి చేరుతుండడంతో ప్రధాన రిజర్వాయర్ జలకళలాడుతుంది. జోలాపుట్టు ప్రధాన రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 2750 అడుగులు కాగా మంగళవారం నాటికి 2739 అడుగుల నీటి సామర్థ్యం పెరిగిందని ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు. గత ఏడాది జూలైలో 2733.45 అడుగుల నీటి నిల్వ ఉండేదని, గత ఏడది కన్న ఈ ఏడాది 5.55 అడుగులు నీటి నిలువ అధికంగా ఉందన్నారు. దీంతో పిల్వే డ్యాం నుండి దిగువ నున్న డుడుమ జలాశయానికి కొంత మేర నీటిని విడుదల చేస్తున్నట్లు ఉద్యోగులు పేర్కొన్నారు. దిగువన నున్న డుడుమ జలాశయానికి సైతం ఆంధ్ర ఒడిస్సా ప్రాంతాల నుండి వరద నీరు వచ్చి చేరుతుంది. డుడుమ జలాశయం నీటి సామర్థ్యం 2590 అడుగుల గాను ప్రస్తుతం 2586 అడుగుల నీటి నిల్వ ఉన్నాయి. ఏదేమైనప్పటికి కురుస్తున్న భారీ వర్షాలకు జలాశయాలలో వరద నీటితో కళలాడుతున్నాయి.



# పరిశ్రమల స్థాపనకు అవసరమైన చర్యలు సత్వరమే తీసుకోవాలని

# జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయుటకు చర్యలు





- పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు పాటించాలి
- జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ అనకాపల్లి, జులై 29 :** జిల్లా ను పారిశ్రామికంగా అభివృద్ధి చేయుటకు, పరిశ్రమల స్థాపనకు అవసరమైన చర్యలు సత్వరమే తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులకు ఆదేశించారు. మంగళవా రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) 15 వ జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భం గా గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పి కె పి ప్రసాద్ కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏక గవాక్ష విధానం క్రింద గత మే 26 న జరిగిన సమావేశం నుండి ఇప్పటివరకు 685 దరఖాస్తులు వివిధ శాఖల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోగ వాటిలో 615 ధరఖాస్తులను అమోదించడం జరిగిందని తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల అనుమతులు యొక్క వివరాలను వివిధ శాఖల అధికారుల తో మాట్లాడి నిర్ణిత సమయంలో అమోదించా లని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ద్వారా జిల్లా లో 14 పరిశ్రమలకు సంబందించిన వివిధ రాయతీల కొరకు 37 దరఖాస్తులకు గాను 5.92 కోట్ల రూపాయలకు కమిటీ లో ఆమోదం తెలిపామ న్నారు. జిల్లాలో 43 భారీ పరిశ్రమలు స్థాపనకై ప్రతిపదనలు వివిధ దశాలలో ఉన్నవి, వీటి ద్వారా 2,81,760 కోట్ల పెట్టుబడి మరియు 1,46,673 మందికి ఉపాధి కల్పించుటకు అవకాశలు ఉన్నాయన్నారు సురక్షిత తనిఖీ -ప్రమాదకర, హానికర పరిశ్రమల తనిఖీల పై సమీక్షా నిర్వహించారు 2024 అక్టోబర్ 1 నుండి ఇప్పటి వరకు మొత్తం 196 పరిశ్రమలకు గాను 176 పరిశ్రమలకు తనిఖీలు చేయడం జరిగింద ని, తనిఖీలలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు ఆ పరిశ్రమలకు 485 పనితీరు మెరుగుదల సూచనలను ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పనా సంస్థ (ఎ పి ఐ ఐ సి ) వారు నూతనంగా మంజూరు చేయుబోవు స్థలాల పై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి నెల జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతు ల ప్రోత్సాహక కమిటీ (డీ.ఐ.ఈ.పీ.సీ ) జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పి కె పి ప్రసాద్, ఎ.పి.ఐ.ఐ.సి. జెడ్.ఎమ్. నరసింహా రావు , పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇ.ఇ. ముకుందా రావు, జిల్లా రిజిస్ట్రార్ మన్మధరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఆర్.వెంకటరమణ, ఇతర కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలకు లోబడి స్టాక్ నిల్వలను ఉంచాలని

# నిత్యవసర వస్తు విక్రయ ధరలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి




- గ్యాస్ డెలివరీ ఛార్జెస్ వసూలు చేయడానికి వీల్లేదు.అలా చేస్తే డీలర్ పై చర్యలు తప్పవు
- ధరల నియంత్రణ కమిటీ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జులై 29. :** నిత్యవసర సరకుల విక్రయ ధరలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, వినియోగదారులకు పంచదార, బియ్యం, పప్పుదినుసులను సరసమైన ధరలకే విక్రయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలకు లోబడి స్టాక్ నిల్వలను ఉంచాలని, పరిమితికి మించి నిల్వలు ఉంచరాదని చెప్పారు. బియ్యం, పంచదార, పప్పుదినుసుల కాయగూరల ధరల నియంత్రణ, అదుపుపై సమీక్షించి మార్గదర్శ కాలు జారీ చేసే నిమిత్తం సివిల్ సప్లై, మార్కె టింగ్, వర్తకులతో మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఆయన సమావేశం నిర్వహించారు. ఇటీవల కాలంలో బియ్యం, పంచదార, పప్పుదినుసల ధరలు క్రమంగా పెరుగుతున్నాయని, ఈ పరిణామంతో ప్రజలపై ఆర్థికంగా భారం పడుతోందని పేర్కొన్నారు. కావున లాభ - నష్టం లేకుండా సరసమైన ధరలకు సరకులను విక్రయించాలని చెప్పారు. పరిమితికి మించి నిల్వలు ఉంచరాదని, వీటిని పరిశీలించేందుకు జిల్లాలో ప్రత్యేకంగా కమిటీని నియమించామని గుర్తు చేశారు. ప్రజల సౌకర్యార్థం నగర పరిధిలోని 13 రైతు బజార్లలో బియ్యం, పంచదార, పప్పుదినుసులతో కూడిన ప్రత్యేక కౌంటర్లు కొనసాగించాలని డీఎస్వో, మార్కెటింగ్ శాఖ డిడిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటు అధికారులు, అటు వర్తకులు వ్యవహరించాలని, ప్రజలకు సహకరించాలని హితవు పలికారు. ఈ క్రమంలో వర్తకులు వారి సమస్యలను జేసీ దృష్టిలో పెట్టారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకుంటామని, లాభాపేక్ష లేకుండా విక్రయాలు జరుపుతామని ఈ సందర్భంగా వర్తకులు పేర్కొన్నారు.డెలివరీ బాయ్స్ ఛార్జీలు వసూలు చేయడానికి వీల్లేదు,

దీపం పథకం అర్హతలపై, నిధుక జమపై ప్రజలకు సవివరంగా చెప్పాలని జేసీ సూచించారు. గ్యాస్ డెలివరీ సమయంలో బాయ్స్ ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, అలా చేయడానికి వీల్లేదని హెచ్చరించారు. చెకింగ్ ఇన్స్పెక్టర్లు ఈ అంశంపై ప్రత్యేక నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే గ్యాస్ ఏజెన్సీలకు నోటీసులు ఇవ్వాలని చెప్పారు.

ఈ సమావేశంలో డీఎస్వో వి. భాస్కర్ రావు, మార్కెటింగ్ శాఖ డిడి శ్రీనివాస్ కిరణ్, డిఎం సివిల్ సప్లైస్ ఎం. శ్రీలత, ఇతర అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, వర్తకుల సంఘం ప్రతినిధులు, ట్రేడర్లు, హెూల్ సేలర్స్, రిటైలర్స్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయంలో మంగళగౌరీ వ్రతాలు





**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 29 :** శ్రావణమాసం పురస్కరించుకుని 92వ వార్డ్, గోపాలపట్నం, ప్రశాంత్ నగర్లో కొలువై ఉన్న శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయంలో ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు కుటుంబసభ్యులు ఆధ్వర్యంలో మంగళగౌరీ వ్రతాలు, పూజలు కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, పూజలు చేశారు. తదనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# అర్హులైన రైతులకు అన్నదాత సుఖీభవ అందించాలి





- రెవెన్యూ సమస్యలుపై అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు
- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 29:** రెవెన్యూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉంటే కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ హెచ్చరించారు.ఆధార్ సంఖ్యను బ్యాంకు ఖాతాలతో సక్రమంగా అనుసంధానం చేసి అర్హులైన రైతులకు అన్నదాత సుఖీభవ అందించాలని సూచించారు.మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి 22 మండలాల తాహాశీల్దారులతో సర్వేయర్లు, డిప్యూటీ తాహాశీల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి అర్జీదారులను కార్యాలయాలకు తిప్పకూడదన్నారు.కలెక్టర్ సంతకం కావాలని పంపిస్తున్నారని అన్నారు. కలెక్టర్ సంతకాలకు పంపించకూడదన్నారు. మ్యుటేషన్ ప్రక్రియ సక్రమంగా చేయకపోతే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు.ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే తొలగింపు చర్యలు చేపట్టాలన్నారు.భూ వివాదాలను తాహాశీల్దారులు, ఎంపిడిఓలు,సబ్ ఇన్సెపెక్టర్లు సంయుక్తంగా పరిష్కారం చూపించాలని అన్నారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్.ఎం. జె.అభిషేక్ గౌడ మ్యుటేషన్లకు మాట్లాడుతూ భూముల రీసర్వే,13 నోటిఫికేషన్ జారీ, రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారం,జిఓ నెం 23 ప్రకారం హౌస్ సైట్ల పరిశీలనపై సమీక్షించారు.భూములు రీ సర్వే పకడ్బందీగా చేయించ వలసిన బాధ్యత తాహాశీల్దారులపైనే ఉందన్నారు.రీ సర్వే చేయడానికి 13 నోటిఫికేషన్ జారీ చేసి,ఫారం 3,4 పత్రాలను జారీ చేయాలని సూచించారు. రెవెన్యూ సమస్యలు పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు.అదే విధంగా పి జి ఆర్ ఎస్ స్వీకరించిన ఫిర్యాదులను త్వరత్వరగా పరిష్కారం చూపించాలని చెప్పారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్,డిఆర్ఓ కె.పద్మావతి,వర్చువల్గా రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, 22 మండలాల తాహాశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.



## బలడ నుండి మర్రిపుట్టు వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

- పి ఏం జన్ మన్ నిధులు ఒక కోటి 4లక్షలు కేటాయింపు.
- ఎంపీటీసీ వంతినిబ విజయలక్ష్మి.
- వైసీపీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 29.** మండలంలో గల జర్జుల పంచాయితీ బలడ పీఆర్ రోడ్డు నుండి శిరగంపుట్టు మీదుగా మర్రిపుట్టు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి ఎంపీటీసీ వంతినీబ విజయలక్ష్మి, వైసిపి మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు, ఉప సర్పంచ్ సాదురం ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ.. పీఎం జన్ మన్ నిధులు ఒక కోటి 4లక్షలతో సుమారుగా 1.5 కిలోమీటర్లు బీటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. గ్రామంలో ఇది వరకు రహదారి సరిగ్గా లేక వర్షా కాలంలో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారని, రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించడంతో త్వరలోనే రహదారి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన సర్పంచ్, ఎంపీటీసీలకు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నీలకంఠం, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రమేష్, పెసా కమిటీ ఉపాధ్యక్షులు కే తిలక్, ఎం జగన్నాథం పడాల్, బి గంగాధరం, వరుణ్, రామారావు, ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల తహసీల్దార్ గిడ్డి రాజ్ కుమార్ కి పేసా పోరం ఘనసన్మానం



**పెన్ పవర్: జీ. మాడుగుల మండలం అల్లూరిజిల్లా జులై (29)** మండల పేసా పోరం అధ్యక్షులు లకే రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు కిల్లో శ్రీను, కిముడు,మణి కంఠ, కూడా విజయకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా తహసీల్దార్ కు పెసా సభ్యులు అందరూ కలిసి సన్మానం చేయటం జరిగింది. ఆదివాసి బిడ్డగా అనతికాలంలో

గ్రూప్ -2 అధికారిగా మా ఆదివాసీ బిడ్డ గా తహసీల్దార్ ప్రమోషన్ తో ఉన్నతమైన పదవికి ఆది రోహించి నందుకు ఘనంగా సన్మానం చేయటం జరిగింది ఆదివాసీ గిరిజన బిడ్డ గా తోటి ఆదివాసీలా సమస్య లు పైన పూర్తి స్థాయిలో పరిష్కారం దిశగా సాగాలని, జి. మాడుగుల 17,పంచాయతీల పెసా సభ్యులు సన్మానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో పెసా మండల సభ్యులు ఉపాధ్యక్షులు, కార్యదర్శి లు పాల్గొన్నారు.

# టంగులగొంది గ్రామంలో వైద్య శిబిరం





**డాక్టర్ రవీంద్రనాథ్ చౌదరి ఆధ్వర్యంలో ఆరోగ్య సేవలు**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం టంగుల గొంది గ్రామంలో మంగళవారం ఆర్.వి. నగర్ వైద్యాధికారి డాక్టర్ రవీంద్రనాథ్ చౌదరి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో జ్వరంతో బాధపడుతున్న రోగులకు రక్తపరీక్షలు నిర్వహించగా, జలుబు,దగ్గు,చర్మవ్యాధులతో బాధపడుతున్నవారికి తగిన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ, వాతావరణ మార్పుల వల్ల వ్యాపించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శుభ్రత పాటించడం ఎంతో కీలకమని, తాగునీటిని తప్పనిసరిగా 20 నిమిషాలు మరిగించి, చల్లార్చి, వడపోసిన తరువాత మాత్రమే వినియోగించాలన్నారు. నీటి నిల్వలు ఉండకుండా చూడాలని, ప్రతి శుక్రవారాన్ని 'ఫ్రైడే డ్రై డే' గా పాటించాలని తెలిపారు. అలాగే, నిద్రించే సమయంలో దోమ తెరలు తప్పనిసరిగా వాడాలని హితవు పలికారు. ఈ శిబిరంలో భాగంగా గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి వారికి అవసరమైన వైద్య సలహాలు, పోషకాహార సూచనలు అందించడమైనది. అలాగే, గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన డాక్టర్ రవీంద్రనాథ్ చౌదరి గారు, అక్కడున్న చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి అందజేస్తున్న ఆహారం (డైట్) ను పరిశీలించారు. గ్రామస్థులు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇటువంటి ఆరోగ్య శిబిరాలు తరచూ నిర్వహించాలని కోరారు.

## నూతనంగా వచ్చిన అగ్రికల్చర్ అధికారితో మండల వ్యవసాయ మరియు రైతు సాధికార సంస్థ సమావేశం





**పెన్ పవర్:జి.మాడుగుల మండలం.అల్లూరి సీతారామ రాజు జిల్లా జులై (29)**

మండల వ్యవసాయ అధికారి మరియు రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ రోజు సమావేశం లో భాగంగా నూతనంగా వచ్చిన అగ్రికల్చర్ అధికారి మరియు గ్రామ హార్టికల్చర్ సభ్యులతో మరియు రైతు సాధికార సంస్థ (ఐ సి ర్ పి స్) యూనిట్స్ ఇంచార్జి ల తో జరిగిన సమావేశం లో మండల వ్యవసాయ శాఖ అధికారి వర ప్రసాద్ గారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ఇంక మరింత వేగవంతం గా ముందుకు తీసుకుపోవాలని. అలాగే ప్రతి యొక్క సబ్సిడీ విత్తనాలు. మరియు. టీల్లర్స్. కోన విడర్స్. ఏదైనా వ్యవసాయ శాఖ నుండి వచ్చే ప్రతిదీ ముందుగా ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ఇవ్వాలని. మండలం లో గల వి హెచ్ ఏ.లు వి ఎ ఎ.లు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందరు కలసి ప్రకృతి వ్యవసాయం ముందుకు సాగే విదంగా కృషి చేయాలనీ రైతులు పండించే ప్రకృతి వ్యవసాయపంటలను ఈ క్రాప్ బుకింగ్ లో నమోదు చేయాలనీ. ఎటువంటి విషపూరిత రసాయన పురుగు మందులు ఎరువులు వాడకుండా ప్రకృతి వ్యవసాయం వైపు ప్రతిఒకరు పనిచేయాలని ప్రతి పంటకు మార్కెట్ విలువలు తెలిసేలా పనిచేస్తూ ఆ పంటకు సరియనా గిట్టు బాటు ధర కల్పించే విదంగా ఆర్గానిక్ సెర్టిపికేషన్ ప్రతి రైతుకు వచ్చే విదంగా ప్రకృతి వ్యవసాయం విస్తరింపజేయాలనీ. యూనిట్ ఇంచార్జి మెడ ప్రసాద్ అన్నారు. ప్రతి ఇన్పుట్ సబ్సిడీ వ్యవసాయ శాఖ లో వస్తుందో అది ముందుగా ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ఇవ్వాలని. నూతంగా వచ్చిన. వి హెఛ్ ఏ లకు తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల అగ్రికల్చర్ హార్టికల్సర్. రైతుసాధికార సంస్థ సిబ్బంది. మండల వ్యవసాయశాఖ అధికారి వర ప్రసాద్ రైతు సాధికార సంస్థ ఇంచార్జ్ ఎమ్. ప్రసాద్. రామలింగం పాల్గొన్నారు.

## దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద అర్బన్ బ్యాంకు



- వీసీబీ ఛైర్మన్ గా జే.వి.సత్యనారాయణ మూర్తి
- వైస్ ఛైర్మన్ గా చలసాని రాఘవేంద్రరావు
- డైరెక్టర్లుగా 19 మం,: ది ఎన్నిక

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, జులై 29:** సహకార రంగంలో విశాఖకు గుర్తింపును తీసుకొని వచ్చిన 110 సంవత్సరాల విశాఖప ట్నం కోఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్, వైస్-ఛైర్మన్లు గా జె.వి.సత్యనారాయణ మూర్తి, చలసాని రాఘవేంద్రరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నేడు దేశంలో పనిచేస్తున్న 1472 సహకార అర్బన్ బ్యాంకులలో విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద అర్బన్ బ్యాంకు కాగా, దేశంలోని అర్బన్ బ్యాం కులలో ఆర్థిక కార్యకలాపాల రీత్యా మొదటి 10-15 స్థానాలలో నిలిచింది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నగరంలోనూ బ్రాంచిలు కలిగి ఉండడంతో బహుళ రాష్ట్రాల సహకార సంఘంగా మార్పు చెంది రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రజలకు సహకార సేవలను అందిస్తున్నది. 1.12 లక్షల మంది షేరుహోల్డర్లు రూ.400 కోట్ల షేరుధనం కలిగి వుండి సైతం ఎటువంటి వివాదాలకు అవకాశం లేకుండా పాలకవర్గ ఎన్నికలు మూడు దశాబ్దాలుగా ఏకగ్రీవంగా జరగడం బ్యాంకు ప్రత్యేకతగా చెప్పవచ్చును. రాజ్యాంగానికి అనుగుణంగా కేంద్రప్రభుత్వం నియమించిన సహకార ఎన్నికల అధారిటీ విశాఖ జిల్లా కలెక్టర్ ను ఎన్నికల అధికారిగా నియమించడంతో జూన్ 16న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఆ నోటిఫి కేషను అనుసరించి సహకార శాఖ అధికారుల ద్వారా నామినేషన్లు స్వీకరించారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అన్ని కేటగిరీలకు సంబంధించి 21 మంది మాత్రమే పోటీలో ఉండడంతో వారంతా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జూలై 25న ప్రకటించారు. ఛైర్మన్, వైస్-ఛైర్మన్ ఎన్నికను మంగళవారం నిర్వహిం చగా జె.వి. సత్యనారాయణ మూర్తి ఛైర్మన్ గాను, చలసా ని రాఘవేంద్రరావు వైస్-ఛైర్మన్ గాను, డైరెక్టర్లు ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ఛైర్మన్, వైస్-ఛైర్మన్లతో పాటు డైరెక్టర్లును మాజీ ఛైర్మన్ మానం ఆంజనేయులు, ఉద్యోగుల సంఘం ప్రతినిధులు అభినందించారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న డైరెక్టర్లకు ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు ధన్యవాదాలు తెలియజేశారు. తమపై పరిపూర్ణ విశ్వాసం ప్రకటించిన సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. 2025-2030 మధ్యన బ్యాంకు డైరెక్టర్లుగా ఎన్నికైన 19 మంది పేర్లు. సూర్పనేని నాగభూషణ చౌదరి,ఎ.జె. స్టాలిన్ , వీరఘంట చంద్రశేఖర్ , గుళ్ళపల్లి జనార్ధనరావు, చెరువు ఆదినారాయణ శాస్త్రి, కండాపు ప్రసాదరావు, ఉప్పలపాటి పార్వతీ దేవి, చిన్నం కోటేశ్వర రావు, సాల్యం నారాయణ స్వామి, చెలికాని కృష్ణమోహనరావు, ఆచాళ్ళ రామకృష్ణా రావు,ఈమని అవని, చుక్కపల్లి రామారావు, నన్నపనేని అంజయ్య, పులిగెడ్డ వెంకట నరసింహమూర్తి, జొన్నలగడ్డ ప్రసాద్ , పిడికిటి మల్లిఖార్జునరావు,కోగంటి శ్రీకాంత్ బాబు, కేసరి నిర్మల.

## ఎన్నికల ప్రక్రియ, ఓట్ల లెక్కింపు,అదే రోజు ఫలితాలు ప్రకటిస్తాము

- జీవీఎంసీ స్థాయి సంఘం సభ్యుల ఎన్నికలకు 21 నామినేషన్లు దాఖలు.
- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ .



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 29 :** ఆగస్టు 6న నిర్వహించే జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికకు జూలై 29 మధ్యా హ్నం 3 గంటల వరకు 21 నామినేషన్లు దాఖలు అయ్యాయని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

జూలై 30 ఉదయం 11 గంటల నుండి నామినే షన్ స్క్రూట్ని ని జరిపిన పిదప అదే రోజు అర్హత కలిగియున్న నామినేషన్ జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. ఆగస్టు 2 మధ్యా హ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉహసంహా రణకు గడువు ఉంటుందని తెలిపారు. ఆగస్టు 6న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో ఎన్నికల ప్రక్రియ, ఓట్ల లెక్కింపు జరుగుతుం దని అదే రోజు ఫలితాలు ప్రకటిస్తామని కమిష నర్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ యువకుడు మృతి

కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం, రింతాడ పంచాయతీకి చెందిన ఈధులబంద గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన గేమ్మెల. చంటిబాబు (30),గంగారాజు యొక్క కుమారుడు, గత ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఆయన్ని విశాఖపట్నంలోని కేజీహెచ్‌కి తరలించి చికిత్స అందించారు. అయితే పరిస్థితి విషమించి, మంగళవారం చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషాద వార్త గ్రామవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. చంటిబాబుకు ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారు. కుటుంబాన్ని సంరక్షించే వ్యక్తిని కోల్పోవడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. దీంతో బంధువులు ప్రభుత్వం మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రజాస్వామ్యాన్ని చంపేస్తున్న పాలకులు

- రైతుల ఆవేదనను అర్థం చేసుకోని ప్రభుత్వం
- వైసీపీ బాటలోనే కూటమి పయనం
- బీసీవై పార్టీ నేత కిల్లో రాజన్ తీవ్ర విమర్శలు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు /గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 29:** ప్రజాస్వామ్య విలువలు రోజు రోజుకీ పతనమవు తున్నాయని బీసీవై పార్టీ అల్లూరి జిల్లా ఇంఛార్జి రైతు సంక్షేమ సేవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో రాజన్ తీవ్రంగా మండిప డ్డారు. "ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన భారతదేశంలో రాజ్యాంగం నేడు పాలకుల చేతిలో బుగ్గిపాలవుతోంది. గతంలో వైసీపీ ఏవిధంగా ప్రజాస్వామ్యాన్ని పాదదులిపేసిందో,నేడు కూటమి ప్రభుత్వం అదే బాటలో నడుస్తోంది," అని విమర్శించారు. రైతుల కష్టాలు తెలుసుకునేందుకు బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడే రామ చంద్రయాదవ్ రైతులను కలవాలనగా, అతడిని అడ్డుకోవడం ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని తెలిపారు. "ఆనాడు వైసీపీ ప్రశ్నించేవారిని అణచివేసింది. నేడు అదే పని కూటమి చేస్తోంది. ఇది ప్రజాస్వామ్యానికి తగిన చర్యలు కావు. చట్టపరంగా, సామరస్యంగా ఉద్యమాలు చేసే హక్కును ప్రభుత్వం కాపాడాల్సిందిపోయి, అడ్డుకుంటోంది. ఇదే పద్ధతి కొనసాగితే, కూటమి ప్రభుత్వానికి కూడా వైసీపీ గతి తప్పదు," అని హెచ్చరించారు.

గత ప్రభుత్వ హయాంలో బీసీవై పార్టీ అధినేతపై మోదాలైన కేసులు, వేధింపులు ఇప్పటికీ కొనసాగుతున్నాయని,లా అండ్ ఆర్డర్ పేరుతో ప్రజల వద్దకు నాయకులను వెళ్లనివ్వకపోవడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల నుండి పార్టీని స్థాపించి, వెనుకబడిన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతున్న బీసీవై పార్టీ పై జరుగుతున్న కుట్రలు ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే ప్రయత్నమేనని తెలిపారు."ఎన్ని అడ్డంకులు వచ్చినా, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగే దిశగా బీసీవై పార్టీ కొనసాగుతుంది. రాష్ట్రంలోని రైతులకు అన్యాయం జరిగితే మేము చట్టబద్ధంగా, ప్రజాస్వామ్య పరంగా ఉద్యమిస్తాం," అని ఆయన స్పష్టం చేశారు.

# సముద్ర తీర ప్రాంతం కోతకు గురవుతున్నందున





- ప్రజలకు, ఆస్తులకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున రక్షణ చర్యలు
- భీమిలి సముద్ర తీర ప్రాంత పరిరక్షణకు కార్యాచరణ.
- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్ జూలై 29. :** భీమిలి సముద్ర తీర ప్రాంత పరిరక్షణకు కార్యాచరణ చేపట్టాలని,భీమిలి సముద్ర తీర ప్రాంతం కోతకు గురవుతున్నందున , ఆ ప్రాంత ప్రజలకు, ఆస్తులకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున రక్షణ చర్యలు దిశగా పటిష్టమైన ఏర్పాట్లకు ప్రతిపాదనలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన భీమిలి జోనల్ కమిషనర్ ఇప్పి నాయుడు, పర్యవేక్షక ఇంజనీర్ వై.కృష్ణ రావు ల తో కలసి కోతకు గురవుతున్న భీమిలి బీచ్ తీర ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కమిషనర్ భీమిలి నోవా హెూటల్ బీచ్ సమీపంలో నున్న పోలమాంబ అమ్మవారి దేవాలయం నుండి భీమిలి జోనల్ ఆఫీస్ సముద్ర తీర ప్రాంతం వరకు పరిశీలించారు. బీచ్ కోతకు గురవుతున్నందున ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు, ఆస్తులకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని.., వర్షాలు., ప్రకృతి వైపరీత్యాలు, సునామీలు సంభవించినప్పుడు మరింత ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. బీచ్ కోతకు గురికాకుండా పటిష్టమైన రక్షణ గోడను నిర్మించేందుకు పూర్తి ప్రణాళికలతో కూడిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని,. ప్రతిపాదిత రక్షణ గోడ నిర్మాణానికి సంబంధించి భీమిలి సముద్ర తీర ప్రాంతం సి ఆర్ జెడ్ జోన్ లో ఉన్నందున ప్రభుత్వం అనుమతిని కోరుతూ లేఖను పంపాలని , అలాగే భీమిలి బీచ్ రోడ్డు "ఆర్ అండ్ బి" కి సంబంధించినందు న ప్రస్తుతం ఉన్న రోడ్డు, ప్రతిపాదిత రోడ్డు విస్తరణకు సంబంధించిన వివరాల కొరకు రోడ్డు మరియు భవనాల శాఖ వారిని సంప్రదించాల ని, బీచ్ తీర ప్రాంతం కోతకు గురికాకుండా , ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా చెదిరిపోకుండా శాశ్వతంగా ఉండే విధంగా ప్రణాళికలను సిద్ధం చేసి భీమిలి బీచ్ లో పోలమాంబ దేవాలయం నుండి భీమిలి జోనల్ కార్యాలయం సముద్ర గెస్ట్ హౌస్ వరకు 1.09 కిలోమీటర్ల మేరకు పటిష్టమైన రక్షణ గోడను నిర్మించేందుకు "అర్బన్ ఫ్లడ్ రిస్క్ మేనేజ్మెంట్ ప్రోగ్రాం " నిధులతో నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఒక ప్రత్యేకమైన ప్రాజెక్టుగా చేపట్టి భీమిలి సముద్ర తీర ప్రాంత పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణను చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీర్ వై. కృష్ణారావుకు , భీమిలి జోనల్ కమిషనర్ కు కమిషనర్ ఆదేశించారు.

అనంతరం భీమిలి బీచ్ వద్ద నున్న పార్కు పరిశుభ్రతను, నిర్వహణను పరిశీలించి , మరింత పరిశుభ్రతతో బీచ్ పరిసరాలను, పార్కులను అందంగా తీర్చిదిద్దాలని జోనల్ కమిషనర్ ఇప్పినాయుడుకు కమిషనర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో తెలుగుదేశం పార్టీ నాయకులు గంట నూకరాజు, మత్స్యకార సంఘ సభ్యులు భీమిలి బీచ్ తీర ప్రాంతం కోతకు గురవుతుంద ని రక్షణ కూడా నిర్మించే చర్యలు చేపట్టాలని, సందర్శకులు విహారయా త్రికలు భీమిలి బీచ్ కు అధికంగా వస్తున్నందున ప్రమాదాలు జరగకుం డా కాపాడేందుకు బీచ్ లో లైఫ్ గార్డులను ఏర్పాటు చేయాలని కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు
ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేష్ వాసు శ్రీధర్ ,సుధాకర్ , అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పి.జి సెంటర్ ఏర్పాటు చేయాలి.

- ఏఎన్ఎం.లను నియమించాలి.
- డిగ్రీ అడ్మిన్ ప్రారంభించాలి
- బకాయిలో ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి.
- ఎస్ఎఫ్ఐ డిమాండ్.




**గుమ్మలక్ష్మీపురం జులై 29. పెన్ పవర్.** గుమ్మలక్ష్మీపురం స్థానిక ఎల్విన్ పేట సెంటర్లో ఎస్ఎఫ్ఐ అధర్యంలో విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ చేసి.రాస్తారోకో నిర్వహించరు.ఈ కార్యక్రమం సందర్భంగా
పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు,బిడ్డిక అనిల్.మాట్లాడుతూ,మన్యం జిల్లా ఏర్పడి ఇప్పటికి నాలుగు ఏళ్ళు గడుస్తున్న పీజీ సెంటర్ లేకపోవడం దారుణమని,జిల్లాలో 6 ప్రభుత్వ డిగ్రీ కళాశాలాలు,13 ప్రవేటు డిగ్రీ కళాశాలలు,ఉన్నప్పటికీ జిల్లాలో పీజీ సెంటర్ లేకపోవడం వల్ల ఇతర జిల్లాలకు చదువుకు వెళ్లలేక చాలామంది విద్యార్థులు డిగ్రీతో చదువును మధ్యలోనే ఆపేస్తున్నారు కావున ప్రభుత్వాలు,సంబంధిత అధికారులు,తక్షణమే చొరవ తీసుకొని.గుమ్మలక్ష్మీపురం,పాలకొండ,పార్వతిపురం కేంద్రాలలో పీజీ సెంటర్ ఏర్పాటు చేయాలని, విద్యార్థుల తరపున డిమాండ్ చేస్తున్నామని అనిల్ అన్నారు. అలాగే ఇప్పటికి కాలేజీల పునః ప్రారంభించి రెండు నెలలు కావస్తున్నా డిగ్రీ అడ్మిషన్లు జరగకపోవడం బాధాకరమని,తక్షణమే డిగ్రీ అడ్మిషన్ ప్రారంభించాలని.డిగ్రీ విద్యలో సింగిల్ సబ్జెక్ట్ స్థానంలో డ్యూయల్ మేజర్ సబ్జెక్ట్ విధానం పెట్టాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.నా మొదటి సంతకం ఏఎన్ఎం ల నియామకం పై పెడతానని చెప్పిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మాటను నిలబెట్టుకోవాలని తక్షణమే స్కూళ్లలో,హాస్టల్లో ఏఎన్ఎం లను నియమించి విద్యార్థుల మరణాన్ని అరిగట్టాలని. విద్యార్థుల ఆరోగ్యాన్ని సంరక్షించాలని ఆయన కోరారు.
ఇప్పటికీ 6400 ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని దానివల్ల విద్యార్థులు ఫీజు కట్టలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అనంతరం గుమ్మలక్ష్మీపురం,ఆర్ఐ కు వినతిపత్రాన్ని అందజేస్తారు.
విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయకపోతే భవిష్యత్తులో తీవ్రతరమైన ఉద్యమాలు చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కె.డేవిడ్, గుమ్మలక్ష్మీపురం మండలం కార్యదర్శి,ఆరిక రంగారావు.మండల కమిటీ సభ్యులు శివ,లవడు,సాయి,జగన్,మొన్న.కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పురాతన చరిత్ర కలిగిన భీమిలి

- అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని
- ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ పక్కాగా జరిగే విధంగా ప్రతిరోజు పరిశీలించాలని
- భీమిలి జోన్ అభివృద్ధి పనులపై జీవీఎంసీ కమిషనర్ సమీక్ష





**భిమిలి, పెన్ పవర్, జులై 29 :** పురాతన చరిత్ర కలిగిన భీమిలి జోన్లో అన్ని వార్డులను అంచెలంచెలుగా అభివృద్ధి చేసేం దుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవా రం ఆయన భీమిలి జోన్ అభివృద్ధిపై భీమిలి జోనల్ కార్యాలయంలో భీమిలి పరిధిలోని వార్డు కార్పొరేటర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షకు ముందుగా కమిషనర్ భీమిలి జోనల్ కార్యాలయంలో అన్ని విభాగాలను పరిశీలించి కొన్ని రికార్డులు నేలపై ఉన్నందున వాటిని సక్రమ పద్ధతులో భద్రపర చాలని జోనర్ కమిషనర్ కు ఆదేశించారు.

అనంతరం భీమిలి అభివృద్ధి కార్యచరణ పై జోనల్ కమిషనర్ ఇప్పి నాయుడు పవర్ పా యింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషనర్ కు వివరించారు. భీమిలి జోన్ 57 చదరపు కిలో మీటర్లు విస్తీర్ణం, 4 వార్డులు, 2024 నాటికి 25,015 నివాసాలతో 97,747 మంది జనాభా కలిగి ఉందని వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు కల్పించే మౌలిక సదుపాయాలలో భాగంగా చేపట్టే పనులైన కాలువలు, తాగునీరు, సెంటర్ మీడియన్, ప్లాంటేషన్, భూగర్భ డ్రైనేజీ, భూగర్భ విద్యుత్తు తదితర పనులు మిళితమై ఉండేటట్లు, ముందస్తు ప్రణాళికతో సంబంధిత అన్ని విభాగాలతో సంప్రదించి సంయుక్తంగా పనిచేస్తే రోడ్లు ఆయా పనులు పరిపూర్ణమవు తాయని , ఆ దిశగా ఇంజనీరింగ్ అధికారులు పనిచేయాలన్నారు. పురాతనమైన భీమిలి లైట్ హౌస్ ను ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పర్యవేక్షక ఇంజనీరు కృష్ణారావును ఆదేశించారు. గోస్తని నది నీరు సముద్రంలో కలుస్తున్నందున ఆ నది నీరు ఉప్పుగా మారుతుందని, ఆ నీటిని కలవకుండా ఇరిగేషన్ శాఖ అధికారులతో సంప్రదించి ఆ ప్రాంతంలో ఆనకట్టు నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు.పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా శానిటరీ కార్యదర్శులు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ పక్కాగా జరిగే విధంగా ప్రతిరోజు పరిశీలించాలని, వ్యర్థాలు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు క్లాప్ వాహనాల ద్వారా తరలించేలా చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు. క్లాప్ వాహనాలు రోజుకు తప్పనిసరిగా మూడు ట్రిప్పులు వేసే విధంగా చూడాలని వా హనాలు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేసేట ప్పుడు వాహనాల ద్వారా ప్రజల అవగాహన కొరకు మైక్ అనౌన్స్మెంట్ జరపాలన్నారు. జీవీపీ ప్రదేశాలను గుర్తించి వారంలో మార్పు చేస్తూ వాటిని పూర్తిగా తొలగించేందుకు కార్యాచరణ చేపట్టాలని శానిటేషన్ కార్యదర్శిలను ఆదేశించారు.భీమిలి జోన్ పరిధిలో 208 ఖాళీ ప్రదేశాలు ఉన్నాయని, వాటిలో 27 ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్ లేనందున ఆక్రమణకు గురికాకుండా వాటిని వెంటనే పూర్తి రక్షణ కొరకు కంచె నిర్మించాలని పట్టణ ప్రణాళిక అధికారులను, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణ, లేఅవుట్లు అనుమతులు యొక్క అర్జీలు రెండు రోజుల్లో పై అధికారులకు పంపించాలని ప్లానింగ్ కార్యద ర్శులను కమిషనర్ ఆదేశించారు.భీమిలి పరిధిలో వీధి విక్రయదారుల సర్వే పై యు సి డి అధికారులను ఆరా తీశారు. టిడ్కో లబ్ధిదా రులు వారికి కేటాయించిన గృహాలను వెంటనే స్వాధీనం చేసుకునేలా నోటీసులు ఇచ్చి వారు నివాసం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఏపీడీ వి.కె.దొర ను ఆదేశించారు. తదుపరి భీమిలి పరిధిలోని కార్పొరేటర్లు వార్డులలోని పలు సమస్యలను వినతి పత్రం ద్వారా కమిషనర్ కు అందించగా, కమిషనర్ స్పందిస్తూ వాటిని పరిశీలించి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని జోన్ల కమిషనర్ ను ఆదేశించారు. అనంతరం కమిషనర్ వార్డులలోని ప్రజలకు తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం పనులు మొదలైనవి పూర్తిస్థాయిలో అందుతున్నాయా అని కార్పొరేటర్లను అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డి, డిసిపి హరిదాస్, ఏసిపి రామకృష్ణ, కార్యనిర్వా హక ఇంజనీర్లు శ్రీధర్, వెంకటేష్, వాసు, సుధా కర్, హార్టికల్చర్ ఆఫీసర్ అర్చన , ఆర్వోలు, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# ముంచంగిపుట్టు వైసిపి పంచాయితీ కమిటీ ఎన్నికలు

- వైసిపి పార్టీ బలోపేతమే ముఖ్య లక్ష్యం.
- జర్రేల పంచాయతీ వైసిపి కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 29.** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ కమిటీ ఎన్నికలు ముంచంగిపుట్టు మండలంలో జర్రేల పంచాయితీలో వైసిపి మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అల్లూరి జిల్లా వైసిపి జే సి ఎస్ కోఆర్డినేటర్ అరబీరు జగబంధు పాల్గొన్నారు. జర్రేల పంచాయతీ మండిబ గ్రామంలో సమావేశమైన వైసీపీ మండల కమిటీ జర్రెల పంచాయతీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వైసిపి మండల అధ్యక్షులు పద్మారావు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సంస్థాగతంగా పార్టీ బలోపేతం చేయుటకు, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో జగనన్నకు 2.0 మాదిరిగా రెండోసారి సీఎం చేయడానికి పార్టీ పంచాయతీ కమిటీ సభ్యులంతా సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటు పార్టీని బలోపేతం కొరకు కృషి చెయ్యాలని పంచాయతీ నూతన కమిటీని సూచించారు. జర్రేల పంచాయతీలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా పలాసీ త్రినాధ్ రావు, ప్రధాన కార్యదర్శులు వంతాల కామేశ్వరరావు, లకే సింహాచలం, కార్యదర్శులు పలాసి చిన్న, బొడ్నాయక్ సుమిత్ర లను నియమించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు వెంగడ రమేష్, మండల వైసిపి ఉప అధ్యక్షులు నాయకం సుందర్ రావు, నాయకులు సన్యాసిరావు, తిరుపతిరావు, బుద్ధ, నీలకంఠం, మాజీ సర్పంచ్ రాజు, సురేష్, రాంప్రసాద్, గృహ సారథులు కిల్లో వెంకటరావు గ్రామస్థులు పాల్గొన్నారు.

# లులూ పేరిట బాబు లూటీ

- సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ జగనన్న
- బాబు మోసాలపై ఇంటింటా చర్చ జరగాలి
- పవన్ కళ్యాణ్ రీల్ స్టార్ గానే మిగిలిపోయాడు
- వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు
- కూటమి ప్రభుత్వం 18 నెలల పాలనను పూర్తిగా భ్రష్టు పట్టించిందని దుయ్యబట్టారు.
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 29 :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏడాదిన్న రగా చేస్తున్న మోసం, దగా పై ప్రతిచోట ప్రజల్లో చర్చ జరగాల్సిన అవసరం ఉందనీ వైఎస్ఆర్సి పి జిల్లా అధ్యక్షుడు కేకే రాజు అన్నారు. దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అధ్య క్షతన, 42వ వార్డు బీశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం న్యూ కాలనీ సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేకే రాజు హాజరై మాట్లాడుతూ జగనన్న కన్నా రెట్టింపు పథకాలు ఇస్తామని గత ప్రజలను ఆశవాదినీ అవకాశంగా చేసుకొని కూటమి ప్రభుత్వం 18 నెలల పాలనను పూర్తిగా భ్రష్టు పట్టించిందని దుయ్యబట్టారు. 18 నెలల మహిళల నుండి 50 ఏళ్లు నిండిన అక్క చెల్లెమ్మల వరకు హామీలు ఇచ్చి మోసం చేసిన ఘనుడు చంద్రబాబు అన్నారు. పవన్ కళ్యాణ్ రీల్ స్టార్ గానే మిగిలిపోయాడని, స్టేజి మీద ఊగుతూ ఆవేశంగా మాట్లాడితే ప్రజలు నమ్మి ఓట్లు వేసినందుకు తగిన గుణపాఠం చెప్పారని కేకే రాజు దుయ్యబట్టారు. మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడు తూ అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలపై తొలి సంతకం చేసిన జగన్మోహన్ రెడ్డికి, 18 నెలలు దాటిన సూపర్ సిక్స్ లో ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయకుండా నిస్సిగ్గుగా అబద్దాలతో ప్రశ్నిస్తున్న వైఎస్ఆర్సిపి నాయకు లపై చర్యలు చేయడం దుర్మార్గమన్నారు. పథకాలకు కేరాఫ్ అడ్రస్ జగన్మోహన్ రెడ్డి అని, ప్రజల సంక్షేమం పథకాలు అంటే కేవలం జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ మాత్రమే గుర్తుకు వస్తారన్నారు. తల్లికి వందనం కి బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. అలాంటి ఒక్క పథకమైన మీరు 40 ఏళ్ల మీ రాజకీయ చరిత్రలో పెట్టగలిగారా అని వాసుపల్లి ప్రశ్నించారు. టెండర్లు పిలిస్తే భారీ కంపెనీలు వస్తాయని, అలా కాకుండా లూలు కంపెనీకి ఎకరానికి రూపాయి చొప్పున ప్రభుత్వ స్థలాన్ని ధారాధత్తం చేయడం ఆంధ్రప్రదేశ్ ను లూటీ చేయడమేనని విమర్శించారు.
బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లి కూటమి ప్రభుత్వానికి వెన్నులో వెనుక పుట్టే విధంగా ప్రజలకు మేలు చేయడం లక్ష్యంగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని వెల్లడించారు. వార్డు అధ్యక్షుడు బీశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు కేకే రాజు, తమ అధినేత వాసుపల్లి సమన్వయంతో తమని ముందుకు తీసుకువెళు తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నార్త్ సౌత్ కూడా కలిసికట్టుగా విశాఖ జిల్లాలో ఉన్న నియోజకవర్గాలన్నీ ఈసారి వైయస్సార్సీపి కైవసం చేసుకుంటుందని బీశెట్టి ప్రసాద్ సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రామానంద్, బీసీ సెల్ అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, ఉత్తర నియోజకవర్గం, దక్షిణ నియోజకవర్గం సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, 42వ వార్డు స్థానికులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు మెరుగైన వైద్యసేవల కల్పనకు చర్యలు తీసుకోండి

**బీజేపీ నేత దుక్కెరి ప్రభాకర్**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 29**:విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ (కే.జీ.హెచ్) లో చికిత్స పొందుతున్న గిరిజన ప్రాంత ప్రజలను బీజేపీ అరకు పార్లమెంట్ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దుక్కెరి ప్రభాకరరావు పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గిరిజన ప్రాంత ప్రజలకు సరైన వైద్యసేవలు అందుబాటులో లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన అనేక గిరిజనులు తాత్కాలిక, దీర్ఘకాలిక వ్యాధులతో పాటు ప్రమాదాల కారణంగా వందల కిలోమీటర్లు ప్రయాణించి విశాఖపట్నం కే.జీ.హెచ్ హాస్పిటల్ కు వస్తున్నారని తెలిపారు. ఇటీవల గడుతురి, వెంకట్రావు గూడెం ప్రాంతానికి చెందిన మామిడి బాలయ్య అనే వ్యక్తి భూ తగాదాల నేపథ్యంలో తలకు గడ్డపారతో తీవ్ర గాయమై ఐసీయూలో చికిత్స పొందుతున్నారని, అలాగే ధారకొండ కొమ్ములవాడ గ్రామానికి చెందిన ఓ తల్లి పుట్టిన మగ బిడ్డ పిట్స్ కారణంగా ఎన్ఐసీయూలో చికిత్స పొందుతోందని వివరించారు.అలాగే పాడేరు మండలంలోని దేగల వీధికి చెందిన కొర్ర కొండమ్మ అనే మహిళ ఆరు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతోందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం గిరిజన ప్రాంత ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు."గత ప్రభుత్వాలు గిరిజన ప్రాంత వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేశాయి. పేరుకు మాత్రమే జిల్లాలుగా ఏర్పడినా, ఆసుపత్రుల్లో వైద్యులేమీ లేరు. మెడికల్ కాలేజీ ఏర్పాటుకు ప్రకటనలు ఇచ్చినప్పటికీ పనులు నత్తనడకన సాగుతున్నాయి. కనుక ప్రస్తుత కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి గిరిజన ప్రాంతాల్లో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలి," అని ప్రభాకరరావు అన్నారు. "అవసరమైతే నాకు వైద్య సహాయ నామినేటెడ్ బాధ్యతలు అప్పగిస్తే మా గిరిజన ప్రాంత ప్రజలకు సరైన వైద్యం అందేలా చూసే బాధ్యతను తీసుకుంటాను" అని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం మరియు కేంద్ర మంత్రి పవన్ కళ్యాణ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సాధ్యరాణిలను గిరిజన ప్రాంత ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

**జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 29**: జిల్లా సమగ్ర అభివృద్దే లక్ష్యంగా అధికార యంత్రాంగం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ స్పష్టం చేసారు.మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు మందిరంలో విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్,గృహ నిర్మాణ శాఖ,వ్యవసాయశాఖ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం,డి.ఆర్.డి.ఏ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, బిఎస్ఎన్ఎల్,నీతి ఆయోగ్ బృందంతో ఆకాంక్ష జిల్లా అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాంక్ష జిల్లా అభివృద్ధిలో భాగంగా జిల్లాకు రూ.10 కోట్ల నిధులు మంజూరయ్యాయని చెప్పారు. పని తీరు పురోగతి డాటాను సక్రమంగా నమోదు చేస్తే కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు.అభివృద్ధి డేటాను సక్రమంగా నమోదు చేయకపోతే నిధులు విడుదల జరగదని అన్నారు.ఏ శాఖలో సాధించిన పురోగతి పాయింట్ల మేరకు నిధులు విడదల చేసారో ఆశాఖ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టలన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన పురోగతి లక్ష్యాలను అధిగమించాలని చెప్పారు.విద్యారంగంలో పురోగతి సాధించాలని చెప్పారు. విద్యా సంస్థలకు తాగునీరు, విద్యుత్తు, అదనపు వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.పాఠశాలల్లో బేస్ లైన్ పరీక్షలు నిర్వహిస్తున్నామని సంబందిత డేటాను సక్రమంగా సంబంధిత పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. గర్భవతులు రిజిస్ట్రేషన్ పక్కాగా జరగాలని అన్నారు.ఈ సమావేశంలో సిపిఓ ప్రసాద్,ఎస్ఓ వెంకటరావు,పిహెచ్ ఓ ఎ.రాజశేఖరం, డిఇఓ పి.బ్రహ్మాజీ రావు,జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎన్.నంద్, డ్వమా పిడి డా. విద్యాసాగర్, సర్వశిక్ష ఎపిసి డాక్టర్.స్వామి నాయుడు, ఐసిడిఎస్ పిడి ఝాన్సీ,నీతి ఆయోగ్ బృందం నారాయణ రెడ్డి,క్రిష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# నిరక్ష రాస్యులను, అక్షరాస్యులుగా తీర్చిదిద్దటమే "ఉల్లాస్ అక్షరాంధ్ర" లక్ష్యం



కలెక్టర్ విజయ క్రిష్ణన్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ అనకాపల్లి, జులై 29** :నిరక్షరాస్యులైన వయోజనులందరినీ అక్షరాస్యు లుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఉల్లాస్ అక్షరాంధ్ర" అక్షరాస్యత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అక్షర ఆంధ్ర సమన్వయ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయ శాఖ ద్వారా 2023 సంవత్సరంలో నిర్వహించి న సర్వే ద్వారా జిల్లాలో 2,85,398 మంద వయోజను లైన నిరక్షరాస్యులను గుర్తించడం జరిగిందన్నారు వారి నుండి అనకాపల్లి జిల్లాలో అక్షరాంధ్ర మొదటి విడతగా ఈ ఏడాది 89,944 మంది వయోజను లైన నిరక్షరాస్యులు తీసుకుని, వారందరిని అక్షరాస్యులుగా చేయడానికి సంబంధిత శాఖ లైన డి ఆర్డి ఎ, డ్వామా, మెప్మా ద్వారా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్లు తదుపరి మూడు సంవత్స రాలలో మొత్తం 2,85,398 మంది నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా చేసి , రాబోయే మూడు సంవత్సరాలలో అనకాపల్లి జిల్లా ని అక్షరాస్యతలో మొదటి స్థానంలోకి తీసుకునిరావాలని అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం ఉల్లాస్ అక్షరాస్య కార్యక్రమన్ని జిల్లాలో 24 మండలాల్లో నిరక్షరాస్యులైన డ్వాక్రా గ్రూపు మహిళలను గుర్తించి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సహకారంతో అందరిని అక్షరాస్యులుగా తయారు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు జరుగు తున్న మొదటి విడత అక్షరాంధ్ర (ఉల్లాష్ ) అక్షరాస్యత కార్యక్రమం డిఆర్డిఏ శాఖ ద్వారా ద్వారా 50,000 మంది మహిళలకు, అలాగే డ్వామా ద్వారా 31,339 మంది నిరక్షరాస్యులైన పురుషులకు, అలాగే మెప్మా ద్వారా 8,605 మంది నర్సీపట్నం, యలమంచిలి మున్సిపాలిటీలో ఉన్న నిరక్షరాస్యులైన మహిళలకు, మొదటి విడతలో జిల్లాలో మొత్తం 89,944 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడానికి రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా అమలు చేసి గ్రామ స్థాయి లో పటిష్టంగా తరగతులు నిర్వహించి ఉల్లాష్ అక్షరాంధ్ర కార్యక్రమన్ని విజయవంతం చెయ్యాలన్నారు.

మండల, గ్రామ స్థాయిలో వాలంటరీ టీచర్స్ ని గుర్తించి, వారికి మ్యాచింగ్, బ్యాచింగ్ ద్వారా పది మందికి ఒక వాలంటరీ టీచర్ ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామ, వార్డు సచివాలయల నుండి సంక్షేమ సహాయకులు, డిజిటల్ అసిస్టెంట్, మహిళా పోలీసులు కి మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. రాబోయే 6 నెలల కాలంలో ప్రతి రోజు సాయంత్రం5 గంటల నుండి 6.30 గంటల మధ్య లో అంగన్వాడీ కేంద్రాలు మరియు ప్రభుత్వ పాఠశాలలో తరగతులు నిర్వహిం చడం జరుగుతుందన్నారు 2025 ఆగస్టు నుండి 2026 ఫిబ్రవరి వరకు 100 గంటల తరగతులు నిర్వహించడంజరుగు తుందన్నారు ఈ తరగతుల్లో లెర్నర్స్ కి రెండు ప్రైమరీ పుస్తకాలు, అలాగే ఐదు మోడల్ పేపర్స్ ఇవ్వడం జరుగుతుంద న్నారు, వయోజను లైన నిరక్షరాస్యులకు, ఫైనాన్షియల్ లిటరసీ, డిజిటల్ లిటరసీ, మరియు ఫంక్షనల్ లిటరసీ లలో శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. తదుపరి 2026 మార్చి నెలలో వారికి పునాది బాషా సంఖ్య జ్ఞానం పై అంచనా ( ఎఫ్ ఎల్ ఎన్ ఎ టి ) పరీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వయోజన విద్య శాఖ ఉమ్మడి విశాఖ జిల్లా ఉప సంచాలకులు ఎస్ ఎస్ వర్మ, జిల్లా సమన్వయ అధికారి చిన్ని కృష్ణ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి నారాయణ మూర్తి, జిల్లా విద్యా శాఖ అధికారి జి అప్పారావు నాయుడు, డి ఆర్డి ఎ, డ్వామా, మెప్మా, ఐ సి డి ఎస్ పథక సంచాలకులు శచిదేవి, పూర్ణిమ దేవి, ఎన్. సరోజినీ, సూర్య కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# లులు మాల్ మీద చంద్రబాబు అవ్యాజమైన ప్రేమ

- కోట్ల విలువైన 13.74 ఎకరాల భూములను 99 ఏళ్లకు చదరపు అడుగు రూపాయిన్నరకే
- విశాఖ భూకేటాయింపుల్లో భారీభూకుంభకోణం
- భూకేటాయింపులను తక్షణం రద్దు చేయాలి
- విశాఖపట్నం జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షులు కెకె రాజు డిమాండ్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జులై 29** :విశాఖపట్నంలో అత్యంత ఖరీదైన భూములను సీఎం చంద్రబాబు తన బినామీలకు కట్టబెట్టడం వెనుక అతిపెద్ద భూకుంభకోణం ఉందని వైయస్ఆర్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కెకె రాజు మండిపడ్డారు. విశాఖపట్నం నగరపార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ వేల కోట్ల రూపాయల విలువైన భూములను కారుచౌకగా పలు ప్రైవేటు సంస్థలకు అప్పగించ డం వెనుక ఆయా సంస్థలతో చంద్రబాబుకు ఉన్న లాలూచీ బయటపడుతోందని అన్నారు. తక్షణం ఈ భూకేటాయింపులను రద్దు చేయా లని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిని పక్కకుపెట్టి, ఈ ప్రాంతంలోని విలువైన ప్రభుత్వ భూములు కాజేసే రాబందుల్లా ప్రభుత్వ పెద్దలు మారిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూట మి సర్కార్ భూదోపిడీపై ఉత్తరాంధ్ర ఉద్యమించే పరిస్థితిని తీసుకువస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమన్నారంటే.ఉత్తరాంధ్ర ప్రాంతం లో ఉన్న వేలాది కోట్ల విలువైన భూముల్ని చంద్రబాబు తనవారికి అప్పనంగా ధారాదత్తం చేసే పనిలో ఉన్నారు. అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి మీద వివక్ష చూపిస్తూ ఇక్కడి విలువైన భూములను చంద్రబాబు తన వారికి అప్పనంగా ధారాదత్తం చేసేస్తున్నాడు. విశాఖపట్నం అభివృద్ధి మీద దృష్టిసారిస్తే అమరావతి భూములకి విలువుం డదనే ఆలోచనతో దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం విషయంలో కక్షపూ రితంగా వ్యవహరిస్తున్నారు. అమరావతిలో రియల్ ఎస్టేట్ ని డెవలప్ చేసుకోవడంలో భాగంగా విశాఖ అభివృద్ధిని గాలికొదిలేశారు.

లులు మీద చంద్రబాబుకి ఎందుకంత ప్రేమ?

విశాఖలో రూ.3 వేల కోట్ల విలువైన 13.74 ఎకరాల భూములను 99 ఏళ్లకు చదరపు అడుగు రూపాయిన్నరకే కట్టబెట్టడం వెనుక భారీ అవినీతి దాగి ఉంది. లులూ వంటి మాల్ ఏర్పాటైతే స్థానిక యువతకు వచ్చే ఉద్యోగాలె న్ని, వారి జీతాలు ఎంతుంటాయనేది కనీస అవగాహన లేకుండానే ఇచ్చారని అనుకోవడా నికి లేదు. అయినా వేల కోట్ల విలువైన భూములు ధారాదత్తం చేస్తున్నారంటే ఏదో ప్రతిఫలం ఆశించి చేస్తున్నట్టు స్పష్టంగా అర్థమవుతుంది. లులుకు కేటాయించిన 13.74 ఎకరాలకు దాదాపు 40 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు చేయొచ్చు. ఆర్కే బీచ్ ఏరియా దేశంలోనే విలువైన ప్రాంతం. ఇక్కడ చదరపు అడుగు రూ.14వేలకు పైమాటే. ఈ లెక్కన 40 లక్షల చదరపు అడుగుల్లో నిర్మించే ప్రాజెక్టు విలువ రూ.5,200 కోట్లకు పైమాటే. ఈ 13.50 ఎకరాల్లో అద్భుతంగా నిర్మాణం చేపట్టినా దాని విలువ రూ.1200 కోట్లకు మించదు. ఈ లెక్కన ప్రభుత్వానికి ఏకంగా రూ. 4వేల కోట్లకుపైగానే సంపద సృష్టించగల ఆస్తిని అప్పనంగా చదరపు అడుగు రూపాయిన్నరకే అప్పగించడం విస్మయం కలిగిస్తోంది. 2024 కూటమి ప్రభుత్వం కొలువుదీరాక విజయవాడ నడిబొడ్డున అత్యంత విలువైన ఆర్టీసీకి చెందిన 4 ఎకరాలకుపైగా వందల కోట్ల విలువైన స్థలాన్ని లులు మాల్కి కేటాయించారు. ఫొటోలు చూస్తే చంద్రబాబుతో లులు మాల్ యజమానికి ఉన్న సాన్నిహిత్యం ఏంటో అర్థం అవుతోంది. ఆ సాన్నిహిత్యంతోనే రాష్ట్రానికి ఏ ప్రయోజనం చేకూర్చని మాల్కి రాష్ట్రంలోని విలువైన భూములను అప్పనంగా పప్పు బెల్లాల్లా కట్టబెట్టేస్తున్నారు. ఖచ్చితంగా ఈ ఒప్పందాల వెనుక క్విడ్ ప్రోకో ఉంది.

**- రియల్ ఎస్టేట్ సంస్థలకు కారు చౌకగా.. ఐటీ కంపెనీకి అధిక ధరకు**

ఎటువంటి వేలం లేకుండానే వేల కోట్లు విలువ చేసే భూములను పరిశ్రమల పేరుతో ప్రభుత్వం ధారాదత్తం చేసింది. ఉర్సా వంటి అనామక కంపెనీలకు భూములు కట్టబెట్టినప్పుడు అందరూ తీవ్రంగా వ్యతిరేకించినా ఈ ప్రభుత్వంలో మార్పు రావడం లేదు. కొత్తగా బెంగళూరుకు చెందిన సత్వా గ్రూపు, తెలుగు రాష్ట్రాల్లో చిట్ ఫండ్ వ్యాపారంతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహించే కపిల్ గ్రూపు, ఏఎన్ఎస్ఆర్ వంటి సంస్థలకు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయల విలువైన భూమిని పప్పు బెల్లాల్లా అతి తక్కువ ధరకే పంచి పెట్టింది. ఎండాడలో పనోరమ హిల్స్లో బహిరంగ మార్కెట్లో ఎకరం రూ.100 కోట్లకుపైనే విలువున్న భూమిని బీఏఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్కు ఎకరా రూ. కోటిన్నరకే 30 ఎకరాలు ధారాదత్తం చేశారు. ఎండాడ వద్ద బహిరంగ మార్కెట్లో ఎకరా రూ.100 కోట్లు పెట్టినా భూమి దొరకని పరిస్థితి. ఇదే కొండపై ఫీనమ్ పీపుల్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ఐటీ కంపెనీకి మాత్రం ఎకరా రూ.4.5 కోట్లు చొప్పున కేటాయించడం ఏంటో అర్థం కావడం లేదు. సత్వా, కపిల్ రియల్ ఎస్టేట్ సంస్థలు 60 ఎకరాల్లో 2 కోట్ల చదరపు అడుగుల నిర్మాణాల ద్వారా ప్రతి నెలా అద్దెల రూపంలో రూ.80 కోట్లు చొప్పున ఏటా దాదాపు రూ.1,000 కోట్ల ఆదాయం పొందుతాయి. ఐటీ కంపెనీకి అధిక ధరకు కేటాయించి, రియల్ ఎస్టేట్ సంస్థకు చౌకగా కేటాయించడం వెనుక భారీ అవినీతి దాగి ఉందని అర్థమవుతుంది. భవనాలు నిర్మించి కోట్లల్లో అద్దెలు వసూలు చేసే రియల్ ఎస్టేట్ సంస్థలకు ప్రభుత్వం కారుచౌకగా భూములు కేటాయించడంపై అనుమానాలు కలుగుతున్నాయి. సత్వా డెవలపర్స్ కి ఎందుకన్ని రాయితీలు.సత్వా డెవలపర్స్ రూ.1,500 కోట్ల పెట్టుబడి పెట్టడం ద్వారా 25,000 మందికి ఉపాధి కల్పిస్తుందని చెబుతున్నారు. వాస్తవానికి ఇక్కడ సత్వా డెవలపర్స్ ఎవరికీ నేరుగా ఉపాధి కల్పించదు. ఈ వెంచర్లో ఏర్పాటు చేసే ఐటీ కంపెనీలు



మాత్రమే ఉపాధి కల్పిస్తాయి. సత్వా గ్రూపునకు ప్రభుత్వం సబ్సిడీ ధరతో భూమిని కేటాయించడమే కాకుండా ఏపీ ఐటీ, జీసీసీ పాలసీ 4.0 కింద పెట్టుబడి రాయితీ, విద్యుత్ సబ్సిడీ, ఎస్జీఎస్టీ మినహాయింపుల పేరుతో అనేక అదనపు రాయితీలు ఇస్తుంది. కేవలం ఐటీ పార్కును అభివృద్ధి చేసే రియల్ ఎస్టేట్ సంస్థకు ఐటీ పాలసీ, జీసీసీ పాలసీ కింద ఎలా రాయితీలను ఇస్తున్నారో ప్రభుత్వం చెప్పాలి. సత్వా అనేది పూర్తిగా రియల్ ఎస్టేట్ సంస్థ. దీనికి ముంబై, పూనే, బెంగళూరు ప్రాంతాల్లో వెంఛర్లున్నప్పటికీ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విధంగా రాయితీలు ఇచ్చిన దాఖలాలు లేవు.

మేం ప్రారంభించిన ఇనార్బిట్ మాల్ పూర్తికా వొచ్చింది వైయస్సార్సీపీ హయాంలో విశాఖలోని 17 ఎకరాల పోర్టు ల్యాండ్ లో రహేజా గ్రూప్ ఇనార్బిట్ మాల్ నిర్మిస్తుంది. 13 ఎకరాల్లో మాల్తో పాటు, నాలుగెకరాల్లో ఐటీ డెవలప్మెంట్ జరుగుతోంది. దీనికోసం నాటి మా వైయస్సార్సీపీ ప్రభుత్వం రహేజా గ్రూపు నుంచి రూ.133 కోట్లు అడ్వాన్సు లీజు పేమెంట్ తీసుకుని శంకుస్థాపనకు చేయించింది. 2023 ఆగస్టులో నిర్మాణం ప్రారంభిస్తే రెండేళ్లలోనే నిర్మాణం పూర్తి కావొచ్చే దశకు చేరుకుంది. ఇది మా ప్రభుత్వ నిజాయితీ. పెట్టుబడులు తీసుకొచ్చే విధానం, ఉద్యోగాలు కల్పించే ఒప్పందాలు ఇలా ఉంటాయి. ఇనార్బిట్ మాల్ అనేది లులు మాదిరిగా హైపర్ మార్కెట్ కూడా కాదు. ఇందులో అంతర్జాతీయ ప్రమాణాలతో బిగ్ స్క్రీన్ లు ఉన్నాయి. అల్లు అర్జున్కి చెందిన సంస్థ ఇప్పటికే లీజుకి తీసుకుంది.

# ప్రాథమిక దశల్లో నాణ్యమైన విద్యబోధన జరగాలి.

**జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్.**

**అరకులోయ పెన్ పవర్ 29:**అరకులోయ మండల కేంద్రం గుడ్ మార్నింగ్ రిసార్ట్స్ లీడర్ షిప్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ మంగళవారం అల్లూరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ ముఖ్యఅతిథిగా సందర్శించారు. అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడడం జరిగింది. ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ఉపాధ్యాయులందరూ వారి అనుభవాలను ఒక్కొక్కరు ప%శీ%చుకుంటూ పాఠశాలలో పిల్లలకి బోధించడంలో శులభమైన పద్ధతులు నేర్చుకొని పిల్లలకు అర్థమయ్యే విధంగా బోధన జరపాలని సూచనలు సలహాలు అందించారు. ఉపాధ్యాయులు పిల్లల విద్యా అభివృద్ధిలో అభివృద్ధిని సాధించాలని సూచించారు.విద్యార్థులకు ప్రాథమిక పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలని అసిస్టెంట్ కలెక్టర్ కె సాహిత్ అన్నారు. మంగళవారం ఎండపల్లి వలస ఏం ఆర్ ఎస్ పాఠశాల, కేజీబీవీ పాఠశాలల్లో జరిగిన టీచర్స్ లీడర్ షిప్ ట్రైనింగ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ప్రభుత్వ పాఠశాలలకు పెద్దగా వ్యత్యాసం లేదని చెప్పారు. 15 నుంచి 17 రాష్ట్రాల్లో ప్రభుత్వ పాఠశాలలు గిరిజన సంక్షేమ పాఠశాలలు సందర్శించడం జరిగిందన్నారు. తాను గతంలో హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్లో రెండు సంవత్సరాలు టీచర్ గా విధులు నిర్వహించానని చెప్పారు . ప్రతిచోట విద్యార్థుల అభ్యసన విధానం ఒకేలా ఉందని పేర్కొన్నారు. అనంతరం ఏంఆర్ఎస్ పాఠశాల, కేజీబీవీ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష పీ.ఓ స్వామి నాయుడు, స్టేట్ అబ్జర్వ్ ర్ శైలజ మండల విద్యా శాఖ అధికారి 1 వంతల త్రినాధ్ రావు జిల్లా ఏ ఎమ్ ఓ కె. భాస్కర్ రావు,200 మంది ఉపాధ్యాయులు, సమగ్ర శిక్ష సపోర్టింగ్ స్టాఫ్ ఐఈఆర్ పి లు బి.




అజయ్ కుమార్, కిరణ్ కుమార్, సి ఆర్ పి లు రమేష్, వాసు, శ్యామ్, మాణిక్యమ్మ, పద్మ, హేమ, కాంతారావు తదితరులు పాలొగొన్నారు.

# విద్యార్థినులకు స్వీయ రక్షణ మెలుకవలు నేర్పించేందుకు శిక్షణ

## ప్రత్యేకంగా మహిళ శిక్షకురాలను నియమించామన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,







**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జులై 29 :**విజయనగరం జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థినులకు స్వీయ రక్షణ మెళు కువలునేర్పించేందుకు ప్రత్యేకంగా ఒక మహిళా శిక్షకురాలిని నియమించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ జూలై 29న తెలిపారు. స్వీయ రక్షణ మెళుకవలు నేర్పిం చేందుకు శార్వాణి పోలీసు వెల్ఫేర్ ఆంగ్ల పాఠశాలలో నిర్వహించిన శిక్షణ శిబిరానికి జిల్లా ఎస్పీ హాజరై, శిక్షణను ప్రారంభించారు.

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – విద్యార్థినులపై జరిగే దాడులు, ఈవ్ టీజింగు, ఆకతాయిల వేధింపులు, లైంగిక దాడులను ప్రతిఘటించి, వారి దాడులను త్రిప్పి కొట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రతీ పాఠశాల, కళాశాలలోను చదువుతున్న విద్యార్థినులకు తమను తాము రక్షించుకొనేందుకు కొన్ని స్వీయ రక్షణ

టెక్నిక్స్ ను నేర్పాలని నిర్ణయించామన్నారు. ఇందులో భాగంగా ప్రత్యేకంగా రాధ అనే మహిళా శిక్షకురాలిని జిల్లా పోలీసుశాఖ నియమించిందన్నారు. ఈ శిక్షకురాలు పాఠశాలల్లోని వ్యాయామ ఉపాధ్యాయులకు సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ ను ముందుగా నేర్పించి, వారి సహకారంతో అన్ని పాఠశాలల్లోని విద్యార్థినులకు వాటిని నేర్పించే విధంగా చర్యలు చేపడు తున్నామన్నారు. ఈ తరహా శిక్షణతో విద్యార్థినుల్లో ఆత్మన్యూనత భావంను పోగొట్టి, తమను తాము రక్షించేందుకు

అవసరమైన ఆత్మ విశ్వాసం, ధైర్యం వస్తుందని, తద్వారా తమను రక్షించేందుకు ఎవరి కోసం వేచి చూడకుండా తామే వారిని ప్రతిఘటించి, రక్షించుకోవచ్చునన్నారు. ఈ శిక్షణ కోసం ఉపాధ్యాయులు కూడా ప్రాధాన్యతనివ్వాలని కోరారు. ప్రస్తుతం మహిళల రక్షణ కోసం జిల్లాలో ఐదు శక్తి టీమ్స్ పని చేస్తూ, విద్యార్థిను లు, మహిళలకు రక్షణగా నిలిచే చట్టాల

పట్ల, శక్తి (ఎస్.ఓ.ఎస్) యాప్ పట్ల, యాప్ వినియోగిస్తూ పోలీసుల సహాయంను ఏవిధంగా పొందవచ్చునో వివరిస్తున్నామ న్నారు. అంతేకాకుండా, పాఠశాలలు, కళాశాలల్లో చురుకుగా ఉన్న విద్యార్థినులు, ఉపాధ్యాయులతో శక్తి వారియర్ గ్రూపులను ఏర్పాటు చేస్తున్నామని, గ్రూపులో యాక్టివ్ గా ఉండే విద్యార్థిని లీడ్ వారియర్ గా నియమిస్తూ మహిళలు,విద్యార్థినులపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికడుతున్నామన్నారు. సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ ను నేర్పించేందుకు జిల్లా

వ్యాప్తంగా ప్రతీ మండలంలోని స్కూల్స్ ను, కాలేజ్ లను సందర్శించి, శిక్షణ ఇచ్చే విధంగా ప్రణాళికతో షెడ్యూల్ ను రూపొందించామన్నా రు. ఈ ప్రణాళికను అమలు చేయుటలో భాగంగా శార్వాణి పోలీసు



వెల్ఫేర్ పాఠశాలలో సెల్ఫ్ డిఫెన్సు టెక్నిక్ శిక్షణను ప్రారంభించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

ఈ శిక్షణ కార్యక్రమ ప్రారంభ వేడుకల్లో అదనపు ఎస్పీ పి. సౌమ్యలత, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారా వు, ఆర్ఐ ఎన్.గోపాలనాయుడు, పాఠశాల హెచ్.ఎం.సంధ్య, ఆర్.ఎస్.ఐలు ప్రసాదరావు, రామకృష్ణ, ఉపాధ్యాయులు,విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హెూంగార్డ్స్ సంక్షేమానికి ఉన్నతాధికారులతో

# చర్చించి, చర్యలు చేపడతాం

- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**క్రైమ్ బ్యూరో పెన్ పవర్ విజయనగరం జులై 29 :**విశాఖపట్నం రీజియన్ హెూంగార్డ్సు కమాండెంట్ గా ఇటీవల బాధ్యతుల చేపట్టిన ఎ.జోషి తొలిసారిగా జిల్లాకు విచ్చేసి, మర్యాద పూర్వకంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ గార్ని జిల్లా పోలీసు కార్యాలయంలో జూలై 29న కలిసి, పూల మొక్కను అందజేసారు. అనంతరం, హెూంగార్డ్సు సంక్షేమంకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తో చర్చించగా, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి, పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామ

న్నారు. అనంతరం, హెూంగార్డ్సు కమాండెంట్గా బాధ్యతలు చేపట్టిన ఎ.జోషికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ – విధి నిర్వహణలో హెూంగార్డ్సు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, బస్సు పాస్ ల జారీ, హెల్త్ పాలసీ వంటి అంశాలను

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి, హెూం గార్డ్సు సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపడతామన్నారు. హెూంగార్డుల వ్యక్తిగత ఆరోగ్యంపట్ల శ్రద్ధ పెట్టాలని, ప్రతీ రోజూ తమ శారీరక సామర్థ్యంను మెరుగుపర్చేందుకు యోగా, వాకింగు చేయాలన్నారు. ఆకస్మికంగా సంభవించే అనారోగ్య సమస్యలను అధిగమిం చేందుకు, అవసరమైన అత్యవసర వైద్యాన్ని

కార్పొరేట్ ఆసుపత్రిలో పొందేందుకు తప్పని సరిగా హెల్త్ పాలసీ తీసుకోవాలన్నారు. విశాఖ పట్నం రీజియన్ హెూంగార్డ్సు కమాండెంట్ ఎ.జోషి మాట్లాడుతూ – జిల్లా పోలీసుశాఖలో పని చేస్తున్న హెూంగార్డుతో సమావేశమై, విధి నిర్వహణలో హెూంగార్డులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను హెూంగార్డు కుటుంబాలకు వర్తింపజేయాలని, విధి నిర్వహణలో ఒక ప్రాంతం నుండి వేరే ప్రాంతానికి ప్రయాణించేందుకు బస్ పాస్ వంటి సౌకర్యాలను కల్పించే విధంగా చర్యలు

చేపట్టాలని కోరగా, ఉన్నతాధికారుల దృష్టిలోకి తీసుకొని వెళ్ళి, పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా హెూంగార్డ్సు నిర్వహించిన పరేడ్ ను కమాండెంట్ పరిశీలించారు. ఏక్సిస్ బ్యాంకు అమలు చేస్తున్న హెల్త్ ఇన్సూరెన్సును గురించి, కల్పిస్తున్న సౌకర్యాలను బ్యాంకు ఉద్యోగులు హెూంగార్డుకు వివరించారు.

ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టరు ఆర్.రమేష్ కుమార్, ఆర్ఎస్ఐ ముబారక్ అలీ, హెూంగార్డ్సు ఇన్చార్జ్ హెచ్సీలు రాజు, శ్రీనివాసరావు, హెూంగార్డు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, జూలై 29 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# ప్రీపెయిడ్ ఆటో టాక్సీ స్టాండ్ ప్రారంభం






**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం, జులై 29 :** విశాఖ నగర కమిషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మెజిస్ట్రేట్ డా. శంకబ్రత బాగ్చి, డివిజనల్ రైల్వే మేనేజర్, .లోహిత్ బోర్హ్వా ఐ.ఆర్.టి.ఎస్ గార్లు కలసి , దువ్వాడ రైల్వే స్టేషన్ వద్ద , నూతనంగా ఏర్పాటు చేయబడిన ఆటో టాక్సీ స్టాండ్ ను ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ప్రారంభోత్సవం అనంతరం వక్తలు మాట్లాడుచు రైల్వే ప్రయాణీకుల భద్రత మరియు సౌకర్య వంతమైన, నిర్ణీత ధరలతో వారి గమ్యానికి చెరవేయడమే లక్ష్యంగా 24 %శ% 7 పర్యవేక్ష ణలో , ఆటో స్టాండ్ లో ఔటవలకు అమర్చిన జిపిఎస్ అనుసనదానం ద్వారా ప్రయాణీకుల భద్రతను పర్యవేక్షించే విదంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పినారు. అంతేకాక ఆటో స్టాండ్ ఏర్పాటు చేసిన సి సి కెమెరాల ద్వారా ప్రయాణీ కులకు పూర్తి భద్రత అందించనున్నట్లు తెలియపరిచారు. ఆటో టాక్సీ స్టాండ్ ఏర్పాటుకు సహకరించినటువంటి దాతలు, కంటైనర్ రేమోడలింగ్ కి సహకరించిన తాండవ లక్ష్మీ ఇంజనీరింగ్ అధినేత శరత్ గారిని, %జజ% కామెరాలు అందించిన సినర్జీస్ కంపెనీ ఆనంద్ గారిని, ఆటో లకి జిపిఎస్ సౌకర్యం అందించిన చాలమాజీ ప్రాజెక్ట్స్ అధినేత విశ్వేశ్వర రావుని, తిరుమల స్టీల్ ఎంటర్ప్రైస్ అదినేత రాంజీ గార్లు ను , డా. శంకబ్రత బాగ్చి, మరియు లోహిత్ బోర్హ్వా ఐ.ఆర్.టి.ఎస్ గార్లు సత్కరించి , వారి యొక్క సేవ తత్పరతను కొనియాడారు . ఈ కార్యక్రమంలో డి.మేరీ ప్రశాంతి,ఐ.పి.ఎస్., డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, లా అండ్ ఆర్డర్ జోన్ %–××%, కె. ప్రవీణ్ కుమార్, ఎ డి సి సి ( ట్రాఫిక్ ) విశాఖపట్నం, వై.శ్రీనివాసరావు , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, సౌత్ సబ్ డివిజన్, విశాఖపట్నం మరియు దువ్వాడ స్టేషన్ హౌస్ ఆఫీసర్,. కే..మల్లేశ్వర రావు, వారి సిబ్బంది మరియు రైల్వే పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## సింహాచలం పుణ్యక్షేత్రంలో శ్రీ స్వామివారి గరుడ సేవ





**సింహాచలం, పెన్ పవర్, జూలై 29 :** ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం

శ్రీ వరాహాలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానంలో

శ్రీ స్వామివారి గరుడ సేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# వరి నాట్లు వేస్తున్న రైతులు లైన్ సోయింగ్ (వరుస క్రమ పద్ధతి) విధానంను అలవర్చుకోవాలి





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 29:**వరి నాట్లు వేస్తున్న రైతులు లైన్ సోయింగ్ విధానంను అలవర్చుకోవాలని రింతాడ ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్ రైతులకు సూచించారు. దీన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతు సాధికారత సంస్థ క్షేత్రస్థాయి సిబ్బంది ప్రకృతి వ్యవసాయం సాగుపై అవగాహన కనిపించడంతో స్ఫూర్తిని పొంది సాంప్రదాయ పద్ధతిలో సాగు చేస్తున్న కుటుంబీకులను చైతన్యం చేసి ప్రకృతి సాగు చేస్తున్నామన్నారు.వరి నాట్లుకు ముందు వరి నారును చిగుర్లను తుంచి వేసి తరువాత ఆవు పేడ,ఆవు మూత్రం,సున్నంతో సహజంగా తయారు చేసుకున్న బీజామృతంతో వరి నారును బీజామృతంలో 15 నిమిషాలు నానబెట్టి వరి నారు వేరును శుద్ధి చేసుకుని నాట్లు వేయడం జరిగిందన్నారు.ఈ విధానంలో చీడపీడల తాకిడి తక్కువగా ఉండటంతో పెట్టుబడులు తగ్గడమే కాకుండా అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉంది. రైతులు ఈ విధానంలో సాగుకు చేయడం మేలు.మన దేశంలో అధిక విస్తీరణంలో సాగయ్యే పంట వరి.ఈ పంటను సాగు చెయ్యడానికి మాత్రం అధిక మొత్తంలో నీరు , పోషకాలు అవసరం. అయితే సాధారణంగా ఖరీఫ్ వరికి చీడపీడల సమస్య అధికంగా ఉంటుంది. వీటిని అరికట్టేందుకు అధిక మొత్తంలో ఖర్చు చేయాల్సి ఉంటుంది. మరోవైపు పెరిగిన ఎరువులు, కూలీ ఖర్చులతో రైతుకు వరిసాగు భారంగా మారింది.దీనికి తోడు ప్రకృతి వైపరిత్యాల కారణంగా ప్రతి ఏటా వరి పంటలో నస్టాలను చవిచూడాల్సి వస్తోంది. ఈ సమస్యలనుండి గట్టెక్కేందుకు ప్రకృతి విధానంలో లైన్ సోయింగ్ వరిసాగును కూటమి ప్రభుత్వం మరియు అధికారులు ప్రోత్సహించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొంటున్నారు



ప్రకృతి సాధికారిక సంస్థ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా విశాఖ ఎంపీ శ్రీ భరత్ జన్మదిన వేడుకలు







**ముఖ్యఅతిథిగా పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు**

**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 29 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం. శ్రీ భరత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పాల్గొని, కేక్ కట్ చేసి, పార్టీ శ్రేణులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ భరత్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్లు బొమ్మిడి రమణ, శరగడం రాజశేఖర్ మరియు టీడీపీ నాయకులు నారిపిన్ని సత్తిరాజు, బొడ్డేటి విజయ్, దాడి రమేష్ నాయుడు, కంపర ఆనంద్, బంగారు తులసిరామ్, పెంటకోట అజయ్, యలమంచిలి ప్రసాద్, ఆయతంశెట్టి గోపాలకృష్ణ వై.తిరుమలరావు, పెప్సీ రమణ, నరవ అనూష, శరగడం అరుణ్ కుమార్, పట్నాల అరుణ్ కుమార్, కానక కుమార్, కొల్లి అప్పారావు, కొండ, అలజంగి శ్రీను, ఇందు, సూర్యకళ, తుంపల ముత్యాలు, పిడుగు మంగలక్ష్మి పాల్గొన్నారులి.

# నేత్రపర్వంగా శ్రీ స్వామివారి సహస్రనామార్చన





**సింహాచలం, పెన్ పవర్, జూలై 29 :** దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం

శ్రీ వరాహాలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానంలో అందు శ్రీ స్వామివారి సహస్రనామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపం లో అధిష్టింపజేశారు. సహస్రనామార్చనలో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. తదుపరి స్వామివారి అంతరాలయ దర్శనమునకు అనుమతించారు.

# ఈసారైనా తప్పకుండా న్యాయం చేయాలని విజ్ఞప్తి





**క్యాబినెట్ సమావేశం తర్వాత తీపి కబురు అందిస్తామని భరోసా**

**జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపుల్లో విశాఖకు ప్రాధాన్యం**

**హౌసింగ్ సొసైటీకి అభినందనలు**

**రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 29 :** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపుల్లో విశాఖ కు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ భరోసా అందించారు. విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ కమిటీ నాయకులు ఓ హొటల్ లో ఆయనతో భేటీ అయ్యారు. 20 ఏళ్ల పైబడిన జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యలను కూలం కుశంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే క్యాబినేట్ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్లు, హెల్త్ ఇన్సూరెన్స్ లు, ఇతరత్రా సమస్యలన్నింటిపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంటామన్నా రు. పాత్రికేయ మిత్రులందరికీ తీపి కబురు అందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామ న్నారు. విశాఖలో అక్రిడేషన్ జర్నలిస్టులంతా సొసైటీగా ఏర్పడ్డం అభినందనీయమన్నారు. సొసైటీ అధ్యక్షులు బి.రవికాంత్ మాట్లాడుతూ విశాఖలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం 20 ఏళుగా కలగా మిగిలిపోయిందన్నారు. ఈ ప్రభుత్వంలోనైనా తమ ఆశలు నెరవేర్చాలని విన్నవించారు. గౌరవాధ్యక్షులు జి.జనార్ధనరావు మాట్లాడుతూ 30 ఏళ్ల పైబడిన సీనియారిటీ ఉన్న తమలాంటి వారికి కూడా ఇప్పటికీ ఇళ్ల స్థలం లేదని చెప్పారు. విశాఖలో ఇళ్ల స్థలాల మంజూరు ఏళ్ల తరబడి జరగలేదన్నారు. ఈసారైనా తప్పకుండా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ జాయింట్ సెక్రటరీ ఎం.చిట్టిబాబు, ట్రెజరర్ ఎ.శరత్ కుమార్, ప్రత్యేక ఆహ్వానితులు యర్రా నాగేశ్వరరావు,పవన్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ భూకేటాయింపుల్లో భారీ భూకుంభకోణం

**విశాఖపట్నం: పెన్ పవర్, జూలై 29 :** విశాఖపట్నంలో అత్యంత ఖరీదైన భూములను సీఎం చంద్రబాబు తన బినామీలకు కట్టబెట్టడం వెనుక అతిపెద్ద భూకుంభకోణం ఉందని వైయస్ఆర్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కెకె రాజు మండిపడ్డారు. విశాఖపట్నం నగరపార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ వేల కోట్ల రూపాయల విలువైన భూములను కారుచౌకగా పలు ప్రైవేటు సంస్థలకు అప్పగించడం వెనుక ఆయా సంస్థలతో చంద్రబాబుకు ఉన్న లాలూచీ బయటపడుతోందని అన్నారు. తక్షణం ఈ భూకేటాయింపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిని పక్కకుపెట్టి, ఈ ప్రాంతంలోని విలువైన ప్రభుత్వ భూములు కాజేసే రాబందుల్లా ప్రభుత్వ పెద్దలు మారిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి సర్కార్ భూదోపిడీపై ఉత్తరాంధ్ర ఉద్యమించే పరిస్థితిని తీసుకువస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమన్నారంటే...

ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఉన్న వేలాది కోట్ల విలువైన భూముల్ని చంద్రబాబు తనవారికి అప్పనంగా ధారాదత్తం చేసే పనిలో ఉన్నారు. అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి మీద వివక్ష చూపిస్తూ ఇక్కడి విలువైన భూములను చంద్రబాబు తన వారికి అప్పనంగా ధారాదత్తం చేసేస్తున్నాడు. విశాఖపట్నం అభివృద్ధి మీద దృష్టిసారిస్తే అమరావతి భూములకి విలువుండదనే ఆలోచనతో దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం విషయంలో కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. అమరావతిలో రియల్ ఎస్టేట్ ని డెవలప్ చేసుకోవడంలో భాగంగా విశాఖ అభివృద్ధిని గాలికొదిలేశారు.

**లులు మీద చంద్రబాబుకి ఎందుకంత ప్రేమ?**

లులు మాల్ మీద చంద్రబాబు అవ్యాజమైన ప్రేమను కనబరుస్తున్నారు. విశాఖలో రూ.3 వేల కోట్ల విలువైన 13.74 ఎకరాల భూములను 99 ఏళ్లకు చదరపు అడుగు రూపాయిన్నరకే కట్టబెట్టడం వెనుక భారీ అవినీతి దాగి ఉంది. లులూ వంటి మాల్ ఏర్పాటైతే స్థానిక యువతకు వచ్చే ఉద్యోగాలెన్ని, వారి జీతాలు ఎంతుంటాయనేది కనీస అవగాహన లేకుండానే ఇచ్చారని అనుకోవడానికి లేదు. అయినా వేల కోట్ల విలువైన భూములు ధారాదత్తం చేస్తున్నారంటే ఏదో ప్రతిఫలం ఆశించి చేస్తున్నట్టు స్పష్టంగా అర్థమవుతుంది. లులుకు కేటాయించిన 13.74 ఎకరాలకు దాదాపు 40 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు చేయొచ్చు. ఆర్కే బీచ్ ఏరియా దేశంలోనే విలువైన ప్రాంతం. ఇక్కడ చదరపు అడుగు రూ.14వేలకు పైమాటే. ఈ లెక్కన 40 లక్షల చదరపు అడుగుల్లో నిర్మించే ప్రాజెక్టు విలువ రూ.5,200 కోట్లకు పైమాటే. ఈ 13.50 ఎకరాల్లో అద్భుతంగా నిర్మాణం చేపట్టినా దాని విలువ రూ.1200 కోట్లకు మించదు. ఈ లెక్కన ప్రభుత్వానికి ఏకంగా రూ. 4వేల కోట్లకుపైగానే సంపద సృష్టించగల ఆస్తిని అప్పనంగా చదరపు అడుగు రూపాయిన్నరకే అప్పగించడం విస్మయం కలిగిస్తోంది. 2024 కూటమి ప్రభుత్వం కొలువుదీరాక విజయవాడ నడిబొడ్డున అత్యంత విలువైన ఆర్టీసీకి చెందిన 4 ఎకరాలకుపైగా వందల కోట్ల విలువైన స్థలాన్ని లులు మాల్‌కి కేటాయించారు. ఫొటోలు చూస్తే చంద్రబాబుతో లులు మాల్ యజమానికి ఉన్న సాన్నిహిత్యం ఏంటో అర్థం అవుతోంది. ఆ సాన్నిహిత్యంతోనే రాష్ట్రానికి ఏ ప్రయోజనం చేకూర్చని మాల్‌కి రాష్ట్రంలోని విలువైన భూములను అప్పనంగా పప్పు బెల్లాల్లా కట్టబెట్టేస్తున్నారు. ఖచ్చితంగా ఈ ఒప్పందాల వెనుక క్విడ్ ప్రోకో ఉంది.

## పంటల బీమాపై మాట్లాడే హక్కు టీడీపీకి లేదు

- **వైయస్ఆర్‌సీపీ వ్యవసాయ విభాగం అధ్యక్షుడు, ఏపీ అగ్రికల్చర్ మిషన్ మాజీ వైస్ ఛైర్మన్ ఎం.వి.ఎస్.నాగిరెడ్డి ఫైర్**

**తాడేపల్లి:** రైతులను నిండా ముంచిన చంద్రబాబుగారి ప్రభుత్వం మాపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని వైయస్ఆర్‌సీపీ వ్యవసాయ విభాగం అధ్యక్షుడు, ఏపీ అగ్రికల్చర్ మిషన్ మాజీ వైస్ ఛైర్మన్ ఎం.వి.ఎస్.నాగిరెడ్డి ఫైర్ అయ్యారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రైతులకు పంటల బీమాపై ఇవాళ లోక్‌సభలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటనలో పూర్తి వివరాల్లేవు. దాన్ని పట్టుకుని వాస్తవాలు తెలుసుకోకుండా టీడీపీ విష ప్రచారం చేస్తోంది.

రైతులకు ఉచిత పంటల బీమాను అందించిన ఘనత వైయస్ఆర్‌సీపీదే.

రైతులను ఆదుకోవడానికి పంటల బీమాకోసం సొంతంగా ఇన్సూరెన్స్ కంపెనీ ఏర్పాటుకు వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం ప్రయత్నం చేసింది.

అలా చేస్తే ఫసల్ బీమా ఇవ్వబోమన్న అప్పటి కేంద్ర ప్రభుత్వ అధికారులు చెప్పారు.

కేంద్రం వాటా లేకుండానే రెండేళ్ల పాటు సమర్థవంతంగా వైయస్.జగన్ ప్రభుత్వం అమలు చేసింది.

2014–19 మధ్య రైతులే పంటల బీమా ప్రీమియంను కట్టుకోవాలి. అప్పుడు ఇన్సూరెన్స్ పరిధిలో 30.85 లక్షల మంది మాత్రమే ఉన్నారు. ఆ ఐదేళ్లలో రైతులకు చెల్లించింది కేవలం రూ.3,411.2 కోట్లు మాత్రమే.

2019–23 మధ్య ఉచిత పంటల బీమా పరిధిలోకి 54.55 లక్షల మంది రైతులు, బీమా కింద రూ.7,802.5 కోట్లు చెల్లింపు. ప్రీమియం భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించింది.

రైతులకు మెరుగైన లబ్ధి చేకూరడంపై నాటి వైయస్.జగన్ ప్రభుత్వం చేపట్టిన విధానాలపై నాటి కేంద్రం మళ్లీ ఆసక్తి చూపింది.

ఫసల్ బీమా యోజను వైయస్సార్ పంటల బీమాలో మిళితం చేయాలని కేంద్రం ప్రతిపాదించింది. ఆమేరకు గత ముఖ్యమంత్రి వైయస్.జగన్‌తో కేంద్ర వ్యవసాయశాఖ అధికారులు మంతనాలు జరిపారు.

కేంద్ర ప్రభుత్వ సూచనతో వైయస్సార్ ఉచిత పంటపల బీమాలో ఫసల్ బీమా యోజనను మిళితం చేశాం.

ఈమేరకు అప్పటి సీఎం జగన్‌గారితో ఆనాటి కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.

జులై 12, 2022న పీఐబీ ప్రకటనే దీనికి నిదర్శనం.

ఈరోజు లోక్‌సభలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటనలో పంటల బీమా విషయంలో కేంద్ర ప్రభుత్వం, వైయస్ఆర్‌సీపీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంమీద ఏం జరిగిందన్నదానిపై పూర్తి వివరాల్లేవు.

పూర్తివివరాలు లేకపోవడంతో దాన్ని పట్టుకుని ఎల్లోమీడియా తప్పుడు ప్రకటనలు, విష ప్రచారాలు చేస్తోంది.

చంద్రబాబు గారు మళ్లీ సీఎం అయిన తర్వాత ఉచిత పంటల బీమాకు ఎగనామం పెట్టారు.

2023–24 ఏడాదికి ఇన్సూరెన్స్ ప్రీమియంను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించలేదు.

2024లో జూన్‌లో చెల్లించాల్సిన ప్రీమియం డబ్బును చెల్లించకుండా చంద్రబాబు ఎగ్గొట్టారు. తద్వారా లక్షలాది రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. రైతులు దాదాపుగా రూ.1,385 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బును నష్టపోయారు.

ఉచిత పంటల బీమాను ఎగ్గొట్టి చంద్రబాబు రైతుల పొట్టకొట్టారు.

ఇప్పుడు బీమాకు మళ్లీ రైతుల నుంచే డబ్బు వసూలు చేస్తున్నారు.

పంటల బీమా వర్తించక లక్షల మంది రైతుల అగచాట్లు పడుతున్నారు.

ఎన్నికల వాగ్దానం ప్రకారం గత ఏడాది రైతు భరోసాను చంద్రబాబుగారు ఎగ్గొట్టారు రూ.20 వేల ఇస్తానన్న మాట నిలుపుకోలేదు.

ఈ ఏడాది సీజన్ మొదలై చాలా కాలం అయినా రైతు భరోసా ఇవ్వవలేదు.

జూన్ 21న ఇస్తానన్నారు, ఇప్పటికీ అతీ గతీలేదు

మా హయాంలో ఐదేళ్లలో 53.58 లక్షల మంది రైతులకు రైతు భరోసాను సమయానికే అందించాం. మొత్తంగా రూ.34,228 కోట్లు రైతులకు అందించాం.

ఈ ప్రభుత్వంలో మొదట ఏడాది పూర్తిగా ఎగ్గొట్టారు.

ఇప్పుడు లబ్ధిదారుల సంఖ్యలోనూ కోత పెడుతున్నారు.

అదికూడా ఎప్పుడు ఇస్తారో తెలియదు.

రైతులకు ఇంత అన్యాయంచేసి మాపై తప్పుడు ప్రచారాలు అత్యంత హేయం.

## వి సి బి చైర్మన్ గా జెవి సత్యనారాయణమూర్తి ఎన్నిక హర్షనీయం.

**విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ సేవలు మరింత పురాభివృద్ధినిసాధిస్తాయి.**

**సిపిఐ మండల కార్యదర్శి పోతురాజు, సర్పంచ్ రాజబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు రహిమాన్, రమణ.**

**చింతపల్లి పెన్ పవర్ జూలై 29**



విశాఖ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన చైర్మన్ గా జెవి సత్యనారాయణమూర్తి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షనీయమని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు, అంజలి శనివారం సర్పంచ్ పేట్ల రాజబాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు షేక్ రహిమాన్ (బుజ్జి), మాజీ సర్పంచ్ గంజారి రమణ అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అలుపెరుగని ధీరుడు, పోరాట యోధుడు, సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి విశాఖపట్నం కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కు చైర్మన్ కావడం సంతోషకరమన్నారు. ప్రతినిత్యం శ్రమించే వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి సత్యనారాయణమూర్తి అని ఆయన ఆధ్వర్యంలో బ్యాంక్ సేవలు మరింత పురోభివృద్ధి సాధిస్తాయని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అన్నా క్యాంటీన్‌కు లక్ష విరాళం అందించిన దాతలు

**భట్టిప్రోలు, పెన్ పవర్ జులై, 29**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్న క్యాంటీన్ ల నిర్వహణకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. భట్టిప్రోలు మండలంలోని ఐలవరం గ్రామానికి చెందిన మాచర్ల శివ భాస్కరరావు అన్నా క్యాంటీన్ల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వానికి లక్ష రూపాయలు నగదు చెక్కును ఎమ్మెల్యేకు ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాచర్ల నాగరాజు, దీపాల శివప్రసాద్, వామనపల్లి కోటేశ్వరరావు పలువురు గ్రామస్తులున్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ

## విధ్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్
## ప్రైవేటుకు ధీటుగా మరింత నాణ్యమైన విద్యను అందిస్తాం
## పీ4 పథకం అంటే బడుగులకు గొడుగు వంటిదే

**పెన్ పవర్, జులై 29, అద్దంకి**








ప్రైవేటు పాఠశాల ల కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అన్ని విభాగాల్లోనూ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తుందని విధ్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలోని కొరిశపాడు మండలంలోని తిమ్మనపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సుమారు 131 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో పాటు విద్యార్థులతోనూ మంత్రి మాట్లాడారు. పుస్తకాలు, యూనిఫాంతో పాటు మధ్యాహ్న భోజనం నాణ్యతపై పలువురిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సంబంధించి ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నాయా అంటూ విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలకు ప్రహరీ గోడతో పాటు పాత భవనం స్థానంలో కొత్తది కావాలంటూ కొందరు మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. వీటిపై మంత్రి గొట్టిపాటి సానుకూలంగా స్పందించారు. ప్రహరీ గోడతో పాటు పాఠశాలకు నూతన భవనాన్నిఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పాఠశాల వరకు తారు రోడ్డు వేయిస్తామని చెప్పారు. అనంతరం గ్రామ స్థాయిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను మంత్రి సమీక్షించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూస్తున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. పోటీతత్వంతో కూడిన నాణ్యమైన విద్యను అందించేలా, మంచి వాతావరణం ఉండేలా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పిస్తున్నామని వెల్లడించారు. దూర ప్రాంత విద్యార్థులు డ్రాప్ అవుట్స్ కాకుండా సైకిళ్లను అందిస్తున్నామని తెలిపారు. పేరెంట్స్, టీచర్స్ కమిటీ కూడా పాఠశాల పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలన్నారు. అదే విధంగా గ్రామ పెద్దలు కూడా అప్పుడప్పుడూ పాఠశాలలకు వచ్చి మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. పీ4 పథకం ద్వారా సమాజంలో సమూల మార్పుల వస్తాయని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా అభిప్రాయం వ్యక్తం చేశారు. అట్టడుగు వర్గాల వారికి, ఆర్థిక బలహీనులకు సహాయం చేసేందుకు ఉన్నత వర్గాల వారు, స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందించిన కేసీ పుల్లయ్య ఫౌండేషన్ నిర్వాహకులను, అసిస్ట్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

### ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తాం

గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గ్రామాలపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయరాణి తో కలిసి కొరిశపాడు మండలంలోని తిమ్మనపాలెం గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమీక్ష నిర్వహించారు. పునరావాస కాలనీలలో పెండింగ్ లో ఉన్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మణికేశ్వరం ఎస్సీ కాలనీల నివేశ స్థలాల కేటాయింపు ప్రక్రియ గురించి ఆరా తీశారు. భూములు ఇచ్చిన రైతులకు మార్కెట్ ధర ప్రకారం నష్ట పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటీవల రూ. 13 కోట్ల నిధులు మంజూరు చేసిన విషయాన్ని కేటాయింపులు చేశామని పనులు ప్రారంభించాలని యస్.డి.సి ను ఆదేశించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గ్రామాల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.


# బాపట్ల ప్రగతి..! సిఎస్‌కు వినతి..!!

## రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్‌ను కలిసిన బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 29:**

బాపట్ల ప్రాంతంలో ఎకో టూరిజం అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ ను కలసి విన్నవించినట్లు బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలిపారు. బాపట్ల పర్యటనకు వచ్చిన విజయానంద్ ను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ బాపట్ల కలెక్టరేట్ లో కలుసుకున్నారు. వివిధ అంశాలపై సిఎస్ తో చర్చించారు. బాపట్ల ప్రగతికి తీసుకోవాల్సిన అంశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బాపట్ల అభివృద్ధి ప్రణాళికకు సంబంధించి ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. వ్యవసాయ రంగంలో ఎత్తిపోతల పథకాల ఆవశ్యకతను సీఎస్ కు వివరించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని పలుచోట్ల ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు విషయాన్ని సిఎస్ తో చర్చించినట్లు తెలిపారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న బాపట్ల సూర్యలంకను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు అవసరమైన సహకారాన్ని అందజేయాలని సిఎస్ ను కోరినట్లు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ విలేకరులకు తెలిపారు. పాండురంగపురం నుండి ఓడరేవు వరకు అభివృద్ధి చెందే అవకాశాలపై ప్రధాన దృష్టి సారించాలని కోరినట్లు నరేంద్ర వర్మ తెలిపారు. ఇదే సందర్భంలో ఎత్తిపోతల పథకాలకు అవసరమైన ట్రాన్స్ ఫార్మర్ల విషయంలో స్పందించాలని కోరారు. వ్యవసాయ రంగంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా అవసరమైన సహకారాన్ని అందించాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కోరారు. బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలంలోని కట్టావాద రైతుల ఆందోళనను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సిఎస్ దృష్టికి తీసుకెళ్లారు. ట్రాన్స్ ఫార్మర్ లేకపోవడంతో అక్కడి రైతుల ఆందోళనను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సముద్ర తీర ప్రాంత గ్రామాల్లో 800 ఎకరాలకు సాగునీరు అందించే కట్టవాద వంటకాలువకు అవసరమైన విద్యుత్ ను అందించేందుకు సహకరించాలని కోరారు. అటవీ శాఖ సంరక్షణలో ఉన్న భూమిని పర్యాటక శాఖకు కేటాయించాలని కోరారు. దీనివల్ల బాపట్ల సూర్యలంక పర్యాటక కేంద్రం అద్భుతంగా ఆవిష్కృతమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే సూర్యలంక అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున స్పందించిందని తెలిపారు. 97 కోట్ల రూపాయల మేర ఈ ప్రాంత అభివృద్ధికి కేటాయించినట్లు వెల్లడించారు. సూర్యలంక తీరం మరింత అభివృద్ధి చెందే పుష్కలమైన అవకాశాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని ఈ తీరాన్ని ఒక అద్భుతమైన మణిహారంగా తీర్చిదిద్దవచ్చని అన్నారు. తాను చేసిన ప్రతిపాదనలపై సిఎస్ విజయానంద్ సానుకూలంగా స్పందించారని అన్నారు. భవిష్యత్తులో తన ప్రతిపాదనలు అన్ని అమలు జరిగే అవకాశం ఉందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



# ఆటో కార్మికులు సంఘటితంగా పోరాడాలి

**భట్టిప్రోలు, పెన్ పవర్ జూలై, 29:**





మోటారు వాహన డ్రైవర్ల పై పెను భారాలను మోపేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ చట్టానికి వ్యతిరేకంగా ఆటో కార్మికులు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు పిలుపునిచ్చారు. భట్టిప్రోలు మెయిన్ బస్టాండ్ వద్ద శ్రీ లక్ష్మి గణపతి ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ (ఏఐటియుసి) నూతనంగా నిర్మించిన యూనియన్ జండా దిమ్మె ఆవిష్కరణ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు యూనియన్ అధ్యక్షులు కట్టా వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. నాగాంజనేయులు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కేంద్రాలు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులపై తనుభారాలను మోపుతూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని ఆయన ఆరోపించారు. గతంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఆటోలను కొనుగోలు చేసుకునేందుకు సబ్సిడీ ద్వారా రుణాలు మంజూరు చేయటం జరిగేదని గత ఆరు సంవత్సరాలు గా ఆయా కార్పొరేషన్ ద్వారా ఎలాంటి రుణాలను మంజూరు చేయకపోవుట పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ ట్రావెల్స్ వారు బస్సులు కొనుగోలు చేసుకునేందుకు 95శాతం రుణాలను మంజూరు చేస్తున్న పాలక ప్రభుత్వాలు ఆటో కార్మికులకు రుణాలు మంజూరు చేయకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రానున్న రోజుల్లో ఆటో కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని నాగాంజనేయులు కోరారు. ఏఐటీయూసీ రేపల్లె ఏరియా గౌరవ అధ్యక్షులు గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే ఆటో డ్రైవర్లకు వ్యక్తిగత ప్రమాద చంద్రన్న బీమా పాలసీని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతామని, డ్రైవర్ కుటుంబ సభ్యులకు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ 25 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడిచిపోయినప్పటికీ హామీలను అమలు చేయకుండా కార్మికులను మోసం చేసిందని ఆయన విమర్శించారు. ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని బాలాజీ డిమాండ్ చేశారు. తొలుత ఏఐటియుసి పతాకాన్ని కట్టా సుబ్బారావు ఆవిష్కరించారు. ఈ సభలో ఏఐటియుసి వేమూరు నియోజకవర్గ అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు, ఆటో యూనియన్ నాయకులు నాగూర్ మీరా, జగన్నాథం వెంకటేశ్వరరావు, పీటర్ పాల్, కట్టా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్‌లో అక్రమాలపై లైఫ్ మెంబర్ ఫిర్యాదు

## కొండిశెట్టి సురేష్ బాబు.

**పెన్ పవర్, గుంటూరు, జులై. 29.**







ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కృష్ణా జిల్లా శాఖలో జరిగిన అనేక అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ఇంచార్జి కలెక్టర్ గీతాంజలి శర్మకు గుడివాడ వాస్తవ్యులు మరియు రెడ్‌క్రాస్ లైఫ్ మెంబర్ కొండిశెట్టి సురేష్ బాబు అర్జీ సమర్పించారు. 2022 నుంచి 2025 మార్చి వరకు జిల్లాశాఖలో జరిగే అన్ని లావాదేవీలు, జమలు, ఖర్చులు, జీతభత్యాలు ఒక్కటే ఖాతా ద్వారా నిర్వహించడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దాతల సహాయాలు, సభ్యుల నమోదు వంటి అంశాలు స్పష్టమైన విధానాల ప్రకారం జరగాల్సిన సమయంలో అవి నిబంధనలకు విరుద్ధంగా, అసంబద్ధంగా నిర్వహించబడ్డాయని ఆరోపించారు. ఇప్పటికే జిల్లా అధికారులకు సమాచారం అందించినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు. కొంతమంది ఉన్నతాధికారులు అండదండలతోనే ఈ లోపాలు కొనసాగుతున్నాయని పలువురు లైఫ్ సభ్యుల అభిప్రాయంగా ఉందని వెల్లడించారు. డాక్టర్ పట్టాభి రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఖాతాను జిల్లా ప్రధాన ఖాతాలో విలీనం చేయడం ద్వారా ఆర్థిక విషయాలలో మిస్మేనేజ్మెంట్ పెరిగిందని, దాంతో నష్టాలను చూపిస్తూ బ్లడ్ బ్యాంకును మూసివేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం ఉందన్నారు. ఇది ప్రజల ఆరోగ్య హక్కును తీవ్రంగా హరించడమేనని పేర్కొన్నారు. అంతేకాక, రెడ్‌క్రాస్ జనరల్ బాడీ మీటింగ్‌లో పాల్గొనాల్సిన సభ్యులను ప్రలోభపెట్టే ప్రయత్నాలపై కూడా గతంలో పత్రికల్లో వార్తలు వచ్చినప్పటికీ ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జరగాల్సిన జనరల్ బాడీ మీటింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేసి, సంపూర్ణ స్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య విలువలకు భంగం కలగకుండా, పారదర్శక పరిపాలనకు న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన వినతిలో స్పష్టంగా పేర్కొన్నారు.

## ఆర్‌విఎస్‌సివిఎస్ హై స్కూల్‌లో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డా.సి.నారాయణరెడ్డి జయంతి కార్యక్రమం



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 29 :**

చిలకలూరిపేట: పట్టణంలోని ఆర్ వి ఎస్ సి వి ఎస్ హై స్కూల్ లో సోమవారం జనవిజ్ఞానవేదిక మరియు లాలూ దాదా సాహెబ్ సేవాసమితి ఆధ్వర్యంలో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డా.సి.నారాయణరెడ్డి జయంతి కార్యక్రమం జరిగింది. పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు తంగళ్ళ సుధాకర హరిప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీ విమర్శకులు డా.పీవీ.సుబ్బారావు పాల్గొని మాట్లాడారు. నారాయణరెడ్డి రాసిన కావ్యలగురించి ఆయన వివరించారు. ఆయనరాసిన గజళ్ళు, ప్రపంచ పదులు పాడి వినిపించారు. బాలసాహితీవేత్త జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డా దార్ల బుజ్జిబాబు మాట్లాడుతూ సి.నారాయణరెడ్డి 3వేలకు పైగా సినిమా పాటలు రాశారన్నారు. బాలగేయలు కూడా అనేకం రాశారన్నారు. తెలుగుజాతి మనది, భారత మాతకు జేజేలు వంటి దేశభక్తి పాటలు రాసి పిల్లల కు దేశభక్తి ఉద్బోధించారు. తొలుత సి.నారాయణ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇందులో భాగంగా పాఠశాల గ్రంథాలయానికి 3వేల రూపాయల విలువైన బాలసాహిత్య గ్రంథాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో లాలూ దాదా సాహెబ్ సేవాసమితి అధ్యక్షులు షేక్ సిద్ధాంతి కరిముల్లా, ఆర్యవైశ్య కళ్యాణ మంటపం ప్రధాన కార్యదర్శి చేవూరి కృష్ణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకారణాల నిర్ధారణ



**భట్టిప్రోలు, పెన్ పవర్ జూలై, 29**

సమగ్ర శిక్ష,కృత్రిమ అవయవాల తయారీ కేంద్రం(అలంకో) సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల ఉపకారణాల నిర్ధారణ శిబిరం ఎంపీపీ ఎస్ బి ఎఫ్ ఎస్ కొల్లూరు నందు ఈనెల 31వ తేదీ గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించబడుతుందని మండల విద్యాశాఖ అధికారి నీలం దేవరాజ్ మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల లో 18 సంవత్సరాలు లోపు వయసు గల విద్యార్థులు ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్,సదరం సర్టిఫికెట్,కాస్ట్ సర్టిఫికెట్,రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని ఈ శిబిరమునకు హాజరు కావాలని వి.జ్ఞాన జ్యోతి మండల విద్యాశాఖ అధికారి (కొల్లూరు) తెలియజేశారన్నారు. భట్టిప్రోలు, కొల్లూరు,వేమూరు, అమృతలూరు,చుండూరు మండలాల లో గల ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# చేయిచేయి కలుపుదాం చేయూతనిద్దాం.. ఎమ్మెల్యే నసీర్.



**పెన్ పవర్, గుంటూరు, జులై 29**

సమాజంలో మానవ సంబంధాలను మెరుగుపరిచి, ఆర్థిక అంతరాలను దూరం చేసే మహత్తర కార్యక్రమం పీ-4 అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. నగరంలోని చార్టెర్డ్ అకౌంటెంట్స్, పెట్రోల్ బంకు యజమానులు, హోటల్స్ యజమానుల అసోసియేషన్లతో మంళవారం విడివిడిగా పీ-4పై సమావేశమయ్యారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మంగా రూపకల్పన చేసిన పీ-4 కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలవబోతోందని తెలిపారు. మానవత్వాన్ని మేల్కొలుపుతూ పేద వర్గాలను ఉన్నతంగా తీర్చిదిద్దే ఈ కార్యక్రమం గేమ్ ఛేంజర్ అని చెప్పారు. ప్రతి ఒక్కరూ మార్గదర్శకులుగా మారి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని పిలుపునిచ్చారు. బంగారు కుటుంబాలకు ఆర్థికంగా మాత్రమే కాకుండా నైతికంగా మద్దతు ఇవ్వాలని చెప్పారు. విద్య, వైద్య పరంగా అండగా నిలవడం ద్వారా బంగారు కుటుంబాలను మెరుగైన స్థితికి తీసుకురావచ్చని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అత్యధికంగా 25 వేల బంగారు కుటుంబాలు ఉన్నాయని, అందరి జీవితాల్లో మార్పులు తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ చేతులు కలపాలని కోరారు.

## టిడ్కో ఇళ్లల్లో నివాసం ఉంటున్న ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు చేయాలి

**కమిషనర్ పులి శ్రీనివాసులు**



**పెన్ పవర్, గుంటూరు, జులై 29**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని టిడ్కో గృహ సముదాయాల వద్ద మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం టిడ్కో అధికారులతో నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అడవితక్కెల్లపాడు, వెంగళాయపాలెంలోని టిడ్కో ఇళ్లల్లో నివాసం ఉంటున్న ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. త్రాగునీటి, పారిశుధ్య సమస్యల పరిష్కారానికి జిఎంసి, టిడ్కో అధికారులతో కలిసి పరిశీలించి, చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే నగరపాలక సంస్థ పిజిఆర్ఎస్ ఇతర వేదికల ద్వారా టిడ్కో ఇళ్లకు సంబంధించి ప్రజల నుండి పలు అర్జీలు అందుతున్నాయని, వాటిని టిడ్కో, జిఎంసి అధికారులు సమన్వయంతో పరిష్కారం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం నగర పరిధిలో కేటగిరిలు వారిగా టిడ్కో ఎన్ని గృహాలు మంజూరు అయ్యాయి, ఎంత మంది నివాసం ఉంటున్నారు, ప్రధాన సమస్యలపై టిడ్కో అధికారులు నివేదిక ఇవ్వాలన్నారు. పర్యటనలో టిడ్కో ఎస్ఈ ఉమామహేశ్వరశాస్త్రి, ఉపా సెల్ పిఓ జె.రామారావు, టిడ్కో డిఈఈ సేతుబాబు, టిడ్కో కోఆర్డినేటర్ సుధాకర్, ఏఈ వేణు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యాన్ని కాపాడుకునేందుకు.ప్లాస్టిక్ వినియోగం, విక్రయం నిషేదం.కోవెలమూడి రవీంద్ర

**పెన్ పవర్, గుంటూరు, జులై 29**

గుంటూరు నగరాన్ని సుందర, పర్యావరణహిత నగరంగా, ప్రజారోగ్యాన్ని కాపాడుకునేందుకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించకుండా వ్యాపార వాణిజ్య సంస్థలు, ప్రజలు ముందుకు రావాలని మేయర్ కోవెలమూడి రవీంద్ర కోరారు. కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఆగస్ట్ 1 నుండి నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయం నిషేదం అమలుపై చాంబర్ ఆఫ్ కామర్స్, హోటల్స్, రెస్టారెంట్ల యజమానులు, కర్రీ పాయింట్స్, ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేడి ఆహార పదార్ధాలు ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేయడం వలన, వాటిని తినే ప్రజలకు క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాదులు సోకుతున్నాయని పలు నివేదికల్లో వస్తున్నందున గుంటూరు నగరంలో హోటల్స్, కర్రీ పాయింట్స్ నిర్వహకులు తప్పనిసరిగా ప్రత్యామ్నాయ ప్యాకింగ్ సంచుల వినియోగం చేయాలన్నారు. నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారులు కూడా నగరంలో ప్రధాన, అంతర్గత రోడ్ల వెంబడి విచ్చలవిడిగా, అనధికారికంగా ఏర్పాటు చేస్తున్న ఆహార విక్రయ బండ్లపై వినియోగించే నూనె, ఇతర పదార్దాలను తనిఖీ చేయాలన్నారు. వారు కూడా యధేచ్చగా ప్లాస్టిక్ సంచుల వినియోగం చేస్తున్నారని తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ ఈ ఏడాది మార్చి నెలలో స్టేక్ హోల్డర్స్, వివిధ సంఘాల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి, ఏప్రిల్ 1 నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం అమలు చేస్తామని తెలియచేయగా, 3 నెలలు గడువు అడిగారన్నారు. అలాగే ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు





కూడా అక్టోబర్ 2 నాటికి ప్లాస్టిక్ రహితంగా నగరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారని,అ అందుకు తగిన విధంగా గుంటూరుని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం సంపూర్ణంగా నిషేదించిన నగరంగా తీర్చి దిద్దుకోవడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇప్పటికే స్వచ్ఛ సర్వేక్షణ్ సూపర్ లీగ్ సిటిల్లో జాతీయ స్థాయిలో గుంటూరు నిలిచిందని, అలాగే రాష్ట్ర స్థాయిలో ప్రతి నెల చేపట్టే ఐవిఆర్ఎస్ సర్వేలో కూడా శానిటేషన్ విభాగంలో తొలి స్థానంలో నిలిచామని, ఆ స్థానాలు నిలబెట్టుకోవడం ప్రతి ఒక్కరి భాధ్యత అని అన్నారు. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై ఇంటింటి అవగాహన కల్గిస్తామని, ప్రత్యేకంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ గూర్చి కరపత్రాలు, స్టిక్కర్లు అందిస్తామన్నారు. ప్రతి కమర్షియల్ సంస్థ తప్పనిసరిగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం అమలులో ఉన్నందున క్యారీ బ్యాగ్స్ ఇవ్వబడవు అని బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అంతిమంగా నగరంలో ప్రజారోగ్యానికి, డ్రైన్లలో మురుగుపారుదలకు, పర్యావరణంకు హానీ కల్గిస్తున్న ప్లాస్టిక్ ని సమూలంగా నిషేదించాలని పిలుపునిచ్చారు. అనంతరం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం అమలు చేస్తామని, చుట్టుపక్కల ప్రజలు, మిత్రులకు అవగాహన కల్గిస్తామని స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, బి.శ్రీనివాసరావు, ఇంచార్జి ఎంహెచ్ఓలు రామారావు, సోమశేఖర్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వై.వెంకటేశ్వరరావు, హోటల్స్, రెస్టారెంట్స్, ప్రతినిధులు, ప్రజారోగ్య అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న చంద్రబాబు సంకల్పం..

## పట్టుదలతో జగన్ కు శిరోభారం, వైసీపీకి రాజకీయ సమాధే

*తాను చేసిన విధ్వంసాన్ని సరిచేస్తూనే, ఆర్థిక కష్టాలను అధిగమిస్తూ చంద్రబాబు ప్రజలు మెచ్చేలా పాలన చేయడాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతున్నాడు: ప్రత్తిపాటి.*

*మానసిక రోగం ఎక్కువయ్యే చివరకు చంద్రబాబు సింగపూర్ పర్యటనపై దుష్ప్రచారం చేసే స్థితికి జగన్ దిగజారాడు : ప్రత్తిపాటి*

*ఏపీ ప్రభుత్వంతో సింగపూర్లోని ప్రతిష్టాత్మక సంస్థలు చేసుకుంటున్న ఒప్పదాలు..*

*ఆ దేశ ప్రభుత్వ పెద్దలు, పారిశ్రామికవేత్తల సానుకూలత జగన్ కు కనిపించడం లేదా?*



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 29 :**

అసలు ఎప్పటికీ, ఎవరూ బాగుచేయని విధంగా రాష్ట్రాన్ని తాము నాశనం చేసినా.. చంద్రబాబు, కూటమిప్రభుత్వం తిరిగి ఏపీ పునర్నిర్మాణం దిశగా వడివడిగా అడుగులు వేయడాన్ని జగన్ అండ్ కో జీర్ణించుకోలేకపోతున్నారు. తాము సృష్టించిన ఆర్థికలోటును భర్తీ చేస్తూ, ప్రజలు మెచ్చేలా సంక్షేమపథకాలు అందిస్తూ, మరోవైపు రాష్ట్రాభివృద్ధికి కీలకమైన పెట్టుబడులు సాధించేందుకు, కంపెనీలను ఆకర్షించేందుకు చంద్రబాబు రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తుండటాన్ని జగన్ భరించలేకపోతున్నాడు. తనకున్న మానసిక రోగం రోజురోజుకీ ఎక్కువైపోతూ, ఆయన ప్రశాంతంగా ఉండలేకపోతున్నాడు. ఆ భరించలేని ప్రవర్తనతోనే చంద్రబాబు గొప్ప సదుద్దేశంతో చేపట్టిన సింగపూర్ పర్యటనపై తన అవినీతి మీడియాలో, వైసీపీవారితో బురద జల్లిస్తున్నాడు. చంద్రబాబు కృషి ఫలించి, సింగపూర్ పర్యటన ఫలప్రదమై రాష్ట్రానికి పెట్టుబడులు వస్తే ప్రజలు తన కుట్ర రాజకీయాలను నమ్మరన్న దుర్బుద్ధితోనే జగన్ దుష్ప్రచారానికి తెగబడ్డాడు. సింగపూర్ ప్రభుత్వం, ఆ దేశ పారిశ్రామికవేత్తలు, వ్యాపారదిగ్గజాలు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు వెల్లడించే అంశాలు, రాష్ట్రంలోని అవకాశాలు, వనరుల వినియోగంపై పూర్తి సానుకూలత వ్యక్తం చేస్తూండటం నిజంగా రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి శుభసూచకమైతే, జగన్ కు, వైసీపీకి మాత్రం మింగుడుపడని అంశం.

**జగన్ కు శిరోభారం... వైసీపీకి రాజకీయ సమాధి....**

జగన్ ఎన్ని కుట్రలుచేసినా.. కుయుక్తులు పన్నినా గత ఎన్నికలలో ప్రజలు ఆయన్ని నమ్మలేదు. ఐదేళ్ల రాక్షసపాలనకు అంతంపలికి భారీ మెజారిటీతో కూటమిపార్టీలను గెలిపించి, జగన్ ను కేవలం 11 స్థానాలకే పరిమితం చేశారు. ప్రజలు పచ్చగా ఉంటే, రాష్ట్రం సుభిక్షంగా ఉంటే చూసి తట్టుకోలేని తన విపరీత మనస్తత్వం తనకే చేటు చేస్తుందని జగన్ గ్రహించలేకపోతున్నాడు. చంద్రబాబు సంకల్పం, పట్టుదల ముందు జగన్ దుర్మార్గపు రాజకీయం నిలవదు. రాష్ట్రాభివృద్ధే తన లక్ష్యంగా.... ప్రజల కష్టాల తొలగింపే ధ్యేయంగా అకుంఠిత దీక్షతో ముందుకు సాగుతున్న చంద్రబాబును ఎవరూ అడ్డుకోలేరు. కూటమిప్రభుత్వం ఏడాదిలో అందించిన సుపరిపాలనతోనే జగన్ కు ఏకధారగా కన్నీళ్లు వస్తున్నాయి. మిగిలిన నాలుగేళ్లలో చంద్రబాబు చేసే అభివృద్ధి.. ప్రజలకు అందించే విలువైన సంక్షేమంతో జగన్ కు భరించలేని శిరోభారం, ఆయన పార్టీ రాజకీయంగా సమాధి కావడం తథ్యం. అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

# పంటల భీమా చేయించండి

## పోట్ల నరసింహారావు, మండల వ్యవసాయాధికారి

**పెన్ పవర్ కారంపూడి జులై 29::**



31 వ తారీఖుతో పంటల భీమా గడువు ముగుస్తున్నందున రైతులందరూ వెంటనే పంటల భీమా కొరకు నమోదు చేసుకోవాలని కోరారు. ఈరోజు ఒప్పిచర్ల లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులతో మాట్లాడుతూ మండలంలోని పంటలు సాగుచేసే రైతులందరూ వెంటనే పంటలభీమా చేయించుకోవాలని తెలిపారు. దీనికి రైతులుల మిరప పంటకు-360 చెల్లిస్తే - భీమా పరిహారం 90000, కందులు - 40 చెల్లిస్తే - భీమా పరిహారం 20000. వరి పంటకు - 80 - చెల్లిస్తే భీమా పరిహారం 40000. ప్రత్తి పంట కు ఎకరానికి కట్టాల్సిన ప్రీమియం 1900/- .... భీమా పరిహారం %ష్ట్రరీ. 38000/- భీమా అందించడం జరుగుతున్నది. భీమా చెల్లించవలసిన చివరి తేదీ జూలై 31 (ప్రత్తి, మిరప మరియు కందులు), వరి పంటకు చివరి తేదీ ఆగష్టు 15. దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన పత్రాలు: పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం, పంట నమోదు ధ్రువీకరణ పత్రం, కౌలు రైతుదారులకు కౌలు రైతు కార్డు. ఈ కావున ఈ పథకాన్ని అందరూ వినియోగించుకోవాల్సిందిగా కోరడమైనది.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాన్ని రైతులు నమ్మవద్దు.

**-ఏవో. బ్రహ్మరెడ్డి**



**భట్టి ప్రోలు, పెన్ పవర్ జులై, 29:**

భట్టిప్రోలు మండల పరిధి లో యురియా కొరత అంటూ వస్తున్న అసత్య ప్రచారాలను రైతులు నమ్మవద్దని మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మరెడ్డి మంగళ వారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని మొత్తం18 ఎరువుల దుకాణాలు ఉన్నాయన్నారు. ఆయా దుకాణాలలో యూరియా 530.405 టన్నులు,డి.ఎ.పి. 296.5 టన్నులు మరియు కాంప్లెక్స్ 216.2 టన్నుల నిల్వలు ఉన్నాయని తెలిపారు.ఇంకా మండలం లోని రైతుల అవసరాల మేరకు యురియా 120 టన్నులు,డిఏపి 80 టన్నులు ఇండెంట్ ను పెట్టడం జరిగిందన్నారు.కావున రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. ఎవరైనా,ఏ దుకాణంలోనైనా యూరియా ఎక్కువ ధరలకు అమ్ముతున్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని వ్యవసాయ అధికారి బ్రహ్మరెడ్డి కోరారు.

# రాష్ట్ర గ్రంధాయ పరిషత్ డైరెక్టర్ గా.పద్మజ



**పెన్ పవర్, గుంటూరు, జులై.29**

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ గా గుంటూరు నలంద నగర్ కు చెందిన మగతాల పద్మజను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గుంటూరుకు చెందిన పద్మజ జయహో నవ్యాంధ్ర పుస్తకాన్ని ఆమె రచించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములుగా చేస్తేనే అభివృద్ధి క్షేత్రస్థాయిలో అందుబాటులోకి చేరుతుందని ఆమె అన్నారు. ఈ పుస్తకాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రెండేళ్ల క్రితం ఆవిష్కరించారు. పద్మజ 23 నుంచి నరసరావుపేటలో విద్యా వికాస్ అని పాఠశాలను నిర్వహిస్తున్నారు. ప్రధానంగా గ్రంథాలయాల ద్వారా ప్రజలను ప్రభుత్వ కార్యక్రమాలను భాగస్వాములు చేయవచ్చని చెప్పారు. తనుకు డైరెక్టర్ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, శాసనసభ్యులు మాధవి, గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పద్మజా తండ్రి విశ్రాంత తాసిల్దారు లక్ష్మయ్య.

# బాయ్ ఫ్రెండ్ ని కిడ్నాప్ చేయించిన గర్ల్ ఫ్రెండ్... డిమాండ్ తెలిస్తే షాకే!




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రియుడి కోసం కట్టుకున్న భర్తలకు కడతేర్చుతున్న భార్యలకు సంబంధించిన ఘటనలు వరుసగా హల్ చల్ చేస్తోన్న వేళ.. తాజాగా డబ్బుల కోసం బాయ్ ఫ్రెండ్ ను కిడ్నాప్ చేయించి, చిత్ర హింసలకు గురిచేసి, అతడి కుటుంబ సభ్యులకు కాల్ చేసి పెద్ద మొత్తంలో నగదు డిమాండ్ చేసిన గర్ల్ ఫ్రెండ్ వ్యవహారం తాజాగా తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో.. ఈ స్క్రిప్ట్ మామూలుగా లేదనే మాటలు వినిపిస్తున్నాయి.అవును... డబ్బు కోసం ఓ మహిళ తన బాయ్ ఫ్రెండ్ ను కిడ్నాప్ చేయించిన ఘటన వెలుగులోకి వచ్చింది. దుబాయ్ కు చెందిన ఓ ట్రావెల్ సంస్థకు మేనేజర్ గా పని చేస్తున్న లారెన్స్ మెల్విన్ ను అతడి గర్ల్ ఫ్రెండ్ మహిమావత్ ఇటీవల బెంగళూరులో కిడ్నాప్ చేయించింది. అనంతరం రూ. 2.5 కోట్లు డిమాండ్ చేసింది. దీంతో... అతడి కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు.
వివరాల్లోకి వెళ్తే... దుబాయ్ కు చెందిన ట్రావెల్ సంస్థలో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న లారెన్స్ మెల్విన్ (37).. ఇటీవల తన కుటుంబ సభ్యులు నివసిస్తున్న బెంగళూరుకు వచ్చారు. ఈ క్రమంలో... జులై 16 నుంచి తమ కుమారుడు కనిపించట్లేదని లారెన్స్ తల్లి అశోక్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సమయంలో... కిడ్నాపర్లు ఫోన్ చేసి రూ. 2.5 కోట్లు ఇవ్వాలని బెదిరిస్తున్నట్లు పేర్కొన్నారు!
దీంతో.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.. అతడి గర్ల్ ఫ్రెండ్ ఈ కిడ్నాప్ కు పథకాన్ని రచించిందని గుర్తించారు. ఈ సందర్భంగా... సెలవుపై దుబాయ్ నుంచి బెంగళూరు వచ్చిన లారెన్స్.. రెసిడెన్సీ రోడ్ లోని ఒక హోటల్ లో బస చేశారని.. ఈ క్రమంలో జులై 14న అతడి ప్రియురాలు మహిమా బయటకు వెళ్దామని ఆహ్వానించడంతో ఓ కారు బుక్ చేసుకొని వెళ్లారని పోలీసులు తెలిపారు.
ఈ సమయంలో... కొంతదూరం వెళ్లిన తర్వాత, డ్రైవర్ కారును మరో మార్గంలో తీసుకువెళ్లగా అక్కడ మరో ఇద్దరు వ్యక్తులు కారులోకి ఎక్కి లారెన్స్ పై దాడి చేశారని.. అతడి వద్ద ఉన్న రూ.లక్ష నగదు లాక్కొని ఓ అపార్ట్ మెంట్ లో బంధించారని తెలిపారు. ఈ క్రమంలో సుమారు వారం రోజులకు పైగా అతడిని చిత్రహింసలకు గురి చేసినట్లు వెల్లడించారు.అనంతరం.. అతడి కుటుంబ సభ్యులకు కాల్ చేసిన దుండగులు.. రూ. 2.5 కోట్లు డిమాండ్ చేశారని.. అయితే, అదే అపార్ట్మెంట్ లో ఉంటున్న ఓ మహిళ నిందితుల తీరు అనుమానాస్పదంగా ఉండడం గమనించి.. వారు లేని సమయంలో బాధితుడిని గుర్తించి పోలీసులకు సమాచారం అందించిందని తెలిపారు.ఆ సమాచారంతో స్పందించిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని లారెన్స్ ను రక్షించారు. ఈ క్రమంలో.. ఆర్టి నగర్ కు చెందిన మహ్మద్ ఆసిఫ్ రిసల్దార్ (42), మహ్మద్ సోహైల్ షేక్ (25), డిజె హళ్లికి చెందిన సల్మాన్ పాషా (22), కెజి హళ్లికి చెందిన మహ్మద్ నవాజ్ (27) లను అదుపులోకి తీసుకోగా... మహిమా సహా మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

# 11 లక్షల మంది మహిళల ప్రైవేట్ చాట్ లీక్... ఏమిటీ యాప్..!




**హైదరాబాద్ పెన్ పవర్:** పురుషుల గురించిన సమాచారాన్ని పంచుకోవడానికి, మహిళలకు సురక్షితమైన స్థలాన్ని అందించడానికి ఉద్దేశించినట్లు చెప్పే "టీ" డేటింగ్ యాప్ మరో తీవ్రమైన డేటా ఉల్లంఘనకు గురైందనే విషయం తాజాగా సంచలనంగా మారింది! తాజాగా వెలుగులోకి వచ్చిన ఒక నివేదిక ప్రకారం.. సుమారు 11 లక్షల మంది మహిళలకు సంబంధించిన అత్యంత వ్యక్తిగత మెసేజ్ లు, సెల్ఫీలు ఆన్ లైన్ లో బహిర్గతమయ్యాయి.
అవును... మహిళలు తమకు నచ్చిన విషయాలు షేర్ చేసుకునేలా రూపొందించిన టీ డేటింగ్ యాప్ లో గోప్యతా ఉల్లంఘనలు బయటపడ్డాయని తెలుస్తోంది. ఈ సందర్భంగా... 11 లక్షల మంది యూజర్ల మధ్య జరిగిన ప్రైవేటు మెసేజ్ లు ఆన్ లైన్ లో ప్రత్యక్షమయ్యాయని ఓ మీడియా కథనం పేర్కొంది. వాటిలో అత్యంత వ్యక్తిగతమైన, మరింత సున్నితమైన సమాచారం ఉందని ఆ కథనం వెల్లడించింది.
ఈ సందర్భంగా... తాజా ఉల్లంఘనల్లో 2023 నుంచి ఉన్న మెసేజ్ లు కూడా ఉన్నాయని ఆ కథనం పేర్కొగా.. అందులో కొందరు మహిళలు అబార్షన్, రిలేషన్ షిప్ సమస్యలను చర్చించుకున్నారని తెలిపింది. ఇక... ఈ యాప్ లో నకిలీ పేర్లు వాడే వెసులుబాటు ఉన్నప్పటికీ.. చాలామంది యూజర్లు తమ గుర్తింపు తెలియజేసే వివరాలను ఉపయోగించారని అంటున్నారు.దానికి ప్రధాన కారణం.. తమ పర్సనల్ ఇష్యూస్ గోప్యంగా ఉంటాయని నమ్మడమే అని అంటున్నారు. ప్రస్తుతం టీ యాప్ కు 16 లక్షల మంది యూజర్లు ఉండగా... మహిళలు మాత్రమే ఈ యాప్ లో చేరేలా వారి సెల్ఫీలతో కన్ ఫాం చేసుకుంటారు. ఈ ఫీచర్ వల్లే మహిళలు దీనిపై ప్రత్యేకంగా ఆకర్షితులయ్యారని చెబుతారు.అయితే... వరుసగా జరిగిన గోప్యతా ఉల్లంఘనల వల్ల యూజర్ల సమాచారాన్ని భద్రపరిచే సామర్థ్యంపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో... ఈ సమస్యను కనుగొన్న సైబర్ సెక్యూరిటీ పరిశోధకురాలు కస్రా రహ్జెర్డి.. యాప్ లో వినియోగదారుల పేర్లు ఇప్పటికీ యాక్టివ్ గా ఉన్నాయని నిర్ధారించింది.ఈ నేపథ్యంలో.. ఈ వ్యవహారాలపై 'టీ' నిర్వాహకులు స్పందించారు. ఈ సందర్భంగా... ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలను ఇప్పటికే ప్రారంభించినట్లు చెప్పారు. ఇదే సమయంలో... సైబర్ సెక్యూరిటీ నిపుణులతోనూ తాము విచారణ చేయిస్తున్నామని.. అలాగే భద్రతా సంస్థలు జరిపే దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తున్నామని తెలిపారు.

# నాగ పంచమి రోజు మాత్రమే తెరుచుకునే ఉజ్జయిని శ్రీ నాగ చంద్రేశ్వర ఆలయం





**హైదరాబాద్ పెన్ పవర్:** భారతదేశం.. దేవాలయాలకు.. పుణ్య క్షేత్రాలకు ప్రసిద్ధి. ప్రతి దేవాలయానికి ఒక చరిత్ర ఉంది. సాధారణంగా భారతదేశంలోని గుళ్లలో నిత్యం పూజలు చేస్తారు. కాని మధ్య ప్రదేశ్? లోని ఓ దేవాలయం మాత్రం ఏడాదికి ఒక్కరోజే తెరుస్తారు. శ్రావణమాసంశుక్ల పక్షం పంచమి తిథి రోజున అంటే నాగ పంచమి రోజు తెరిచి ఘనంగా నాగేంద్రస్వామికి ఘనంగా పూజలు చేస్తారు.. ఏడాదిలో ఒక్కరోజే ఓపెన్? చేసే దేవాలయం గురించి ఇప్పుడు తెలుసుకుందాం. . .
మధ్యప్రదేశ్ ఉజ్జయినిలోని శ్రీ నాగ చంద్రేశ్వర ఆలయం ఏడాదిలో ఒక్కరోజే మాత్రమే తెరుస్తారు. నాగుల పంచమికి ముందు రోజు రాత్రి 12 గంటలకు తెరిచి, పంచమి రోజు రాత్రి 12 గంటలకు మూసివేస్తారు. శేషతల్పంపై శివపార్వతులు ఉన్న ఏకైక ఆలయమిది. ఆలయంలో పాములు సంచరిస్తాయని, తక్షకుడు ఇక్కడ తపస్సు చేశాడని భక్తుల నమ్మకం. ఈ ఏడాది జులై 29న అంటే నేడు నాగులపంచమి సందర్భంగా నాగచంద్రేశ్వర ఆలయాన్ని భక్తుల దర్శనార్థం తెరిచారు.దేశవ్యాప్తంగా నాగ పంచమి పండుగను ఈ రోజు ( జులై 29) ఘనంగా జరుపుకున్నారు. భక్తులు అలయాలను దర్శించుకుని పుట్టలో పాలు పోస్తూ పూజలు చేశారు. నాగ పంచమి రోజును పురస్కరించుకుని ఉజ్జయినిలోని మహాకాళేశ్వర్ ఆలయం తెరుచుకుంది. ఏడాదికి ఒకసారి మాత్రమే ఈ ఆలయం తలుపులు తెరుచుకుంటాయి. అది కూడా శ్రావణ మాసంలో వచ్చే నాగ పంచమి రోజు మాత్రమే. అందుకే ఈ ఏడాది నాగ పంచమికి ముందు అంటే ఈ ఏడాది జులై 28 వ తేదీ అర్థరాత్రి నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు నాగదేవతను దర్శించుకునేందుకు క్యూలైన్లలో నిలబడి పూజలు చేశారు. మళ్లీ ఈ రోజు (జులై 29) అర్ధరాత్రి 12 గంటలకు మూసేస్తారు. నాగ పంచమి నాడు నాగదేవతను పూజించడం వల్ల పాముకాటు భయం ఉండదని, జీవితంలోని కష్టాలన్నీ తొలగిపోతాయని నమ్మకం. ఈ రోజున ( జులై 29) వాసుకి, మణిభద్ర, కాళిక, ధనంజయ, తక్షకుడు, కర్కోటకుడు మొదలైన వారిని పూజించే సంప్రదాయం ఉంది.
దేశంలోనే ప్రత్యేకమైన ఈ ఆలయ తలుపులు నాగ పంచమి రోజున సంవత్సరానికి ఒకసారి మాత్రమే తెరుచుకుంటాయి. అటువంటి పరిస్థితిలో ప్రతి సంవత్సరం నాగ పంచమికి ఒక రోజు ముందు అర్ధరాత్రి నుండి ఆలయాన్ని సందర్శించడానికి ప్రజలు క్యూ కడతారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మహాకాళేశ్వర ఆలయంలో నాగపంచమి రోజున నాగచంద్రేశ్వరుని దర్శనం చాలా ప్రత్యేకమైనది.
జ్యోతిర్లింగాలలో ఒకటైన మహాకాళ ఆలయ సముదాయంలో చాలా పురాతనమైన నాగచంద్రేశ్వరుని ఆలయం ఉంది. ఈ ఆలయంలో పాముపై కూర్చున్న శివ-పార్వతి విగ్రహం చాలా అరుదైనది. ఆలయంలోని నాగచంద్రేశ్వరుని విగ్రహాన్ని దర్శించి పూజించడం ద్వారా శివపార్వతులిద్దరూ సంతోషిస్తారని, పాముల భయం నుండి విముక్తి లభిస్తుందని నమ్ముతారు.

### శేషనాగుపై శివపార్వతులు

సాధారణంగా విష్ణుమూర్తి శేషనాగుపై శయనిస్తాడు. కానీ ఇక్కడ మాత్రం శివపార్వతులు శేషనాగు మీద శయనిస్తారు. వీరితో పాటు వినాయకుడు కూడా ఉంటాడు. ఈ విగ్రహం చాలా పురాతమైనది. ఇలాంటి విగ్రహం ప్రపంచంలో మరెక్కడా లేదు. నాగులకు రాజుగా భావించే తక్షకుడు ఈ ఆలయంలో నివసిస్తున్నాడని భక్తులు విశ్వసిస్తారు.
నాగపంచమి రోజు ఈ ఆలయాన్ని దర్శించుకోవడం వల్ల అన్ని దోషాలు తొలగిపోతాయని నమ్మకం. ఈ ఆలయాన్ని దర్శించుకున్న వారికి కాలసర్ప దోషం తొలగిపోతుందని పండితులు చెబుతున్నారు. ఈ ఒక్కరోజు మాత్రమే ఆలయం తెరిచి ఉంటుంది. . ఇక్కడ స్వామి వారిని దర్శించుకునేందుకు 24 గంటల సమయం మాత్రమే ఉండటం వల్ల భక్తులు లక్షల్లో వస్తారు. ఈఏడాది జులై 28 న అర్ధరాత్రి పూజలు చేసి ఆలయ తలుపులు తెరిచారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులందరూ పాల్గొన్నారు. తలుపులు తెరిచిన అనంతరం నాగచంద్రేశ్వరునికి విధివిధానాల ప్రకారం పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈరోజు ( జులై 29) ప్రజలు ఈ ఆలయంలో రోజంతా నాగచంద్రేశ్వరుని దర్శనం చేసుకుంటారు.

### దేవాలయ చరిత్ర

పురాతన కాలంలో ఈ ప్రదేశాన్ని మహాకాళ వన అని పిలిచేవారు. తక్షకుడు అనే నాగు ఇక్కడ తపస్సు చేశాడని నమ్ముతారు. నేటికీ నాగచంద్ర దేవాలయంలో తక్షక్ నాగ్ నివసిస్తున్నాడని నమ్ముతారు. ఈ ఆలయానికి ఒక ప్రత్యేకత కూడా ఉంది. ఇక్కడ సందర్శిస్తే కాలసర్ప దోషం అశుభ ప్రభావాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం.

# సిగరెట్ తెచ్చివ్వలేదు.. అందుకే గొడవ- కల్పిక!



**హైదరాబాద్ పెన్ పవర్:** కల్పిక.. హీరోయిన్ ఫ్రెండ్ తరహా పాత్రలతో ఒక మోస్తరుగా గుర్తింపు తెచ్చుకున్న నటి. ప్రయాణం, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు లాంటి చిత్రాలు ఆమెకు పేరు తెచ్చిపెట్టాయి. ఐతే సినిమాల్లో వచ్చిన గుర్తింపు కంటే.. సోషల్ మీడియా ద్వారా ఆమెకు వచ్చిన పాపులారిటీనే ఎక్కువ. తరచుగా ఏదో ఒక వివాదంతో ఆమె వార్తల్లోకి వస్తుంటుంది. గతంలో తమిళ నటి ధన్య బాలకృష్ణన్‌తో కొన్ని రోజుల పాటు సోషల్ మీడియా ద్వారా తీవ్ర స్థాయిలో ఘర్షణకు దిగడం తెలిసిందే.ఇక ఈ మధ్య ఒక పబ్బులో నానా రచ్చ చేయడంతో కల్పిక పేరు మార్మోగింది. దీనికి సంబంధించి కేసు కూడా అయింది. ఆ గొడవ కాస్త సద్దుమణిగింది అనుకునే లోపే.. కల్పిక ఇప్పుడు కొత్త వివాదంతో వార్తల్లోకి ఎక్కింది. హైదరాబాద్ శివార్లలోని ఒక రిసార్టులో సిబ్బందితో ఆమె గొడవ పడుతున్న సీసీటీవీ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కల్పికకు ఎప్పుడూ ఇదే పనా అంటూ.. నెటిజన్లు ఆమె మీద ఫైర్ అయ్యారు. దీంతో ఆమె ఈ గొడవ గురించి ఒక వీడియో ద్వారా వివరణ ఇచ్చే ప్రయత్నం చేసింది.తన తల్లిదండ్రులతో కలిసి ఇటీవల బ్రౌన్ టౌన్ అనే రిసార్టుకు వెళ్లామని.. అది సిటీకి కొంచెం దూరంగా ఉంటుందని.. ధర తక్కువ అని దాన్ని బుక్ చేశామని.. కానీ అక్కడ సిగ్నల్స్ లేక, వైఫై లేక చాలా ఇబ్బంది పడ్డామని కల్పిక వెల్లడించింది. తన గదిని ఖాళీ చేసి.. అక్కడి నుంచి దూరంగా ఉన్న రిసెప్షన్‌కు వచ్చాక చెక్ ఔట్ చేసే సమయంలో బిల్లు కట్టడంలో ఇబ్బంది తలెత్తిందని ఆమె చెప్పింది. బిల్లు కోసం సిబ్బంది తొందర పెట్టారని.. జీపే ద్వారా బిల్లు చెల్లించానని కల్పిక వెల్లడించింది.క్యాబ్ బుక్ చేసుకుందామన్నా వైఫై పని చేయలేదని.. తమను డ్రాప్ చేయమని అడిగితే రిసార్ట్ సిబ్బంది దురుసుగా మాట్లాడారని ఆమె చెప్పింది. అప్పటికి వాతావరణం చాలా చల్లగా ఉండడంతో తనకు సిగరెట్ తాగాలి అనిపించిందని.. కానీ తన సిగరెట్ ప్యాకెట్ తన గదిలో ఉండిపోయిందని.. దాన్ని తెచ్చి ఇవ్వమంటే స్టాఫ్ తెచ్చి ఇవ్వలేదని.. ఇంతకుముందు ఏ రిసార్ట్‌లోనూ ఇలా జరగలేదని.. వాళ్లు తన సిగరెట్ ప్యాకెట్ తెచ్చి ఇవ్వనందుకు కోపం వచ్చిందని ఆమె చెప్పింది. ఎంత నిదానంగా చెప్పాలని చూసినా వినకపోవడంతో మేనేజర్‌తో గొడవకు దిగాల్సి వచ్చిందని కల్పిక వివరణ ఇచ్చింది.

# బాయ్ ఫ్రెండ్ ని కిడ్నాప్ చేయించిన గర్ల్ ఫ్రెండ్... డిమాండ్ తెలిస్తే షాకే!




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రియుడి కోసం కట్టుకున్న భర్తలకు కడతేర్చుతున్న భార్యలకు సంబంధించిన ఘటనలు వరుసగా హల్ చల్ చేస్తోన్న వేళ.. తాజాగా డబ్బుల కోసం బాయ్ ఫ్రెండ్ ను కిడ్నాప్ చేయించి, చిత్ర హింసలకు గురిచేసి, అతడి కుటుంబ సభ్యులకు కాల్ చేసి పెద్ద మొత్తంలో నగదు డిమాండ్ చేసిన గర్ల్ ఫ్రెండ్ వ్యవహారం తాజాగా తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో.. ఈ స్క్రిప్ట్ మామూలుగా లేదనే మాటలు వినిపిస్తున్నాయి.
అవును... డబ్బు కోసం ఓ మహిళ తన బాయ్ ఫ్రెండ్ ను కిడ్నాప్ చేయించిన ఘటన వెలుగులోకి వచ్చింది. దుబాయ్ కు చెందిన ఓ ట్రావెల్ సంస్థకు మేనేజర్ గా పని చేస్తున్న లారెన్స్ మెల్విన్ ను అతడి గర్ల్ ఫ్రెండ్ మహిమావత్ ఇటీవల బెంగళూరులో కిడ్నాప్ చేయించింది. అనంతరం రూ. 2.5 కోట్లు డిమాండ్ చేసింది. దీంతో... అతడి కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు.
వివరాల్లోకి వెళ్తే... దుబాయ్ కు చెందిన ట్రావెల్ సంస్థలో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న లారెన్స్ మెల్విన్ (37).. ఇటీవల తన కుటుంబ సభ్యులు నివసిస్తున్న బెంగళూరుకు వచ్చారు. ఈ క్రమంలో... జులై 16 నుంచి తమ కుమారుడు కనిపించట్లేదని లారెన్స్ తల్లి అశోక్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సమయంలో... కిడ్నాపర్లు ఫోన్ చేసి రూ. 2.5 కోట్లు ఇవ్వాలని బెదిరిస్తున్నట్లు పేర్కొన్నారు!
దీంతో.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.. అతడి గర్ల్ ఫ్రెండ్ ఈ కిడ్నాప్ కు పథకాన్ని రచించిందని గుర్తించారు. ఈ సందర్భంగా... సెలవుపై దుబాయ్ నుంచి బెంగళూరు వచ్చిన లారెన్స్.. రెసిడెన్సీ రోడ్ లోని ఒక హోటల్ లో బస చేశారని.. ఈ క్రమంలో జులై 14న అతడి ప్రియురాలు మహిమా బయటకు వెళ్దామని ఆహ్వానించడంతో ఓ కారు బుక్ చేసుకొని వెళ్లారని పోలీసులు తెలిపారు.
ఈ సమయంలో... కొంతదూరం వెళ్లిన తర్వాత, డ్రైవర్ కారును మరో మార్గంలో తీసుకువెళ్లగా అక్కడ మరో ఇద్దరు వ్యక్తులు కారులోకి ఎక్కి లారెన్స్ పై దాడి చేశారని.. అతడి వద్ద ఉన్న రూ.లక్ష నగదు లాక్కొని ఓ అపార్ట్ మెంట్ లో బంధించారని తెలిపారు. ఈ క్రమంలో సుమారు వారం రోజులకు పైగా అతడిని చిత్రహింసలకు గురి చేసినట్లు వెల్లడించారు.అనంతరం.. అతడి కుటుంబ సభ్యులకు కాల్ చేసిన దుండగులు.. రూ. 2.5 కోట్లు డిమాండ్ చేశారని.. అయితే, అదే అపార్ట్మెంట్ లో ఉంటున్న ఓ మహిళ నిందితుల తీరు అనుమానాస్పదంగా ఉండడం గమనించి.. వారు లేని సమయంలో బాధితుడిని గుర్తించి పోలీసులకు సమాచారం అందించిందని తెలిపారు.
ఆ సమాచారంతో స్పందించిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని లారెన్స్ ను రక్షించారు. ఈ క్రమంలో.. ఆర్టి నగర్ కు చెందిన మహ్మద్ ఆసిఫ్ రిసల్దార్ (42), మహ్మద్ సోహైల్ షేక్ (25), డిజె హళ్లికి చెందిన సల్మాన్ పాషా (22), కెజి హళ్లికి చెందిన మహ్మద్ నవాజ్ (27) లను అదుపులోకి తీసుకోగా... మహిమా సహా మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు.



మౌని రాయ్ ఇన్‌స్టాగ్రామ్ లో తన కొత్త ఆదివారం పోస్ట్‌లో మెరుస్తోంది

# పిరియాడిక్ లవ్ స్టోరీ.. హీరో ఒక్కడే..?

మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ సొంత భాషలో కెరీర్ ఎలా ఉందో కానీ తెలుగులో మాత్రం స్టార్ ఛాన్స్ లతో అదరగొట్టేస్తున్నాడు. దుల్కర్ సినిమా అంటే చాలు తెలుగులో సూపర్ హిట్ అనే బలమైన సెంటిమెంట్ ఏర్పరచుకున్నాడు. మహానటిలో జెమిని గణేషన్ రోల్ కి దుల్కర్ ని చూసి మెచ్చిన తెలుగు ఆడియన్స్ వరుసగా అతని సినిమాలను ఆదరిస్తున్నారు. మహానటి తర్వాత సీతారామం, ఆ తర్వాత లక్కీ భాస్కర్ ఇలా వరుస హిట్లు పడ్డాయి.

**మహానటి కోసం దుల్కర్..**

ముఖ్యంగా వెరైటీ కథ అది కూడా పీరియాడికల్ మూవీ ఐతే దానికి దుల్కర్ ని తీసుకుంటున్నారు. మహానటిలో ఐతే జెమిని గణేశన్ కోసం దుల్కర్ ని తీసుకున్నారు. సీతారామంలో మాత్రం హను తెలుగు హీరో ఒకరిని అనుకున్నా అది సెట్ అవ్వక దుల్కర్ చేశాడు. ఆ సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఇక లక్కీ భాస్కర్ కూడా ఒకప్పటి కథలానే చెప్పారు.

ఐతే తెలుగు మేకర్స్ దుల్కర్ తో పీరియాడికల్ కథలే చేస్తున్నాడు. పీరియాడికల్ లవ్ స్టోరీస్, ఇంకా ఒకప్పటి కథలు ఐతే చాలు అది దుల్కర్ తోనే చేయాలని ఫిక్స్ అవుతున్నారు. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ కాంత సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా కూడా పీరియాడికల్ మూవీగానే వస్తుందట. ఈ మూవీలో రానా కూడా నటిస్తున్నాడు. భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తుంది.

**పాపులారిటీతో కెరీర్ బిజీ..**

దుల్కర్ టేకప్ చేశాడు కాబట్టి కచ్చితంగా సినిమా సంథింగ్ స్పెషల్ అనేలా ఉంటుంది. కాంత తో పాటు దుల్కర్ సొంత భాష మలయాళంలో మరో రెండు సినిమాలు చేస్తున్నాడు. మొత్తానికి తెలుగులో దుల్కర్ కి వచ్చిన ఈ పాపులారిటీ అతని కెరీర్ ని బిజీ చేశాయి. ఎంతగా అంటే సొంత భాషలో సినిమా తీసే టైం లేకుండేలా చేశాయి. దుల్కర్ రానున్న సినిమాలు కూడా ప్రేక్షకులను అలరించేలా ఉంటాయని అనిపిస్తుంది. కాంతా సినిమా భాగ్య శ్రీ కోసం ఇద్దరు హీరోల మధ్య ఫైట్ జరిగేలా ఉంది. దుల్కర్ కి ఈ సినిమా కూడా హిట్ పడితే ఇక అతని రేంజ్ వేరేలా ఉంటుంది. కాంత ఎలా ఉంటుంది.. దుల్కర్ మరోసారి ఎలాంటి కథతో ఆడియన్స్ ముందుకొస్తున్నాడు అన్నది చూడాలి. అతను హీరోగా అనుకుంటే చాలు పీరియాడికల్ మూవీనే అవుతుంది. అది అలా కావాలని జరగకపోయినా ఈ కోఇన్సిడెన్స్ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది.



సారా గుర్పాల్ తన ప్రకాశవంతమైన వైబ్‌తో మన హృదయాల్లోకి జారిపోయింది

## 89 పరుగులు చేస్తే 89 ఏళ్ళ రికార్డ్ బద్దలు: బ్రాడ్‌మాన్ అల్‌టైం రికార్డ్‌పై గిల్ గురి



ఇంగ్లాండ్ తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభమాన్ గిల్ అదరగొడుతున్నాడు. తొలి నాలుగు టెస్టుల్లోనే నాలుగు సెంచరీలు తన ఖాతాలో వేసుకున్నాడు. 8 ఇన్నింగ్స్‌లలో 90.25 సగటుతో 722 పరుగులు చేసి ఈ సిరీస్ లో టాప్ రన్ స్కోరర్ గా నిలిచాడు. ఒక్క లార్డ్స్ టెస్టులో మినహాయిస్తే ప్రతి టెస్టులోనూ పరుగుల వరద పారించాడు. కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడుతూ జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. ఇంగ్లాండ్ తో మరో టెస్ట్ ఆడాల్సి ఉంది. గురువారం (జూలై 31) లండన్ లోని ఓవల్ లో వేదికగా చివరి టెస్ట్ జరగనుంది. ఈ మ్యాచ్ కు ముందు గిల్ బ్రాడ్ మాన్, గవాస్కర్ రికార్డులపై కన్నేశాడు. టెస్ట్ కెప్టెన్ గా గిల్ ఒక అరుదైన రికార్డుకు చేరువలో ఉన్నాడు. గిల్ ఐదో టెస్టులో మరో 89 పరుగులు చేస్తే కెప్టెన్ గా తొలి సిరీస్ లోనే అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్ గా రికార్డు సృష్టిస్తాడు. ఇప్పటివరకు ఈ రికార్డ్ బ్రాడ్‌మాన్ పేరిట ఉంది. 1936-37లో ఇంగ్లాండ్‌పై 810 పరుగులు సాధించిన బ్రాడ్ మాన్ ఒకే టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్ గా నిలిచాడు. 89 ఏళ్లుగా ఈ రికార్డ్ బ్రాడ్‌మాన్ పేరిట ఉంది. గిల్ ప్రస్తుతం ఉన్న ఫామ్ కు రెండు ఇన్నింగ్స్ ల్లో 89 పరుగులు చేయడం కష్టం కాకపోవచ్చు.

ఇంగ్లాండ్ తో నాలుగో టెస్ట్ లో సెంచరీ కొట్టిన గిల్.. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒకే సిరీస్‌లో నాలుగు సెంచరీలు సాధించిన మూడో మూడవ కెప్టెన్‌గా నిలిచి అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. గతంలో ఈ ఘనత ఇద్దరు ఆటగాళ్లు మాత్రమే సాధించారు. ఆస్ట్రేలియా ఆల్ టైం బెస్ట్ టెస్ట్ బ్యాటర్ సర్ డాన్ బ్రాడ్‌మాన్ (1947/48), టీమిండియా దిగ్గజ సునీల్ గవాస్కర్ (1978/79) మాత్రమే కెప్టెన్ గా ఒకే సిరీస్ లో నాలుగు సెంచరీలు కొట్టారు. తాజాగా గిల్ నాలుగు సెంచరీలతో వీరి రికార్డ్ సమం చేశాడు. ఈ సిరీస్ లో మరో టెస్ట్ ఉండడంతో చివరి టెస్టులో గిల్ సెంచరీ కొడితే ఒకే టెస్ట్ సిరీస్ లో ఐదు సెంచరీలు చేసిన తొలి కెప్టెన్ గా చరిత్ర సృష్టిస్తాడు.

## ఆట చివర్లో బ్రూక్ తో బౌలింగ్ చేయించడంపై స్టోక్స్ వివరణ

**డ్రాగా ముగిసిన ఓల్డ్ ట్రాఫర్డ్ టెస్టు**

**అద్భుత పోరాటం కనబర్చిన టీమిండియా**

**చివర్లో నిర్లక్ష్యంగా బంతులు విసిరిన బ్రూక్**

**టీమిండియా అభిమానుల ఆగ్రహం**



టెస్టు క్రికెట్ చరిత్రలోనే అద్భుత పోరాటం అనదగ్గ రీతిలో ఓల్డ్ ట్రాఫర్డ్ లో టీమిండియా ఆటగాళ్లు అద్వితీయమైన స్ఫూర్తి కనబర్చారు. తద్వారా, ఓటమి తప్పదనుకున్న టెస్టును డ్రాగా ముగించి, సిరీస్ సమం చేసే ఆశలను సజీవంగా నిలుపుకున్నారు. అయితే, నిన్న ఐదో రోజు ఆట చివర్లో టీమిండియా బ్యాటర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ సెంచరీలకు చేరువలో ఉండగా... ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తమ ప్రధాన బౌలర్లను పక్కనబెట్టి హ్యారీ బ్రూక్ ను బౌలింగ్ కు దించడం విమర్శలకు దారితీసింది. దీనిపై స్టోక్స్ వివరణ ఇచ్చాడు. తమ జట్టుకు గెలుపు అవకాశాలు కనిపించినంత వరకు ప్రధాన బౌలర్లతోనే ఓవర్లు వేయించామని, ఇక డ్రా తప్పదని తేలినప్పుడు వారిపై ఇంకా భారం మోపడం సరికాదనిపించిందని అన్నాడు. అందుకే, పార్ట్ టైమ్ బౌలర్ బ్రూక్ కు బంతి ఇచ్చానని తెలిపాడు. ఇక, మ్యాచ్ ముగిసేందుకు మరో గంట సమయం ఉన్నప్పటికీ... జడేజా, సుందర్ లకు తాను షేక్ హ్యాండ్ ఇచ్చే ప్రయత్నాన్ని కూడా స్టోక్స్ సమర్థించుకున్నాడు. ఇక మ్యాచ్ లో ఫలితం తేలే అవకాశం లేనప్పుడు డ్రా ప్రతిపాదనతో షేక్ హ్యాండ్ ఇవ్వడం సాధారణమైన విషయం అని అన్నాడు. కానీ తన ప్రతిపాదనకు అంగీకరించలేదని, దాంతో, తమ మెయిన్ బౌలర్లకు విశ్రాంతి ఇచ్చి బ్రూక్ తో బౌలింగ్ చేయించానని వివరించాడు. అయితే, బ్రూక్ ఎంతో నిర్లక్ష్యంగా స్లో ఫుల్ టాస్ లు వేయడం, కొట్టుకోండి అన్నట్టు బౌలింగ్ చేయడం భారత అభిమానులను ఆగ్రహానికి గురిచేసింది. దీనిపైనా స్టోక్స్ స్పందించాడు. బౌలింగ్ చేసేటప్పుడు చెత్త పనులు చేయొద్దు... కొత్తగా ఏమీ ట్రై చేయాల్సిన అవసరం లేదు అని బ్రూక్ కు చెప్పానని వెల్లడించాడు.

## చదరంగంలో యువ రాణి దివ్య దేశ్‌ముఖ్.. ఫిడే వరల్డ్ కప్ విజేత సక్సెస్ స్టోరీ



చెస్ బోర్డుపై పట్టు, చదువులోనూ అంతే శ్రద్ధ. అకడమిక్స్, ఆటను అద్భుతంగా సమన్వయం చేసుకుంటూ దేశ చెస్ యవనికపై ఓ నవతార ఉదయించింది. కేవలం 19 ఏండ్లకే ఫిడే వరల్డ్ కప్ గెలిచి చెస్ ప్రపంచాన్ని తనవైపు తిప్పుకుంది నాగ్‌పూర్ సంచలనం దివ్య దేశ్‌ముఖ్. 24 రోజుల పాటు సాగిన ఈ టోర్నమెంట్ అసలేమాత్రం అంచనాలు లేకుండా బరిలోకి దిగిన దివ్య ఒక్కో ఎత్తుతో ప్రత్యర్థులకు చెమటలు పుట్టిస్తూ.. ఆఖరాటలో దేశ తొలి మహిళా గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపిను ఓడించి ఒక్కసారిగా అసాధారణ విజేతగా మారింది. డాక్టర్ల ఫ్యామిలీలో పుట్టిన దివ్య స్కెతస్కోప్ కాకుండా చెస్ బోర్డు పట్టుకొని ఈ ఆటలో ఇప్పుడు యువ రాణి అయింది. తన అమ్మనాన్న ఇద్దరూ డాక్టర్లే అయినా.. అక్క షట్లర్ అయినా.. తనను చెస్ బోర్డులోని పావులే ఎక్కువగా ఆకర్షించాయి. చిన్నతనం నుంచే ఆమె చదువుతో పాటు ఆటలోనూ అసాధారణ ప్రతిభ కనబరిచింది. పదేండ్లకే నేషనల్ చాంపియన్‌గా నిలిచిన దివ్య ఇంటర్నేషనల్ ఈవెంట్ల కోసం ప్రపంచమంతా చుట్టివచ్చినా తన చదువును ఎన్నడూ నిర్లక్ష్యం చేయలేదు. హెటల్ గదుల్లో, విమాన ప్రయాణాల్లో, ఆటల విరామ సమయంలో హెూంవర్క్ పూర్తిచేసేది. రెగ్యులర్ టెన్త్, ప్లస్2లో డిస్టింక్షన్‌లో పాసైన దివ్య డిస్టెన్స్ డిగ్రీలో తన ఆటకు పనికొచ్చేలా స్పోర్ట్స్ సైకాలజీ, పెర్ఫామెన్స్ సైన్స్, డాటా ఎనలిటిక్స్ సబ్జెక్టులు ఎంచుకుంది.

**చెస్‌లో ధోనీ..**

సూపర్ టాలెంటెడ్ అయిన దివ్య ప్రధాన అస్త్రం ప్రశాంతత. ఎంతటి క్లిష్ట సమయంలోనైనా ఓపిగ్గా, ప్రశాంతంగా ఆడటం ఇండియా క్రికెట్ దిగ్గజం ఎం.ఎస్. ధోనీని గుర్తుకు తెస్తుందని దివ్య మాజీ కోచ్, గ్రాండ్‌మాస్టర్ శ్రీనాథ్ నారాయణన్ అంటున్నాడు. 'దివ్య దూకుడుగా ఆడే ప్లేయర్. కానీ కాలంతో పాటు తన ఆటను మరింత మెరుగుపరుచుకుంది. క్లాసికల్, ర్యాపిడ్, బ్లిట్జ్.. ఇలా అన్ని ఫార్మాట్లలోనూ ఆమె రాణిస్తుంది. అత్యంత కీలకమైన, ఒత్తిడితో కూడిన క్షణాల్లో ఆమె అసలైన సత్తా బయటపడుతుంది. క్రికెట్‌లో చివరి ఓవర్లలో ధోనీ ఎలా మ్యాచ్‌లను గెలిపిస్తాడో, టై-బ్రేక్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో దివ్య కూడా అలాంటి అద్భుతాలనే చేస్తుంది' అని కొనియాడాడు. 2020 ఆన్‌లైన్ ఒలింపియాడ్‌లో గోల్డ్ నెగ్గిన ఇండియా తరఫున బరిలోకి దిగిన దివ్య.. చైనా, రష్యా వంటి బలమైన జట్లపై కీలక విజయాలు సాధించిపెట్టి వరల్డ్ చెస్‌లో తన రాకను ఘనంగా చాటింది. 2021లో విమెన్ గ్రాండ్ మాస్టర్ హెూదా సాధించిన ఆమె రెండేండ్లు తిరిగేసరికి 2023 ఆసియా విమెన్స్ చాంపియన్ అయింది. గతేడాది వరల్డ్ అండర్20 చాంపియన్‌షిప్ టైటిల్ సొంతం చేసుకున్న దివ్య.. బుడాపెస్ట్‌లో జరిగిన చెస్ ఒలింపియాడ్‌లో స్వర్ణం గెలిచిన ఇండియా విమెన్స్ టీమ్‌లో దివ్య కీలక మెంబర్. గత నెలలో లండన్‌లో జరిగిన వరల్డ్ ర్యాపిడ్, బ్లిట్జ్ టీమ్ చెస్ చాంపియన్‌లో వరల్డ్ నంబర్ వన్ హౌ యిఫాన్‌ను ఓడించింది. తాజా టోర్నీలో 15వ సీడ్‌గా బరిలోకి దిగినప్పటికీ అద్భుతమైన ఎత్తులతో, మేటి ప్లేయర్లను ఓడించి ఆశ్చర్యపరిచింది. నాలుగో రౌండ్‌లో రెండో సీడ్ జు జినర్, క్వార్టర్ ఫైనల్లో పదో సీడ్ హారిక, సెమీస్‌లో మూడో సీడ్ టాన్ జోంగ్యి పై గెలిచిన ఈ టీనేజర్ చివరకు కోనేరు హంపికు చెక్ పెట్టిన తీరు అద్భుతం. తను ఇదే జోరును కొనసాగిస్తే.. ఇంకో రెండు, మూడేండ్లలో వరల్డ్ చాంపియన్ అయినా ఆశ్చర్యం లేదు. ఏదేమైనా 19 ఏండ్ల దివ్య దేశ్‌ముఖ్ జర్నీ కేవలం ఒక విజయం మాత్రమే కాదు. కొత్త తరానికి స్ఫూర్తినిచ్చే విజయగాథ. చదువును నిర్లక్ష్యం చేయకుండానే ఆటలో శిఖరాలను ఎలా అధిరోహించవచ్చో దివ్య చూపిస్తోంది. ఓవైపు వరల్డ్ చాంపియన్ గుకేశ్?తో పాటు ఎరిగైసి అర్జున్, ప్రజ్ఞానంద వంటి కుర్రాళ్లు దూసుకెళ్తుండగా.. అమ్మాయిల్లో హంపి తర్వాత ఆ స్థాయికి చేరే సత్తా తనకుందని ఈ విజయంతో దివ్య చెప్పకనే చెప్పింది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com